(స్వాతంత్ర్య సమరానికి ఇక్షురాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక)

ANDHRA PATRIKA
Regd.H/VJ NO.49
ఉదయం

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ ఆదివారం 25-6-89 సంపుటం:76 సంచిక:84 పుటలు:8+ ఆహ్లాదవేదిక 16పేజీలు వెల:రు.1-50పైసలు



ఇందిర వర్ధంతినాడే ఎన్నికలు

సెంటిమెంట్‌తో కాంగ్రెస్ వ్యూహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 : జనతాదళ్ ప్రభుత్వం కర్నాటకలో బర్తరఫ్ అయిన తర్వాత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నాలుగుసార్లు చేసిన రాష్ట్ర పర్యటనలనుబట్టి చూస్తే త్వరలో ఎన్నికలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయని జనతాదళ్ ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డె అన్నారు.

శనివారం ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, శ్రీ హెగ్డె బహుశా అక్టోబరు 31 అంటే శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతికే ఎన్నికలు పెడతారని చెప్పారు. శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతితోపాటు పండిట్ నెహ్రూ శతజయంతి పేరు చెప్పుకుని కాంగ్రెస్ ఓట్లు వేయించుకోవాలని ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

శ్రీ బొమ్మయ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన విషయాన్ని వివరిస్తూ, శ్రీ బొమ్మయ్‌కి పూర్తి మెజారిటీ వున్నదన్న విషయాన్ని కూడా పరిశీలించకుండా రాష్ట్ర గవర్నర్ కాంగ్రెస్ ఏజంటుగా ప్రవర్తించి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేశారని ఆయన వివరించారు.

ఇటీవల తాను రాష్ట్రంలో పర్యటించామని, ప్రజల మద్దతు తమకు ఎంతగానో వున్నదని, ప్రజలకు కర్నాటకలో ఏమి జరిగిందో పూర్తిగా తెలుసునని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన శాస్తి చేయగలరన్న ఆశాభావాన్ని శ్రీ హెగ్డె వ్యక్తం చేశారు.

ఇక్కడికి ప్రధాని వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికలముందు ఆ ప్రాజెక్టులు మంజూరు చేస్తాం, వీటికి అనుమతి యిస్తాం, వాటికి అనుమతిస్తామనడం ఓట్లు కొనడానికి ప్రజలకు లంచం యివ్వడంతప్ప మరేమిటని ఆయన ప్రశ్నించారు.

ప్రధాని ఇప్పుడు మంజూరు చేస్తానన్న ప్రాజెక్టులకోసం అనుమతి యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆరేళ్లుగా అభ్యర్థిస్తూనే వుందని ఆయన అన్నారు.

1972లో శ్రీమతి ఇందిరాగాంధీ వాగ్దానం చేసిన విజయనగర్ ఉక్కు కర్మాగారం తత్సంబంధ మంత్రిత్వశాఖ వీలుకాదని చెప్పినప్పటికీ శ్రీ రాజీవ్‌గాంధీ మాత్రం దానికి అనుమతిస్తామనడం హాస్యాస్పదంగా వుందని శ్రీ హెగ్డె అన్నారు. శ్రీ రాజీవ్‌గాంధీ పర్యటనకు పెద్ద ఎత్తులో అధికార దుర్వినియోగం జరుగుతోందని ఆయన ఆరోపించారు. 12 వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్లు శ్రీ రాజీవ్ కోసం ఎప్పుడూ సిద్ధంగా వుంచుతారనీ, ప్రభుత్వ ఉద్యోగులను వాలంటీర్లుగా ఉపయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు.

'కర్నాటక ప్రభుత్వం జనతాదళ్ పాలనలో వెనుకబడి పోయిందని శ్రీ రాజీవ్ చెప్పారు. ఈ విషయాన్ని నిరూపించవలసిందిగా నేను శ్రీ రాజీవ్‌ను ఛాలెంజ్ చేస్తున్నాను' అని శ్రీ హెగ్డె అన్నారు. పంచాయతీరాజ్ బిల్లు ఎన్నికల స్టంటుతప్ప మరేమీకాదని ఆయన చెప్పారు.

ప్రతిపక్షాలపై ఆయన చేస్తున్న వ్యాఖ్యలు శుద్ధ అబద్ధాలు, నిరాధారమైన ఆరోపణలని శ్రీ హెగ్డె అన్నారు. ఈ బిల్లునే రాష్ట్ర ప్రభుత్వం అయిదేళ్లక్రితం కేంద్రం అనుమతికోసం పంపిందని శ్రీ హెగ్డె వివరించారు. కేంద్రం రూపొందించిన పంచాయితీరాజ్ బిల్లు కర్నాటక రూపొందించిన పంచాయితీరాజ్ చట్టానికి నకలు మాత్రమే అని ఆయన వివరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ బాబుల్‌రెడ్డి, నాయిని నరసింహారెడ్డి ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

రూహోకు ఉద్వాసన

బీజింగ్, జూన్ 24 : చైనా కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖమైన అన్ని పదవుల నుంచి, ప్రధాన కార్యదర్శి రూహో జియాంగ్‌ను బర్తరఫ్ చేసినట్లు, పార్టీ 13వ కేంద్ర కమిటీ నాల్గవ సంపూర్ణ సమావేశం వర్తమానం ఒకటి తెలియచేసింది. ఈ సమాచారం శనివారం ప్రకటించబడింది. ఈ వర్తమానంలో, రూహోను పార్టీ సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి పదవినుంచి పొలిట్ బ్యూరో స్థాయి సంఘం సభ్యత్వంనుంచి, పొలిట్ బ్యూరో సభ్యత్వంనుంచి సెంట్రల్ కమిటీ సభ్యత్వంనుంచి, తొలగించటమేగాక పార్టీ సెంట్రల్ కమిటీ మిలిటరీ కమిషన్ ప్రధమ వైస్-చైర్మన్ పదవినుంచి కూడా, వైదొలగించారని, వివరించబడింది.

అయన విషయం ఇంకా చూస్తాం !

సెంట్రల్ కమిటీ రెండు రోజుల సమావేశం ముగిసిన అనంతరం ఈ వర్తమానం బహిర్గతం చేశారు. అయిన విషయమై ఇంకా పరిశీలన జరుగుతుందనీ, ఆ వర్తమానం పేర్కొంటోంది. పార్టీ వ్యతిరేక, సోషలిజం వ్యతిరేక అలజడుల సందర్భంలో కామ్రేడ్ రూహో జియాంగ్ తప్పులను పరిశీలించి, సంపూర్ణ సమావేశం ఒక నివేదిక ఆమోదించింది. పొలిట్‌బ్యూరో తరపున యీ నివేదికను లీపెంగ్ చదివారు, అని ఆ వర్తమానం వివరించింది.

పార్టీకి, దేశానికి భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన సన్నివేశంలో, అలజడులను బలపరిచి, పార్టీని నిందించే దోరణిలో వ్యవహరించి రూహో తప్పుచేశారని ఆయన తప్పిదాల స్వభావం చాలా తీవ్రమైనదనీ ఆ వర్తమానం వివరించింది. పార్టీలో ప్రభుత్వంలో ప్రముఖ పదవుల నిర్వహించినప్పుడు, చైనాకు బయట ప్రపంచంలో ప్రాముఖ్యం తెచ్చుటకు, ప్రయోజనకరంగా కృషిచేసి, ఆర్థిక

రంగంలో కూడా బాధ్యతాయుతమైన కృషి చేసినప్పటికీ, రూహో జియాంగ్ మార్గదర్శిక సూత్రాలలోనూ, ఆచరణాత్మక కార్యకలాపాలలోనూ, తప్పులు చేశారని, ఆ ప్రకటన విశేషంగా విమర్శించింది.

పార్టీ నిర్మాణం నిర్లక్ష్యంచేసినాట్లు ప్రధాన సూత్రాలకు కట్టుబడివుండటంలో, ఆయన ఉదాసీన వైఖరి అవలంబించారు అని, విమర్శించారు.

పార్టీ ఆశయాలకు ధ్యేయానికి తీవ్రనష్టం కల్గించేలాగు వ్యవహరించి, సాంస్కృతిక అభివృద్ధినీ, సైద్ధాంతిక, రాజకీయ కర్తవ్యాన్ని అలక్ష్యంచేశారని నిందించింది.

పైన చెప్పిన రూహో తప్పిదాల దృష్ట్యా, పార్టీ ప్రముఖ పదవుల అన్నిటినుంచి ఆయనను తప్పించి, ఇంకా ఆయన విషయం పరిశీలించటానికి సంపూర్ణ సమావేశం నిర్ణయించింది.

రూహో స్థానే చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా జియాంగ్ జెమిన్ నియుక్తులయినారు. ఆయన షాంగ్‌హై పార్టీనేతగా ఉంటున్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీలో 470 లక్షలమంది సభ్యులు వున్నారు.

రూహో ఉదాసీన వైఖరి ప్రదర్శించినట్లుగా స్లీనరీ సమావేశం ప్రకటించినట్లు ప్రధాన మాత్రాలు ఇవి - సోషలిస్టు సంఘాకు కట్టుబడివుండటం, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం, జన సామూహిక ప్రజాస్వామిక నియంతృత్వం, "మార్క్సిజం-లెనినిజం, మావో భావాలు" ఈ వాల్గు ప్రధాన మాత్రాలు, దేశానికి వువాదిలనీ, వాటిని, నిస్సంకోచంగా, నిరాఘాటంగా అమలుచేయవలసివుంటుందనీ, స్లీనరీ సమావేశం ప్రకటించిన వర్తమానం వివరించింది.

చైనాలో మరోకరికి మరణశిక్ష

బీజింగ్, జూన్ 24: యూనాన్ రాష్ట్ర రాజధాని చాంగ్‌షాలో ఒక స్మాక్టరీకార్మికునికి స్థానిక న్యాయస్థానం మరణశిక్షను విధించింది. అయితే ఈ మరణశిక్ష అమలును రెండేళ్ళపాటు నిలుపు చేసింది.

కాగా యిటీవల అల్లర్లలో పాల్గొన్న మరో 26మందికి జైలు శిక్షలను న్యాయస్థానం ప్రకటించింది. ఇప్పటి వరకు పదిమందికి మరణశిక్షను అమలుపరిచారు. మరో 17మంది సాధారణ నేరస్తులకు కూడా మరణశిక్షను అమలు చేసినట్లు అధికారులు ప్రకటించారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలెక్కడ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 : ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నిజామాబాద్ పర్యటనతో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దిగజారిందని చేసిన విమర్శలు సందర్భోచితంగా వుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రసంగాన్ని కుత్రతనం చేష్టలని అనడం ఏ మాత్రం హందాగా లేదని ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ ఉపాధ్యక్షుడు, మాజీ హోంమంత్రి శ్రీ రోశయ్య అన్నారు.

శనివారం గాంధీ భవనంలో శ్రీ రోశయ్య పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రసంగానికి సరయిన సమాధానం చెప్పే స్థితిలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు లేనందువల్ల కుత్రతనం అనే మాటల ప్రయోగానికి శ్రీ ఎన్.టి.ఆర్. పాల్పడ్డారని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. ఆయన మిత్రపక్షాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రధాని ప్రసంగంపై భుజాలు తడుముకుని ఇష్టం వచ్చినట్లు విమర్శించడం అనుచితమని ఆయన అన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని చక్కదిద్దితే ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ చేసిన విమర్శలకు సమాధానం అవుతుంది తప్ప శ్రీ ఎన్.టి.ఆర్. శ్రీరంగనీతులు వల్లించడం వల్ల ప్రయోజనం ఉండదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతల విషయంలో పంజాబ్ కంటే అధ్వాన్నంగా లేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు చేసిన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ పంజాబ్ పరిస్థితికి రాలేదని ఆ దరిదాపులలో లేదని ముఖ్యమంత్రి అనడం సరయిన సమాధానం కాదు. శ్రీ ఎన్.టి.ఆర్. రాష్ట్రాన్ని పంజాబ్ పరిస్థితికి తీసుకువెళ్లదలచుకున్నారా అని ఆయన ప్రశ్నించారు.

పంజాబ్‌లో జటిలమైన సమస్య పరిష్కార కృషిలో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హత్య గావింపబడ్డారు. ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ భయపడకుండా ఆ సమస్యా పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

రాష్ట్రంలో పరిస్థితి మెరుగు పరచకుండా పంజాబ్ కంటే బాగున్నాయని పంజాబ్‌తో ఆంధ్రప్రదేశ్‌ను పోల్చి శ్రీ ఎన్.టి.ఆర్. చెప్పడం మాత్రం ఏమంత సమంజసంగా

(మిగతా 2 వ పేజీలో)

పోలింగ్ కేంద్రాలను మార్చలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24: రాష్ట్రంలోని బలహీన వర్గాల పోలింగ్ కేంద్రాలను అగ్రవర్ణాల ప్రాంతాలలోకి మార్చడంలో అధికారపక్షం కీలకపాత్ర వహిస్తుందంటూ కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణల్లో ఎటువంటి నిజంలేదని అధికార పక్షమైన తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఖండించారు.

శనివారంనాడిక్కడ జరిగిన విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, పర్యాటకాభివృద్ధి శాఖ అధ్యక్షుడు శ్రీ అల్లాడి రాజకుమార్, మాజీమంత్రి శ్రీ టి. సత్యనారాయణ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల మార్పు జరగలేదని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఆర్.వి.ఎస్. పేరిశాస్త్రి కూడా తిరుపతిలో స్పష్టం చేసారని అన్నారు.

ఎన్నికల జాబితాల విషయంలో కొన్ని ప్రాంతాల ప్రజలు, కొన్ని కులాలవోటర్లను జాబితాలో చేర్చలేదని ప్రధానంగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలనుండి మాత్రమే ఫిర్యాదులు వచ్చాయని అందులో ఆంధ్రప్రదేశ్ లేదని శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు తెలిపారు.

రాజీవ్‌గాంధీ అనంతరం ప్రధానమంత్రి పదవి చేపట్టే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని పేర్కొంటూ, నేషనల్ ఫ్రంటులో ప్రధాని పదవిని చేపట్టే మేధావులు, అతిరథ మహారథులు ఉన్నారని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రిని విమర్శిస్తూ శ్రీ కె.ఎన్. సింగ్ వ్యాఖ్యానించడం ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి స్థాయికే సిగ్గుచేటని శ్రీ అల్లాడి రాజకుమార్ వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు మత తత్వాలను, ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతున్నారనడంలో నిజంలేదని, అధికార పాస్తగతానికి కాంగ్రెస్‌పార్టీయే నీచస్థాయికి దిగజారిపోయిందని శ్రీ రాజకుమార్ తీవ్రంగా విమర్శించారు. ఉదాహరణకు కాశ్మీర్‌లో ఫరూక్ ప్రభుత్వంతోను, కేరళలో ముస్లింలీగ్‌తోను, హైదరాబాద్ నగరపాలక సంస్థలో ఎం.ఐ.ఎం. పార్టీలతో పొత్తు పెట్టుకుందని శ్రీ రాజ్‌కుమార్ పేర్కొన్నారు.

ప్రభుత్వ హెలికాప్టర్‌లో రాష్ట్రానికి వచ్చిన ప్రధాని, అధికార యంత్రాంగాన్ని వాడుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించడం సిగ్గుచేటని మాజీమంత్రి శ్రీ టి. సత్యనారాయణ అన్నారు.

యూత్ కాంగ్రెస్‌దే తప్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 : ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నిజామాబాద్ పర్యటన సందర్భంగా ఆ జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌తో యువజన కాంగ్రెస్ (ఐ) నాయకులు ప్రవర్తించిన వైఖరిని ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ తె. కేశవరావు తీవ్రంగా ఖండించారు.

శనివారం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తల క్రమశిక్షణారహిత చర్యలను ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) పార్టీ అంగీకరించదని హెచ్చరించారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నిజామాబాద్ పర్యటన సందర్భంగా ఆయన భద్రతకు ప్రాధాన్యత యివ్వవలసిందేననీ, ఇందుకు సంబంధించి ఎవ్వరు ఆటంకపరిచినా సహించరానిదని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నిజామాబాద్ పర్యటన సందర్భంగా అక్కడ జరిగిన ఏర్పాట్లు లోపాలు, సంఘటనలపై తాను ఒక నివేదికను త్వరలో పి.సి.సి.కి నివేదిస్తానని ఆయన చెప్పారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నిజామాబాద్ పర్యటనలో ఆయనకు పరిచయం చేయడానికి ప్రముఖుల జాబితాలో 40 మంది యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలకు అవకాశం యివ్వవలసిందిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ పి. సుధీర్‌కుమార్ ఒక జాబితాను ఆ జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు యిచ్చారనీ, ఆ జాబితాలో నలుగురు తీవ్రవాదులు వున్నారని ఎస్.పి. శ్రీ మీనా తనకు తెలియజేస్తే, ఆ జాబితాను రద్దుచేశామనీ, 100 మంది యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలను ప్రముఖులు కూర్చునే లాంజ్‌లో అనుమతించటం జరిగిందని శ్రీ కేశవరావువివరించారు.

యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు అమితోత్సాహంతో ఆ విధంగా ప్రవర్తించారని శ్రీ కేశవరావు అంటూ శ్రీ సుధీర్‌కుమార్‌ను అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

నక్సలైట్ల కార్యక్రమాలను అణచివేయడానికి ప్రజలకు ఆయుధాలు యిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాలను ఆయన ప్రస్తావిస్తూ ఆయుధాలకు లైసెన్స్‌ల నిబంధనలను సులభతరం చేయకుండా గ్రామాలలో ఇద్దరిని ఎంపికచేసి ఆయుధాలు యిస్తామనే చర్య గ్రామీణ ప్రాంతాలలో రైతుల ఉద్యమాలను అణచివేయటానికి దోహదపడుతుందని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురి దుర్మరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24: నగర శివార్లలో గల మేడ్చల్ గ్రామ సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు దుర్మరణం పొందారు.

ప్రత్యక్షసాక్షుల కథనం ప్రకారం మర్సంకి చెందిన గ్రామస్థులు సుమారు 16 మంది గత ఆదివారం తిరుపతి దేవస్థానానికి దేవుని దర్శనం చేసుకునేందుకు టెంపోలో బయలుదేరి వెళ్ళారు. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో మేడ్చల్ సమీపంలో డ్రయివర్ నిద్రమత్తులో ఎదురుగావస్తున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు శ్రీ పబ్బా వెంకయ్య (60), యుర్రం రామచందర్ (20), పెదకంటి నారాయణ (40), అక్కడికక్కడే మృతి చెందగా శ్రీ యుర్రం యాదగిరి (35), శ్రీ పబ్బా (40) పికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా మరణించారు. మరో ఐదుగురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.

ఘోరప్రమాద వార్త తెలియగానే ప్రమాదానికి లోనైన వారి బంధువుల ఆర్తనాదాలతో గాంధీ ఆసుపత్రి మార్చురీలో గందరగోళం నెలకొంది. ఏడ్చుతూ, వెదలోబ్బుతూ వెళుతున్న వారిని ఓదార్చడం కష్టమైంది. మృతదేహాలను గాంధీ ఆసుపత్రి మార్చురీలో భద్రపరచారు.

అష్టపది

ధనదాహం కై వెళ్ళిన
మగమృగాల వేట!
అడప్రతుకు నిలువెల్లా
కాలుతున్న తోట!!

నేల రాలె నొక పద్మం,
నిప్పులలో సీత!
భారత శ్రీ నుదుటిమీద
నడుస్తున్న గీత !!

- మధుర

సురేష్ మూవీస్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్
సమర్పించు

29
విడుదల



పీడెడ్ (నెల్లూరు మినహా) : సురేష్ మూవీస్ * నెల్లూరు: సాయిబాలాపిక్చర్స్, * వైజాగ్ : క్రాంతి పిక్చర్స్* కృష్ణా: ఎం.ఆర్.కె. ఫిల్మ్
* : పశ్చిమ గోదావరి : అన్నపూర్ణ సినీ చిత్ర.

విజయవాడ-శాంతి, శేషమహల్ ఎ.సి., భానివురం-స్వాతి, ఇబ్రహీంపట్నం-బాలాజీ, గుణదల- వినాయక్, కామూరు-విజయలక్ష్మి, విజయవాడ- మేనక (ఉ.ఆటలు).

DEPARTMENT OF ATOMIC ENERGY
HEAVY WATER BOARD, MANUGURU PROJECT
Advt. No. 1/89

Reference Advt No. Corrigendum 89/86 which appeared in this paper on 1-6-89 regarding recruitment to various posts. The following changes may please be noted.

(1) General candidates may also apply for empanelment for the post of FIREMAN 'A' which appeared at Sl No. 26

(2) The applications for this posf will now be received upto 1-7-89 by the Assistant Personnel Officer (R) Heavy Water Project. P. O. Marfuguru-507117 Khammam Dist. A. P.

All others terms & conditions will remain the same

davp.648 (19).89

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

నం. 3/89/DEE/CN/TYPS. తేదీ 7-6-1989

క్యారేజ్ రిపేర్‌షాప్, తిరుపతికి చెందిన తూర్పు మరియు పశ్చిమ కాలనీలో ఇండెంట్ డాక్యుమెంట్లలో వివరించిన ప్రకారం నిర్మించి కాంట్రాక్టు టైపు-I-4 యూనిట్లు, టైపు-II-37 యూనిట్లు మరియు టైపు-III-12 యూనిట్లలో లోపలి ఎలక్ట్రికల్ బిగింపులు ఏర్పాటుచేయుటకై సిద్ధపొందిన మరియు స్థిరమైన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్ల కోరబడుచున్నవి.

1) పని సుమారు విలువ : రూ. 1,11,000/-
2) అవసరమైన ధరావతు సొమ్ము : రూ. 2,800/-
3) టెండరు డాక్యుమెంటు విలువ : సెట్టుఒకటికి స్థలంలో రూ. 106/- (రూ. 100/- ఎ.పి.టి.ఎస్.టి. క్రింద రూ. 6/-)
(II) పోస్టుద్వారా కావలసిన వస్తువులో సెట్టు 1కి రూ. 146/-
4) టెండరు డాక్యుమెంట్లు జారీ చేయుటకు అందుబాటులో మరియు సమయం (I) స్థలంలో 11-7-89 నాడు మ॥ 1 గం॥ వరకు (II) పోస్టుద్వారా 5.7.89 నాడు మ. 1గం. వరకు
5) టెండరు అందుకొను ఆఖరి తేదీ మరియు సమయము : 12-7-89నాడు మ. 3గం. వరకు
6) టెండరు తెరుచు తేదీ మరియు సమయం : 12-7-89నాడు మ. 3-15 గం.

టెండరు డాక్యుమెంట్లు జారీకు సీనియర్ క్యాషియర్, క్యారేజ్ రిపేర్‌షాప్, తిరుపతికి లేదా దక్షిణమధ్య రైల్వేపై గల ఏదైన స్టేషన్ మాస్టర్‌కు గాని వగదూగా చెల్లించి, డివిజనల్ వగదు రసీదును డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/కన్‌స్ట్రక్షన్/దక్షిణ మధ్య రైల్వే, క్యారేజ్ రిపేర్‌షాపు, తిరుపతి-517506 వారికి చిరునామాకు పంపి అభ్యర్థనకు జతపర్చి పంపి, యీ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి ఏవిధోజనైనా ఉ. 10-00 గం. మరియు మ. 1గం.ల మధ్య టెండరు డాక్యుమెంట్లను పొందవచ్చును.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్
కన్‌స్ట్రక్షన్, క్యారేజ్ రిపేరు షాపు
దక్షిణ మధ్య రైల్వే, తిరుపతి - 517506
దరఖాస్తుపత్రి పొందుట మరియు వారి తరఫున

PUB 196/89-90

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు నం. 3/89

ఈ క్రింద గల పనులను వర్క్స్ మేనేజర్/రేటు వద్దతి మీద చేయుటకై సీలువేసిన టెండర్లు యీ క్రింది సంతకందారుని కార్యాలయమునకు అనగా 3-7-89 నాడు మ. 3గం॥.లకు చేరునట్లు యీ క్రింది సంతకం దారునిచే కోరబడుచున్నవి.

పనుల సంఖ్య	పని పేరు	అంచనా విలువ రూ.	ధరావతు సొమ్ము రూ.
1)	రైల్ నియంత్రణ : స్టాండ్‌బై డీజెల్ ఏర్పాటుచేయుటకు వలయునరిచి ఒక షెడ్డు నిర్మాణం.	0.64 లక్షలు	1.600
2)	హెడ్ క్వార్టర్స్ ప్రాంతంలోని పర్వీసు బాహువులకు చెందిన రోటలు మరియు అవరణలు (lawns) ఒక ఏడాదిపాటు నిర్వహించుట.	1.60 లక్షలు	4,000
3)	హెడ్ క్వార్టర్స్ ప్రాంతంలో బి.సి. బుట్టి, ఎర్ర మట్టి, పన్న యిసుక వగైరా పరపరాచేసి, రైల్వే స్థలంలో ప్రోసుపెట్టుట.	1.60 లక్షలు	4,000
4)	సికిందరాబాద్-రైల్వే స్పోర్ట్స్ క్లబ్ వద్దనున్న పర్వీక మైదానము(Turfed ground) నిర్వహణ చేయుట.	1.80 లక్షలు	4,000
5)	IRISET-సికిందరాబాద్ వద్ద మైక్రో ప్రొసెసర్ డ్రైవింగ్ వసతుల సమకూర్చుట (సివిల్ ఇంజనీరింగ్ భాగం)	1.47 లక్షలు	4,000
6)	సికిందరాబాద్-హౌలాలి-హైస్కూలువద్ద ప్రహారీ గోడ నిర్మాణం.	1.63 లక్షలు	5,000
7)	సికిందరాబాద్-చిలకలగూడా, హనుమన్‌జెట్టీ వద్ద ప్రహారీగోడ నిర్మాణం.	1.52 లక్షలు	4,000
8)	సీతాఫల్‌మండి స్టాఫ్ క్వార్టర్స్ మరియు చిలకలగూడా X రోడ్స్ సమీపంలో ప్రహారీ గోడ నిర్మాణం.	1.44 లక్షలు	4,000
9)	గిర్డర్ వంతెన పెయింటింగు-పూర్ణా-అకోలా సెక్షన్‌పై కి.మీ. 758/1 వద్ద నున్న వంతెన నం. 758/1నకు పెయింటువేయుట. (పైన చెప్పిన పనులు రేటుకిచ్చే ఒక విధి పని)	0.35 లక్షలు	1.000

టెండరు ఫారములు జారీ క్రింద రూ. 32/- (ముప్పది రెండు రూపాయలు మాత్రం)లకు డివిజనల్ క్యాషియర్ (పే). దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్ వారికే అమ్మబడిన వగదు రసీదును దాఖలుపర్చి యీ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారములలోనే టెండర్లు వుండవలెను. ఒక వేళ టెండరు ఫారములు రిజిస్టర్ పోస్టు అక్నాలెడ్జిమెంట్ డ్యూ ద్వారా పొందగోరిన పక్షంలో అదనంగా రూ. 10/- (పది రూపాయలు మాత్రం)లను కూడా చెల్లించవలెను. టెండరు ఫారముల కోసం చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు.

ఈ విధంగా పొందిన వగదు రసీదును టెండరు ఫారముల కోసం అభ్యర్థి పత్రంలోపాటు యీ కార్యాలయానికి పంపవలెను. టెండరు ఫారము అసలు క్రింద లేదా రిజిస్ట్రేషన్ క్రింద వగదు అంగీకరింపబడదు. టెండరు ఫారములు పంపివేయబడవు. టెండరు ఫారములు 26-6-89నాడు మ. 1గంట వరకు పోస్టుద్వారా పంపబడును. అటువైన అభ్యర్థన పెట్టుకొన్నచో వ్యక్తిగతంగా 30-6-89 నాడు సా. 5గంటల వరకు పరపరా చేయబడును.

టెండర్లు అందుకొనుటకై క్రింది సంతకం దారుని కార్యాలయములో ఒక పెట్టె 3.7.89 నాడు ఉ. 10గంటల నుండి వుంచబడి, అదేరోజు మ. 3గంటలకు సీలువేయబడును.

టెండర్లు 3-7-89 నాడు మ. 3-30 గంటలకు యీ క్రింది సంతకం దారుని కార్యాలయంలో తెరవబడును. టెండర్లు తెరచు సమయంలో టెండరుదారులు హాజరు కాదలచిన పక్షంలో హాజరు కావచ్చును.

డివిజనల్ రైల్వే మేనేజరు వర్క్స్
హైదరాబాద్ డివిజన్, సికింద్రాబాద్

PUB 192/89-90

ఆర్థిక సాంకేతిక సమర్థత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూన్ 24: పారిశ్రామిక విజయానికి ఆర్థిక, సాంకేతిక అంశాల్లో సామర్థ్యం అత్యంత ప్రధానమని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ముళ్లపూడి పారిశ్చంద్రప్రసాద్ పేర్కొన్నారు.

ఇంజనీరింగ్ పరిశ్రమల సమాఖ్య (సి.ఇ.ఐ.) ఆధ్వర్యాన "చిన్న పరిశ్రమల వ్యాపారావకాశాలు" అనే అంశంపై ఏర్పాటు చేయబడిన సెమినార్‌ను ఇక్కడ శనివారం ప్రారంభిస్తూ విద్యుచ్ఛక్తి, ఇతర ప్రాథమిక సదుపాయాలతోపాటు పై అంశాలు ప్రధానమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలనుంచి ఇప్పటికే పట్టణాలు, నగరాలకు జనం ఎగబడాల్సి రావడం కొనసాగుతూనే వున్నదని, వ్యవసాయరంగంలో మరింత ఆధునికత సాధించడం అవసరమని ఆయన అన్నారు. పారిశ్రామిక, వ్యాపారవేత్తలలో సామాజిక స్పృహ అవసరమని, లాభార్జనా దృష్టి నాణ్యతను దెబ్బతీసేది కాదని సరసమైన ధరల్లో నాణ్యతగల వస్తువులు అందివ్వవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

పారిశ్రామికరంగంలో అధునికత, నూతన సాంకేతిక నైపుణ్యం నిరంతరం పెంచుకొంటూ వుండాలని శ్రీ హరిశ్చంద్రప్రసాద్ అన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రసంగిస్తూ పెట్టుబడికి నష్టం వాటిల్లుతుందనే భయంతో పరిశ్రమ స్థాపించడం కంటే చిట్-ఫండ్‌లు నడుపుకొనడం మంచిదనే ఉద్దేశ్యంలో పడిపోతున్నారని ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నా రావలసినంతగా పరిశ్రమలు రాలేదని అన్నారు. 1979లో దేశంలో కుంటుపడిన చిన్న పరిశ్రమలు 21 వేలు కాగా, ఇప్పుడు ఆ సంఖ్య లక్షా నలభయివేలకు పెరిగిందని, ముఖ్యంగా పెద్ద, మధ్యతరహా కంటే ఈ దెబ్బ చిన్న పరిశ్రమలకే అధికంగా వుంటున్నదని ఆయన అన్నారు. కుంటుబడటం అనేది కొంత శాతం తప్పనిసరిలయినా, ఇంత పెచ్చు శాతం పెరుగుదల ప్రమాద సంకేతమని ఆయన అన్నారు.

పెద్ద పరిశ్రమల నుంచి ఎదురుదాడులు తగులకుండా కొంత రక్షణ పరిశ్రమల రంగానికి వుండాలని ఆయన అన్నారు. తక్కువ పెట్టుబడి, అధిక సంఖ్యాకులకు ఉపాధి, పెచ్చువస్తూత్పత్తులకు ఈ రంగంలో వీలు-

(మిగతా 8 వ పేజీలో)

33 మంది తమిళ తీవ్రవాదులు ఖతం

కొలంబో, జూన్ 24 : శ్రీలంకలోని ఈశాన్య ప్రాంతంలో గత వారం రోజులుగా భారత సేనలు సాగించిన సైనిక చర్యలో 33 మంది తమిళ ఉగ్రవాదులు, ఇద్దరు జవానులు మరణించారు. ఇదిలా ఉండగా సింహళ తీవ్రవాదులు దేశంలో అత్యయిక స్థితి ఉన్నప్పటికీ హింసాకాండను సాగిస్తున్నారని అధికారులు తెలియజేసారు.

గత వారం ఉత్తర వావునియా జిల్లాలో లిబరేషన్ టైగర్లు జరిపిన దాడిలో 11 మంది శాంతిసేన సైనికులు మరణించారు. దానికి ప్రతీకారంగా శాంతిసేన సైనిక చర్యను ఉధృతం చేసిందని భారతీయ అధికారులు చెప్పారు.

ఈ జిల్లాలో ఉన్న అడవుల్లో ఈ రెండు పక్షాల మధ్య భీకరపోరాటం జరిగి అనేక మంది క్షత గాత్రులైనారని తెలుస్తుంది. గురువారంనాడు వావునియాకు వైరుతి దిశగా గల కొండక్కరన్ కులం ప్రాంతంలో జరిగిన ఘర్షణలో ఎనిమిదిమంది తిరుగుబాటుదారులు మరణించారని అధికార వర్గాలు తెలియజేస్తున్నాయి.

అదే రోజు ఓమన్‌తాయ్ ప్రాంతంలో జరిగిన మరొక సంఘటనలో 5గురు తీవ్రవాదులు మరణించగా 10 మంది గాయపడ్డారు. ఈ ఘర్షణల్లో శాంతిసేనకు చెందిన ఒక జవాను మరణించగా, ఇద్దరు గాయపడ్డారు.

తూర్పు ప్రాంతమైన ట్రింకోమలీ జిల్లాలోని నిలావేలి ప్రాంతంలో భారత దళాలు ఒక పడవలో అనుమానాస్పదంగా ఉన్న 12 మంది తీవ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. బట్టికలోవా ప్రాంతంలో శాంతిసేన ఇద్దరు తీవ్రవాదులను కాల్చి చంపారు.

బుధవారం నాడు శాంతిసేన 18 మంది ఉగ్రవాదులను కాల్చి చంపారని, 14 మందిని గాయపరచారని అధికారులు తెలియజేసారు. ఈ వేర్వేరు సంఘటనలు ట్రింకోమలీ, వావునియా ప్రాంతాల్లో జరిగాయి.

యు.టి.ఎఫ్ నూతన కార్యవర్గం

నెల్లూరు, జూన్ 24 (నవవార్త): ఆత్మకూరు మండల ఐక్య ఉపాధ్యాయ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘ మండల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ శ్రీరాములు అధ్యక్షత వహించారు. జిల్లా యు.టి.ఎఫ్ శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ వి.వి. రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 1989-90 సంవత్సరపు నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది.

అధ్యక్షుడుగా శ్రీ పి. శ్రీరాములు, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎన్. శ్రీనివాసులు, శ్రీ వై.వి. సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. సుధాకర్, కార్యదర్శిగా శ్రీ. ఎ.శేషగిరిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

హరిజన గిరిజన ప్రగతి

ఇల్లెందు జూన్ 24 (నవవార్త):దేశంలో వున్న దాదాపు 21 కోట్ల హరిజన, గిరిజనులు తలచుకొంటే ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి కావటం ఏమంత కష్టతరమైనది కాదంటూ ఈ నెల 22న గాంధీ నగర్‌లో అవేర్‌లోర్డు చైర్మన్ శ్రీ పి.కె.యస్. మాధవన్ ధీమాతో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. గిరిజన సదస్సును ఏర్పాటు చేయగా శ్రీ మాధవన్ ముఖ్య అతిథిగా విచ్చేసారు.

వాస్తవానికి 1/70గిరిజన భూముల చట్టంపై ఆందోళనా కార్యక్రమం ఖమ్మంజిల్లాలో గాంధీనగర్‌లోనే ప్రారంభమైందని, గిరిజన యంత్రాంగం.ఎ.టు, తదితర అధికారులు చర్చించిన పిదప అవేర్ సంస్థ సిఫార్సుల మేరకు సమస్యను కొంతైనా సాధించుకోగలిగామని సభలో ప్రసంగించారు. ఈ 1/70 చట్టం సవరణ మూలంగా సుమారు రెండు లక్షల మంది గిరిజనులు పూర్తిగా నష్టపోయారని తెలిపారు. గత 42 సంవత్సరాలుగా పెత్తందారీ విధానం అమలులో వుందని, యిక ముందు మనం తల్చుకొంటే, మనలో మార్పు వస్తే వీరి ఆటలు సాగవని గిరిజనులనుద్దేశించి శ్రీ మాధవన్ అన్నారు.

బీదవారిని అణగద్రొక్కటానికి ప్రయత్నిస్తే పాలిత ప్రభుత్వాలకు పుట్టగతులుండవని హెచ్చరించారు. కేవలం గిరిజనులు, హరిజనులు మత్తు పానీయాలకు అలవాటుపడి ఆర్థికంగా, సామాజికంగా విలువలు పోగొట్టుకొంటున్నారని, మనల్లో విద్య, లోకజ్ఞానం పెరగాలంటే కల్లు, సారాలను పూర్తిగా వదిలివేయాలని కోరగా హోలాహోలాల మధ్య చప్పట్లు మ్రోగాయి. అంతే గాక గిరిజన మహిళల్లో చైతన్యం రావాలని కోరారు. గిరిజనులపై ప్రభుత్వం 600 కోట్లు దాకా సారాపై ఆదాయం పొందుతున్నదంటే మనం ఎంత అమాయకులమో అర్థం చేసుకోవాలని కోరారు.

"అక్షయనిధి" మరియు 'చైతన్యనిధి'ల పేరిట ప్రతి కుటుంబానికి సంవత్సరానికి వెయ్యిరూపాయల చొప్పున వడ్డీలేని రుణాన్ని అవేర్ సంస్థ యివ్వనున్నదని, మహిళలకు 'చైతన్యనిధి' నుండి యిస్తారని శ్రీ మాధవన్ ప్రకటించారు. శ్రీ మాధవన్ రాకకోసం నెల్లూరు, పశ్చిమగోదావరి, ఖమ్మం, వైజాగ్, విజయనగరం, గుంటూరు జిల్లాలనుండిసి.డి.ఓ.లుగా శిక్షణ పొందుతున్నవారు, జిల్లాలోని గిరిజనులు పెద్ద సంఖ్యలో పోజరయ్యారు. చాలా మంది గిరిజనులు శ్రీ మాధవన్‌కు పాదాభివందనం చేయటం విశేషం- లారీల్లో అశేష గిరిజనులు తరలి వచ్చారు. ఎండను సైతం లెక్కచేయలేదు. కాకపోతే నిర్వాహకులు మాత్రం ఏర్పాట్లు సరిగా చేయలేకపోయారు. శ్రీ మాధవన్ వేదికపైకి వచ్చేవరకు సాంస్కృతిక విభాగం వారు 3 గంటలపాటు విసుగెత్తించకుండా పాటలు, నృత్యాలు ప్రదర్శించారు.

రేకులపల్లి ఎ.సి.ఓ. శ్రీ గౌరీశంకర్ స్వాగతం పలుకులు పలుకగా, రేకులపల్లి ఆర్డనైజర్ శ్రీ రంగాచార్యులు వందనసమర్పణ చేసారు.

శాంతిభద్రతలెక్కడ

(1 వ పేజీ తరువాయి)

ఉందని శ్రీ రోశయ్య అన్నారు.

మన రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజురోజుకి దిగజారిపోయాయి. గత ఆరు సంవత్సరాల కాలం నుంచి ఏవిధంగా దిగజారిందో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఆశ్రమంలో కూర్చుని సింహావలోకనం చేసుకుంటే మంచిదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు 1982 ఎన్నికల సభలలో మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు జరిగితే అత్యాచారాలకు పాల్పడినవారి కాళ్లు చేతులు నరికి మొండాలను మీ కాళ్లమీద వేస్తానని మహిళల వద్ద పోటీలు ఇచ్చారని 1982లో మహిళల మానభంగాలకు సంబంధించి 229 కేసులు నమోదుకాగా ఎన్.టి.ఆర్. అధికారంలోకి వచ్చిన తరవాత 1983లో 335 మానభంగం కేసులు నమోదు అయ్యాయని 1987 నాటికి ఎన్.టి.ఆర్. నాయకత్వం వరిధి రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి పెరిగిన తరవాత 1987లో 445 మానభంగం కేసులు 1988లో 588 కేసులు నమోదయ్యాయని, గత ఆరు సంవత్సరాలలో 100 లాకప్ మరణాల కేసులు నమోదు అయ్యాయని, శాంతి భద్రతలు లాగున్నాయని శ్రీ ఎన్.టి.ఆర్. ఎవరిని బుకాయిస్తారని శ్రీ రోశయ్య అన్నారు.

శ్రీలంకలో పెరిగిన అశాంతి

కొలంబో, జూన్ 24 : శ్రీలంకలో నాలుగు రోజుల క్రితం విధించిన అత్యయిక పరిస్థితి ఉన్నప్పటికీ శనివారంనాడు అనేక సమ్మెలు, బహిష్కరణలతో పూర్తి అశాంతి నెలకొంది.

రవాణా కార్మికుల సమ్మె నేటికి 13వ రోజు చేరుకున్నప్పటికీ ఎటువంటి పరిష్కారం కనుచూపు మేరలోలేదని తెలుస్తోంది. ప్రభుత్వానికి, యూనియన్‌లకు మధ్య జరుగుచున్న చర్చలో ప్రతిష్టంభన ఏర్పడటంతో, సమ్మెలో పాల్గొంటున్న 55 వేల మంది ఉద్యోగులను సోమవారం-

నాటు తుపాకీతో వున్నవ్యక్తి అరెస్టు

ఇల్లెందు, జూన్ 24 (నవవార్త) : ఇల్లెందు సియోజక వర్గంలోని బోడు పంచాయితీ బర్లగూడెంలో ఒక వ్యక్తి నాటు తుపాకీ కలిగివున్నాడని తెలిసి పోలీసులు అతనిని అరెస్టు చేసిన ఉదంతం తెలిసింది.

బోడు పోలీస్‌స్టేషన్ యస్.ఐ. శ్రీ జార భిక్షం కథనం ప్రకారం శ్రీ మూతి పాపయ్య (30) అనే కోయ వ్యక్తి, సొంతంగా నాటు తుపాకీ తయారు చేసుకొన్నాడని అగ్గిపుల్లలు, దీపావళి బాంబుల్లో వాడే మందుతో తుపాకీ మందు తయారు చేసుకొన్నాడని తెలిసి అక్కడికి వెళ్లగా అడవి ముందు నుండి వస్తున్న పోలీసుల్ని చూసి పరుగెత్తనారంభించాడని, దానితో పోలీసులు వెంబడించి పట్టుకొని ఆఫీసువద్దకు తీసుకువచ్చి వారికి అప్పగించి, తిరుమల క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసి తిరిగి వచ్చేసరికి నిందితుడు కనపడలేదు. వీరందరూ తోడు దొంగలే అని ఆత్మయ్య వాపోయాడు. వీరు వీరాల నుండి దైవదర్శనం కోసం తిరుమలకు వచ్చారు.

తైవాన్‌లో గస్తీ ముమ్మరం

తైపే, జూన్ 24 : చైనాలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ సంక్షోభం కారణంగా ఆదేశం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తమ దేశానికి వలస వచ్చే అవకాశం ఉండటంతో దీనిని నిరోధించేందుకు సాయుధులైన పోలీసులు, సైనికులు తైవాన్ తీర ప్రాంతంలో గస్తీ ముమ్మరం చేసారు.

సుధీర్ అరెస్ట్‌పట్ల నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 : రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ పి. సుధీర్‌కుమార్‌ను పోలీసులు అరెస్ట్‌చేసి తప్పుడు కేసులు బనాయించడంపట్ల కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ షబీర్ అలీ, కార్యవర్గ సభ్యుడు శ్రీ జి. శ్రీనివాసగౌడ్, మున్సిపల్ కార్పొరేటర్ శ్రీ డి. సుధీర్‌రెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ) పార్టీ రోజురోజుకు తన ప్రాబల్యాన్ని పెంచుకోవడం, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తిరుపతి, కడప బహిరంగ సభలకు అసంఖ్యాకంగా ప్రజలు పోజరుకావడం చూసి ఓర్వలేని తెలుగుదేశం ప్రభుత్వం యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ సుధీర్‌కుమార్‌పై తప్పుడు కేసులను బనాయిస్తోందని వారు ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను హత్యా రాజకీయాలను బహిర్గతం చేస్తున్నందువల్లే రాష్ట్రప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని వారు విమర్శించారు.

ఎదురు కాల్పుల్లో తరన్ తరన్ ఎస్.పి. మృతి

అమృతసర్, జూన్ 24 : తరన్ తరన్ పోలీసు సూపరింటెండెంట్ (ఆపరేషన్) శ్రీ అవతార్ సింగ్ చత్రా శనివారంనాడు ఉగ్రవాదులతో జరిగిన ఎదురు కాల్పుల్లో మరణించారు. ఆయనకు అంగరక్షకులుగా ఉన్న గుర్మీత్ సింగ్, దల్బీర్‌సింగ్ ఈ సందర్భంగా తీవ్ర గాయాలకు గురైయ్యారు.

తరన్ తరన్ పోలీసు జిల్లా పరిధిలో ఉన్న గగుబూ గ్రామంవద్దగల ఇంటిలో ఉగ్రవాదులు ఉన్నారన్న సమాచారం తెలుసుకొని శ్రీ అవతార్‌సింగ్ ఆ ఇంటిపై దాడి చేసారు. పోలీసులను చూసిన ఉగ్రవాదులు వారిపై కాల్పులు జరుపగా ఎస్.పి. అతని అంగరక్షకులు తీవ్ర గాయాలకు గురయ్యారు.

నాటికల్లా డ్యూటీలో చేరవలసిందిగా లేనియెడల డిస్మిస్ చేయబడతారని ప్రభుత్వం హెచ్చరించింది.

ప్రైవేటు వాహనాలు, రైళ్లు తీవ్రవాదులు దాడిచేస్తారనే భయంతో నడపలేదని పోలీసులు తెలియజేసారు. ఉద్యోగుల ఆకస్మిక సమ్మె పలితంగా టెలిఫోన్లు కూడా పనిచేయలేదు. దేశంలో అశాంతి కారణమైన జనతా విముక్తి పెరుమున వారి హెచ్చరికలవల్ల టెలికం ఉద్యోగులు పనులలోకి రాలేదని తెలిసింది.

దేశంలోని పారిశ్రామిక సంస్థల్లో కూడా పని ఆపాలని జి.వి.పి. ఆల్టినవలో ఉన్నట్లు ఇంటలిజెన్స్ శాఖ పోలీసులకు తెలియజేసింది.

ఈలోగా తిరుగుబాటు దార్లు అత్యున్నత మిలిటరీ అధికారుల ఇళ్ళపై దాడి చేసారు. ఈ దాడిలో ఇద్దరు మరణించగా, నల్గురు గాయపడ్డారు. ఈ దాడి సందర్భంగా తిరుగుబాటుదార్లు ఆయుధ గిడ్డంగి దోచుకున్నారు.

ఉత్తర ప్రాంతంలోని వావునియా ప్రాంతంలో జరిగిన సంఘర్షణలో లిబరేషన్ టైగర్లు ఎనిమిది మంది ఒక భారతీయ శాంతిసేన సైనికుడు మరణించాడు.

టి.టి.డి.సూపర్‌వైజర్ మానభంగ యత్నం

తిరుమల, జూన్ 24 (నవవార్త): శుక్రవారం రాత్రి మూడు గంటలకు యాత్రికులు వరండాలో నిద్రిస్తుంటే టి.టి.డి. సూపర్ వైజర్ హరి, శ్రీనివాసమ్మ (28) ప్రక్కన పరుకొని మెడపైన చెయివేసి మానభంగం చేయడానికి ప్రయత్నించగా ఆమె గట్టిగా కేకలు వేసింది. మాది ప్రక్కగది అనుకున్నాను అని బుకాయించాడు. ఆమె భర్త లక్ష్మయ్య అతనిని పట్టుకొని ఆఫీసువద్దకు తీసుకువచ్చి వారికి అప్పగించి, తిరుమల క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసి తిరిగి వచ్చేసరికి నిందితుడు కనపడలేదు. వీరందరూ తోడు దొంగలే అని లక్ష్మయ్య వాపోయాడు. వీరు వీరాల నుండి దైవదర్శనం కోసం తిరుమలకు వచ్చారు.

మద్యం పట్టివేత

తిరుపతి, జూన్ 24 (నవవార్త): మదోరాస్‌నుండి వచ్చిన బస్సులో రు. 7వేల విలువగల మద్యం సీసాలను తిరుపతి దేవస్థానంకు చెందిన విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తిరుమల కొండపైన ధూమ, మద్యపానాలను ప్రభుత్వం నిషేధించింది. నిబంధనలను అతిక్రమించి కొండపైకి మద్యం తీసుకువెడుతుండగా విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు.

జులై 16న రాజీవ్ పాక్ సందర్శన?

ఇస్లామాబాద్, జూన్ 24: భారత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఒకరోజు అధికార పర్యటన జరపడం కోసం జులై 16న పాక్‌ను సందర్శించవచ్చని ప్రముఖ పాకిస్తాని ఇంగ్లీషు దినపత్రిక 'ముస్లిం' ఈరోజు తెలిపింది. పారిస్ నుండి స్వదేశానికి వెళ్లే ముందు ఆయన ఇక్కడకు రావచ్చునని పత్రిక పేర్కొంది. జులై నెలలో పారిస్‌లో జరిగే ఫ్రెంచ్ విప్లవ ద్విశత వార్షికోత్సవాలకు శ్రీ గాంధీ, శ్రీమతి బేనజీర్ భోజరవుతారు.

జులై 16 ఉదయం భారత ప్రధాని ఇస్లామాబాద్ రావచ్చునని, అదేరోజు సాయంత్రం న్యూఢిల్లీ తిరిగి వెళతారని 'ముస్లిం' తెలిపింది.

వేశ్యలవీధిపోరాటం ప్రారంభం

ఉజ్జయిని, జూన్ 24 : వేశ్యలను ఆకసుంచి లైసెన్సులు మంజూరుచేయరాదని ఉజ్జయిని నగర పురపాలకసంస్థ తీసుకున్న నిర్ణయంపై ఇక్కడి వేశ్యలు ఆసంతృప్తి వ్యక్తం చేస్తూ పోరాటానికి సిద్ధపడ్డారు. దేశంలో వేశ్యావృత్తిని చట్టబద్ధంచేసిన ఏకైక పట్టణం ఇదే.

వేశ్యా కల్యాణ్‌సంగ్ నాయకురాలు శకుంతలాబాయి మాట్లాడుతూ "ఇంతకు ముందు లైసెన్సులు జారీ చేసింది వారే, ఇప్పుడు ఆపేస్తామంటే మేము ఒప్పుకునే ప్రసక్తి లేదని పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

'మా వృత్తికి అడ్డుపడి వారు మమల్ని వివాహం చేసుకోవటానికి ముందుకు రావాలి"ని ఆమె సవాలు చేశారు. తమ వృత్తి మానకపోతే పట్టణగల నిరోధ్యంపై జాగుస్పాకరమైన సంఘటనలు జరిగే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. లైసెన్సులు మంజూరు చేసినప్పటి నుంచి వేశ్యల సంఖ్య పెరిగిపోయిందని, అదే విధంగా వాటివల్ల ప్రతి వేశ్య తప్పనిసరిగా వైద్యపరీక్ష చేసుకోవాల్సి వస్తుందని ఆమె వివరించారు.

చట్టపరంగా మంజూరు చేయబడే లైసెన్సుల కోసం సుమారు 100 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే పురపాలక సంస్థ అధికారులు అందుకు నిరాకరించారు. ప్రతి వ్యక్తి తన జీవనోపాధికోసం ఏ వృత్తినైనా చేపట్ట వచ్చని రాజ్యాంగంలో ఉన్న అధికరణాన్ని వారు అధికారుల ముందు వల్లిస్తున్నారు. అయితే అధికారులు ఈ కేసును మధ్య ప్రదేశ్ ప్రభుత్వానికి నివేదించారు.

ఈ లైసెన్సుల విషయం పై పట్టణ సహకార సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేయటంలోపాటు ప్రధానికి కూడా ఒక లేఖ వ్రాసారు.

అందు చేతనే ఈ లైసెన్సుల కార్యక్రమాన్ని పురపాలక సంస్థలు అపివేశాయి. అయితే వేశ్యల పోరాటం మాత్రం ఆపలేదు.

రిగ్గింగ్ నిరోధానికి చర్య

తిరుపతి, జూన్ 24 : పోలింగ్ కేంద్రాల స్వాధీనం, దొంగ ఓట్ల నిరోధానికి కఠినమైన చర్యలు తీసుకొనాలని రెండు రోజుల పాటు జరిగిన ఎన్నికల సంఘం అధికారుల సమావేశం నిర్ణయించింది.

దోమలని నిర్ధారించిన అభ్యర్థులు ఎన్నికలలో పాల్గొనకుండా డిబార్ చేయాలని కూడా సమావేశం నిర్ణయించినట్లు ఎన్నికల సంఘం ప్రధానాధికారి శ్రీ ఆర్.వి.యస్. పేరిశాస్త్రి తెలియచేశారు.

పోలింగ్ బూత్ ఆటోమేటిక్ యంత్రాల నిమిత్తం ప్రభుత్వం రు. 75 కోట్లను విడుదల చేసిందన్నారు. ఆగస్టు నాటికి 200 యంత్రాలు సిద్ధమవుతాయని, ప్రయోగాత్మకంగా వీటిని ఎంపిక చేసిన 150 పార్లమెంటరీ నియోజక వర్గాలలో ప్రవేశపెడతామని చెప్పారు.

ఉమ్మడి చిహ్నం

నేషనల్ ఫ్రంట్ పార్టీలకు ఉమ్మడి చిహ్నం యిస్తారా అన్న ప్రశ్నకు సమాధానంగా యీ విషయాన్ని తర్వాత నిర్ణయిస్తామని తెలిపారు.

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌కు యింకా వ్యవధి వున్నదని, ఆగస్టు 14వ తేది వరకు వేచి చూడగలమని అన్నారు.

రాజకీయ పార్టీగా గుర్తింపు కొరకు

టైలరింగ్

వేరే టైలర్లతో పనిలేదు. నా పుస్తకంద్వారా దర్జీపని పూర్తిగా నేర్చి లాభించి. వివరాలకు రు. 2/-M.O.చేయండి. జ.పి.చౌదరి, మోపర్రు,522312,తెనాలి.

ఏజంట్లు కావలెను

1990 క్యాలెండర్లు, కీ చెయిన్లు, నోట్బుక్స్, లెదర్ బ్యాగ్‌లకు ఆర్డర్లు సేకరించు ఏజంట్లు కావలెను. సంప్రదించండి. SREE LAKSHMI CALENDARS, P. B. No. 257, Sivakasi-626123.

ఏజెంట్లు కావలెను

1990 క్యాలెండర్లు, కీచెయిన్లు, నోట్బుక్స్, లెదర్ బాగ్స్‌కు ఏజెంట్లు కావలెను. సంప్రదించండి: Sunflower Color Crafts, Post Box No. 86, SivaKasi-626123.

ఏజంట్లు కావలెను

1990 కాలెండర్లు, కీచెయిన్లు, డైరీలకు ఆర్డర్లు బుక్‌చేయు ఏజంట్లుకావలెను. వ్రాయండి. Maharaj Calendar Company, Post Box No. 200, Sivakasi.

ఏజెంట్లు కావలెను

1990 బొమ్మల క్యాలెండర్లు, కీచెయిన్లకు ఏజెంట్లు కావలెను. గరిష్ట స్థాయి కమిషన్ లోనను. ఆకర్షణీయమైన పెద్ద అల్బం. పూర్తి వివరాలు. వెంటనే రాయండి. The Bharath Art Calendars, Post Box No.174, Sivakasi.

అమ్మకము

పీతాశం కొండేపాడు (భీమవరం తాలూకా)లో వున్న పది ఎకరముల వంట భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించండి: డా. మురళీరాజ్, న్యూరోసైకియాట్రిస్ట్, బ్రెయిన్ & మైండ్ క్లినిక్,అప్పరావు హోటల్ రోడ్, విశాఖపట్నం- 530002, ఫోన్: (0891) 64404, (0891) 65455.

CHANGE OF NAME

I hither to known as PARAVANTHODI MARI MUTHU s/o PERUMAL, residing at Purnanandampet, Vijayawada-16 have changed my name and shall hereafter be known as P. M. MUTHU

Paravanthodi Mari Muthu,
Signature
(in existing old name)

CHANGE OF NAME

I hither to known as P.V.S.RATNA JYOTHI daughter of P.Bhaskara Rao residing at Purnanandampet, Vijayawada-16 have changed my name and shall hereafter be know as P. RATNA JYOTHI

P.V.S. Ratna Jyothi,
Signature
(in existing old name)

వైద్యము

డాక్టరు బాలరాజు మహర్షి (ప్రపంచ ఆయుర్వేద నిపుణులు) పంపోలో నడుపుచున్న ఈ హాస్పిటల్‌లో అన్ని రకముల వ్యాధులకు ఉబ్బసము, సుగరు, రక్తపోటు, కేన్సరు, పక్షవాతము, పోలియో, లావు తగ్గుటకు, బ్రాగుడు మానుటకు, జుట్టు నల్లబడుటకు, రాలకుండా ఉండుటకు, మొటిమలు మరియు తెల్లమచ్చలు పోవుటకు మరియు అన్నిరకముల స్త్రీలకు (సంతానం కలుగుటకు) మరియు పిల్లల వ్యాధులకు వైద్య సదుపాయము లభించును. వెంటనే సంప్రదించండి. యోగాసనములు నేర్పబడును అన్ని ఆయుర్వేద మందులు లభించును. శ్రీ రాజఋషి ఆయుర్వేదిక్ హాస్పిటల్ నక్కల రోడ్, శాంతి హోటల్ దగ్గర, సూర్యారావుపేట, విజయవాడ520002.

పబ్లిక్ నోటీస్

నా క్లయింటున్నూ, విజయవాడ, సత్యనారాయణపురం కావురస్తులు అల్లం అప్పారావు S/o రామస్వామిగారి సంతాయిషీ పొంది తెలియజేయునది యేమనగా....

నా క్లయింటు, విజయవాడ రామానగరం కావురస్తులు ఇందువల్లి రామారావు S/o దక్షిణామూర్తిగారితో దినాంక 20-6-89 న యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా ఖాళీ నివేశన స్థలమును క్రయం పొందుటకు ఎగ్రిమెంటును పొందియున్నారు సదరు షెడ్యూలు ఆస్తికి, ఎవ్విధమైన లావాదేవీలు, అబ్యంతరములు, ఎవ్వరికైన వున్న యెడల, యీ ప్రకటన తేదీ నుండి మువ్వది దినములలోగా వ్రాతపూర్వకముగా తెల్పవలసినదిగా తెలియజేయుటమైనది. సదరు కాలములోగా ఎట్టి అభ్యంతరములు రానివో, లేనట్లుగా భావించి విక్రయ దస్తావేజు నా క్లయింటు పొందగలడు. తదుపరి అభ్యంతరములు చెల్లనేరవు మరియు నా క్లయింటును లైండు చేయువు.

షెడ్యూలు

కృష్ణాజిల్లా, విజయవాడ సబ్ రిజిష్ట్రారి, విజయవాడ టౌన్, రామానగరం, నందలి ఎసెస్‌మెంటు నెంబరు 14413, D. No. 24-9-16లోగల దక్షిణపు వైపు గల వ.గ. 119 ఖాళీ స్థలం.

విజయవాడ
21.6.1989

కె.యస్.మూర్తి,
టి.డి.తాయిప్రసాద్,
కె. మోహనరావు,
అడ్వకేట్స్, 23-24-17,
బ్రహ్మయ్యవంతులవీధి,
సత్యనారాయణపురం,విజయవాడ.

పంత్ అమెరికా పర్యటన

న్యూఢిల్లీ,జూన్ 24 : అమెరికాలో పదిరోజులపాటు పర్యటించేందుకు భారత రక్షణమంత్రి శ్రీ కె.సి. పంత్ శనివారం ఇక్కడ నుండి బయల్దేరతారు. రక్షణ రంగంలో సహకారం గురించి చర్చించేందుకు ఆయన ఈ పర్యటన చేస్తున్నారు.

భారత ఎగుమతులపై అమెరికా ఆంక్షలు విధించడానికి సంబంధించిన విషయాలనుకూడ శ్రీ పంత్ చర్చించవచ్చు.

శ్రీ పంత్ వెంట రక్షణశాఖ కార్యదర్శి శ్రీ నరేష్‌చంద్ర, సాంకేతిక సలహాదారు శ్రీ వి.ఎస్. అరుణాచలం, త్రిపదదళాల వైస్ ఛీఫ్‌లు కూడా అమెరికా వెళ్తున్నారు. అమెరికా అధ్యక్షుడు శ్రీ జార్జిబుష్, ఉపాధ్యక్షుడు శ్రీ డాన్ క్వాలే, అమెరికా రక్షణశాఖ కార్యదర్శి శ్రీ రిచార్డ్ చెనైలను కలుసుకుంటారు.

తేలికగా ఉండే ప్రతిష్టాత్మకమైన యుద్ధవిమానం తయారీ, ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీలో సహకారం గురించికూడా శ్రీ పంత్ చర్చలు జరుపుతారు.

జవహర్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్
యాదగిరి - 585 201
గుల్బర్గా జిల్లా(కర్నాటకరాష్ట్రం)
బి.ఇడి కోర్సునందు ప్రవేశం

జవహర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ యాదగిరి యందు 1989-90 బి.యిడి కోర్సులో అడ్మిషన్ల ప్రారంభ మైనవి. పూర్తి సమాచారం కొరకు ప్రిన్సిపాల్ గారిని సంప్రదించండి.

వివాహములు

వధూవరులు తమకు అన్ని విధాల తగిన సంబంధములను త్వరితగతిన కుదుర్చుకొనుటకు సంప్రదించగలరు.

హిందూవివాహ సమాచార కేంద్రం,
C/o రేఖా ఎంటర్‌ప్రైజెస్,
టి.బి.రోడ్, కొత్తపేట, తెనాలి-522201.

వివాహ వేదిక

ఎం.వి.ఎం. ఫిలాసఫీ అర్హతలు కల్గి, తమిళనాడులోని ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న 32 వింధ్ల వయస్సు, 156 సెం.మీ.-ఎత్తు కలిగిన వక్కని యువతికి మంచి అర్హతలు కలిగి వుండి స్థిరపడిన, కౌండిన్య గోత్రం కాని తెలుగు బ్రాహ్మణ వరుడుకావలెను.జాతకంపంపుతూ వ్రాయండి. ఆర్. వెంకటకృష్ణయ్య,డి-3 స్టాఫ్ క్వార్టర్స్, CFTRI, మైసూరు 570 013.

ఆగ్నేయ రైల్వే

ఎవరికీ సంబంధంలేని/క్లెయిముచేయబడని మరియు డెలివరి తీసుకోనవి కన్‌సైన్‌మెంట్లువేలము అమ్మకము.

బుక్ చేసినవి, బుక్‌చేయకుండా గాని రైల్వే అధీనంలో ఒక మాసం పైబడి వుంటున్న కన్‌సైన్‌మెంట్లపై చెల్లించవలసియున్న అన్ని వార్జీలను 15 దినములలోగా పూర్తిగా చెల్లించి వాటిని డెలివరి తీసుకోనవియెడల సదరు కన్‌సైన్‌మెంట్లను విశాఖపట్నం టౌన్ గూడ్సుషెడ్ వద్ద 28-7-89, ఉ. 11 గంటలకు బహిరంగ వేలం వేయబడును. అవసరమైతేఅమ్మకం మరునాటి దినము కూడా కొనసాగించబడును. వీక్షించే వస్తువుల వివరం విశాఖపట్నం టౌన్ గూడ్సుషెడ్‌వద్ద గూడ్స్ మేనేజర్ నుంచి వేలం తేదికి ఒక రోజు ముందు ఉ. 8-00 గం. నుండి సా. 18-00 గంటలలోపు తెలుసుకొనవచ్చును.

ఏ కారణము చూపకుండా ఏ కన్‌సైన్‌మెంటునైనమా, ఏ దశలోగాని వేలం నుండి మినహాయించే హక్కు రైల్వే కలిగివుంటుంది.

డివిజనల్ రైల్వే మేనేజరు,
(కమర్షియల్, వాల్తేరు.)
Comml-21 dt. 16.6.89

ఆగ్నేయ రైల్వే

టెండర్లు- సవరణ

హౌరా- విశాఖపట్నం ట్రంక్ రూటు మీద భీమునిపట్నం- నర్సీపట్నం రాష్ట్ర హైవే మీదుగా పెందుర్తి రైల్వేస్టేషన్ సమీపంలో అప్ అండ్ డౌన్ మెయిన్ లైన్లు మరియు కె.-కె. లైనులపై కి.మీ. 31/8-10 వద్ద ప్రస్తుతపు 'ఏ'క్లాసు లెవల్ క్రాసింగ్‌కు బదులు రోడ్ ఓవర్‌బ్రిడ్జి (1x12.2మీ.+1.31.85 మీ. + 1x12 మీ. స్పాన్) ప్రీస్ట్రెస్డ్ కాంక్రీట్ గడ్డర్స్‌తో నిర్మించుట.

పై పనులకు టెండర్లు స్వీకరించు గడువు తేదిని (Tender Notice No. DCE/VSP/89/T-52) 30-6-1989 సా.3గంటల వరకు పొడిగించబడినది. టెండరు ఫారాలు 29-6-89 తేదిన 18.15ని.ల వరకు జారీ చేయబడును. టెండరు ఫారం వెల పెట్టు 18 రు. 100/- (తిరిగి యివ్వబడదు)-లను అసిస్టెంట్ ఫీ క్యాషియర్(ఎస్.&సి.), ఆగ్నేయరైల్వే, విశాఖపట్నం-4 వారికి చెల్లించి, ఈ క్రింది వంతకపుదారునికి దరకాస్తు చేసుకొనవలెను. అంచనా విలువ రు. 1850100 టెండరు సెక్యూరిటీ మరియు ధరావత్తు రు. 20000/-.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు(C:VSP)
Engg.146/15.6.89 విశాఖపట్నం

పంచాయతీ రాయితీల విడుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 : గ్రామపంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన రాయితీలను పూర్తిగా విడుదల చేశామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ పి. చంద్రశేఖర్ వెల్లడించారు.

రాష్ట్రంలోని మొత్తం గ్రామీణ పంచాయతీలకు రెండు కోట్ల 2 లక్షల 10 వేల రూపాయలను మంజూరు చేసి విడుదల చేసినట్లు మంత్రి శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

కాగా ఇది వరలో 1470 గ్రామ పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీకి 5 వేల రూపాయలు చొప్పున నిధులు చెల్లించినట్లు మంత్రి వివరించారు.

రాష్ట్రంలోని 4,336 గ్రామ పంచాయతీలకు పూర్తిగా నిధులు చెల్లించామని మంత్రి చెప్పారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం తాము కేటాయించిన నిధులను సర్పంచులు వినియోగించవలసిందిగా మంత్రి కోరారు.

ఆగస్టులోగా 2 వేల మంది ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయనున్నట్లు శ్రీ చంద్రశేఖర్ వెల్లడించారు.

'దేశం'పై విమర్శలకే ప్రధాని పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22 : తెలుగుదేశం ప్రభుత్వాన్ని, నేషనల్ ఫ్రంటును పనిగట్టుకొని విమర్శించడానికే ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ, రాష్ట్రంలో అనధికార కార్యక్రమాలను ఏర్పాటు చేసి బహిరంగ సభల్లో ప్రసంగిస్తున్నారని తెలుగుదేశం పార్టీకి చెందిన అయిదుగురు నాయకులు గురువారం ఇక్కడ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో విమర్శించారు.

లోక్‌సభ సభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డి, డ్రైనేజి బోర్డు అధ్యక్షుడు శ్రీ తుమ్మల చౌదరి, రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ అధ్యక్షులు శ్రీ కె.రామమోహనరావు, హస్త కళల అభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ టి.-వి.ఆర్.శాస్త్రి, పర్యటకాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ అల్లాడి రాజకుమార్-లు విడుదల చేసిన ప్రకటనలో ప్రధాని ఉపన్యాసాలను పరిశీలించినట్లయితే ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభించినట్లు కన్పిస్తోందని పేర్కొన్నారు.

నిజామాబాద్ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ కాంగ్రెస్ అధికారం కోల్పోయిన అనంతరం రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందనడం హాస్యాస్పదమని వారు విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను ప్రజలు ఇంకా మరచిపోలేదనివారు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆవిర్భావం తర్వాత రాష్ట్రం ప్రగతిని సాధించిందని వారు పేర్కొన్నారు. తన పార్టీని సుస్థిరం చేసుకోలేని శ్రీ రాజీవ్ గాంధీ ఇతరులను విమర్శించడంలో అర్థంలేదని వారు అన్నారు.

శ్రీ రాజీవ్ గాంధీ అర్థరహిత ఉపన్యాసాలతో ప్రజలను మోసం చేసి తప్పదోవపట్టిస్తున్నారని వారు ఆరోపించారు.

నిజామాబాద్‌లో ప్రధాని బహిరంగ సభ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పోలీసు ఉన్నతాధికారి మీద చేయిచేసుకోవడం వారికున్న అధికార వ్యామోహం ఎంతో స్పష్టమవుతుందని నాయకులు పేర్కొన్నారు. అధికారం కోల్పోయి ప్రధాని ప్రాపకంతో మనుగడ సాగిస్తున్న కాంగీయులకు అధికారం హస్తగతమైతే ఎటువంటి పరిణామాలు ఎదురవుతాయో స్పష్టమవుతుందని అన్నారు.

నక్సలైట్ల అణచివేతకు రాష్ట్రప్రభుత్వంతో సహకరించని ప్రధాని ప్రజలనురెచ్చగొట్టే విధంగా ఉపన్యసించే స్థితికి దిగజారిపోయారని వారు తీవ్రంగా విమర్శించారు.

ఎన్నికల కమిషన్ సూచనపై అస్సాం కాంగ్రెస్ అసంతృప్తి

న్యూఢిల్లీ,జూన్ 24 : అస్సాంలో 1989 ఓటర్ల జాబితా సవరణకై ఎన్నికల కమిషన్ ఇటీవల ఇచ్చిన మార్గదర్శక సూత్రాలను ఉపసంహరించుకోవాలని అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ కోరింది. ఆ సూచనల వల్ల రాష్ట్రంలో అల్పసంఖ్యాకులు వేదింపులకు గురవుతారని కమిటీ భావించింది.

ఈ మార్గదర్శక సూత్రాల వల్ల అల్పసంఖ్యాక జాతులు వేధింపులకు గురయ్యే అవకాశం వుందని, ఓటర్ల జాబితా నుంచి అల్పసంఖ్యాక జాతుల ఓటర్ల పేర్లను తొలగించే ప్రమాదం వుందని ఎ.పి.సి.సి. (ఐ) ఎన్నికల కమీషనర్‌కు ఒక లేఖ వ్రాసింది.

1989 ఓటర్ల జాబితా సవరణను 1966 జాబితాపై ఆధారపడకుండా 1985 జాబితా ఆధారంగా చేయాలని ఎ.పి.సి.సి. ఆ లేఖలో పేర్కొన్నది.

1985 ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు అర్హులైన ఓటర్లని, సవరించే ఓటర్ల జాబితాలో కూడా వారిపేర్లను నమోదు చేయాలని కమిటీ కోరింది.

1989 ఓటర్ల జాబితాను రూపొందించడానికి 1966 ఓటర్ల జాబితాపై ఆధార పడతామని ఎన్నికల కమిషన్ పంపిన సర్క్యులర్‌లో అస్పష్టంగా పేర్కొన్నారని ఎ.పి.సి.సి. లేఖలో తెలిపింది.

ఓటర్ల జాబితాను విస్తృత ప్రాతిపదికపై సవరించాలని ఆదేశాలు ఇస్తూ ఎన్నికల కమిషన్ 1966 జాబితాతో దీన్ని ఎందుకు ముడిపెట్టిందో తమకు అర్థం కావడం లేదని వారు తెలిపారు.

శాంతిసేన సమస్య సమితి పరిశీలించదు

ఐక్యరాజ్యసమితి, జూన్ 24 : భారత శాంతిసేన ఉపసంహరణ విషయంలో భారత్‌పై ఫిర్యాదును పరిశీలించేందుకు భద్రతామండలి సమావేశాన్ని శ్రీలంక కోరలేదని సమితి అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాజీవ్ రాజకీయ ఎత్తుగడ: బి.జె.పి.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 : ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ హరిజన గిరిజనుల కోసం ప్రకటించిన క్రొత్త పథకాలు కేవలం ఆయన ఎన్నికల ముందు వేస్తున్న మరో రాజకీయపు ఎత్తుగడగా భారతీయ జనతా పార్టీ కార్యదర్శి ఎస్.సి.మోర్చా అధ్యక్షుడు శ్రీ బంగారు లక్ష్మన్ అభివర్ణించారు.

గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పై విధంగా పేర్కొన్నారు.

ప్రణాళికా సంఘం లెక్కల ప్రకారం 2.31 లక్షల హరిజన గిరిజన గ్రామాలు మంచి నీటి సమస్యతో ఉన్నాయని అయితే శ్రీ రాజీవ్ పదివేల గ్రామాలకు మాత్రమే మంచి నీరు విద్యుత్తు సరఫరా చేస్తామని ప్రకటించారు.

ఈ పథకం వల్ల మంచి నీటి కొరతతో బాధపడుతున్న 4 శాతం గ్రామాలు కూడా విముక్తి కావని ఆయన విమర్శించారు.

జులై 5న రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24: ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పాఠ్య పుస్తకాల సమస్య పరిష్కారం కోరుతూ జులై 5న రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు తరగతులను బహిష్కరించి, ప్రదర్శనలు నిర్వహిస్తారని అఖిల భారత విద్యార్థి పరిషత్ పేర్కొంది. ఈ సందర్భంగా నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పరిషత్ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ ప్రేమేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీవీరగోపాల్ మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభించి 11రోజులు గడిచినప్పటికీ పాఠ్య పుస్తకాల ప్రచురణలో ప్రభుత్వం విఫలమయిందని వారు ఆరోపించారు.

ఆరు కోట్ల పాఠ్యపుస్తకాలు అవసరం కాగా కేవలం కోటి యాభైలక్షల పుస్తకాలు మాత్రమే ప్రభుత్వం ముద్రించిందని శ్రీ రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న వెనుకబడిన విద్యార్థులందరికీ మెస్ ఛార్జీలు చెల్లించాలని, ఉన్నత పాఠశాలల విద్యార్థుల మెస్ ఛార్జీని 120 నుండి 140 రూపాయలకు పెంచాలని, అన్ని పాఠశాలలకు స్వంత భవనాలు కేటాయించాలని పరిషత్ డిమాండ్ చేసింది. ఎస్.-సి., ఎస్.టి., బి.సి. వసతి గృహాల విద్యార్థులకు ఇచ్చే మెస్ ఛార్జీలను 170 నుండి 250 రూపాయలకు పెంచాలని, పాఠశాలలో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసి గ్రంథాలయాలను, క్రీడా మైదానాల సౌకర్యం కల్పించాలని పరిషత్ కోరింది.

గుంటూరు, హైదరాబాద్, జూనియర్ కళాశాలలో జరిగిన స్కాలర్‌షిప్ కుంభకోణాలపై సిబిఐ. విచారణ జరిపించాలని, రాష్ట్రంలోని అంధులు, వికలాంగులకు జరిగిన అన్యాయాలపై విచారణ జరపాలని విద్యార్థి నాయకులుకోరారు.

లాహోర్‌లో గ్యాస్‌లైన్ పేలి 15 మంది ఆహుతి

ఇస్లామాబాద్, జూన్ 24: లాహోర్‌లోని ఒక మురికివాడలో గతరాత్రి గ్యాస్ పైప్‌లైన్ బద్దలయి మంటలు చెలరేగడంతో, కనీసం 15 మంది మరణించారు. మరో 30 మందికి గాయాలు తగిలాయి. మృతి చెందిన వారిలో ఎక్కువమంది పిల్లలని వార్తలు తెలుపుతున్నాయి. తీవ్రంగా గాయపడ్డ 21 మందిని ఆస్పత్రిలో చేర్చారు. గ్యాస్ జంక్షన్ చుట్టూ ఉన్న మురికివాడలోని ఇళ్ళకు నిప్పంటుకోవడంతో దాదాపు 300 మంది స్పృహతప్పి పడిపోయారు. ఆ ప్రదేశంలో ఉండేవారు మంటలుచూసి పిల్లలను వదిలి పారిపోవడంతో ప్రమాదానికి పిల్లలు బలయ్యారని తెలిసింది.

Anchor®
బల్బులు మరియు ట్యూబులు
మీకు తెలుసు! అత్యుత్తమ దీపాలు! యివేనని!!



Anchor - తిమిరంలో కాంతిపుంజాలు
SUPERAGE/286/89

Government of India
Planning Commission
NATIONAL INFORMATICS CENTRE HEADQUARTERS
A-Block, CGO Complex, Lodi Road, New Delhi-110003

SPECIAL DRIVE FOR RECRUITMENT OF SCHEDULED CASTE AND SCHEDULED TRIBE CANDIDATES

Advt. No. 89/SCST/01

National Informatics Centre (NIC) invites computer and informatics professionals to join its ranks for introducing modern decision making methods in Central and State Governments at various levels. A satellite based Computer Communication network NICNET has been established in the country for connecting large main frame Computers in its regional/ local centres at Delhi, Bhubaneshwar, Pune and Hyderabad, its Supermini/LANs in the 32 State Capitals/ Union Territories and Supermicros with earthstations in each of the 441 district headquarters.

Applications are invited for the posts of **Scientific Officer/Engineer Grade 'SB' (Programmer) and Scientific/ Technical Assistant 'A' (Programme Assistant/Computer Operator)** at NIC Headquarters, Regional Centres and State Centres which are **exclusively reserved for Scheduled Castes and Scheduled Tribe.** Persons selected are liable to be posted at any place in India. The Educational Qualifications and experience mentioned are after relaxing the essential requirements. Candidates other than Scheduled Castes and Scheduled Tribes **need not apply** against this advertisement.

SCIENTIFIC OFFICER/ENGINEER GRADE 'SB' (PROGRAMMER) : *No. of Vacancies* : 34 (13 for SC and 21 for ST). *Scale of pay* : Rs. 2000-60-2300-EB-75-3200-100-3500 (At the minimum of Rs. 2000, the total emoluments including HRA, CCA for 'A' calss cities is at present Rs. 3105 per month). *Job Description* : Organise Collection and Collation of Information, NICNET operations, Programming, Analysis, MIS support, Coordination of Users. *Qualifications & Experience : Essential* :— (a) MCA/BE/B.Tech in Computer Science with minimum Second Class or atleast 50% marks in aggregate. OR (b) Master's degree in Physics/Maths/Statistics/Operations Research/Economics with Second Class or at least 50% marks in aggregate with Post Graduate Diploma in Computer Science (from a Govt. recognised University/Board/Institution) or at least three (3) years of experience in Computer field. The Master's degree and PG Diploma should be both with minimum Second Class or atleast 50% marks in aggregate and the PG Diploma should have been done after M.Sc. *Desirable* : (a) Thorough Knowledge of at least two high level programming languages. (b) Familiarity with software packages under MS-DOS/Xenix environment. *Age Limit* : Not exceeding 35 years (as on the closing date of the receipt of applications).

SCIENTIFIC/TECHNICAL ASSISTANT 'A' (PROGRAMME ASSISTANT/COMPUTER OPERATOR) *No. of Vacancies* : 75 (46 for SC and 29 for ST). *Scale of pay* : Rs. 1400-40-1600-50-2300-EB-60-2600 (At the minimum of basic of Rs. 1400, the total emoluments including HRA, CCA for 'A' class cities is at present Rs. 2101 per month) *Job Description* : Organise Collection and Collation of Information, NICNET operations, Programming, Analysis, MIS support, Coordination of Users. *Qualifications & Experience : Essential* :— (a) Master's degree in Physics/Maths/Statistics/Operations Research/Economics with Second Class or at Least 50% marks in aggregate with working knowledge of Computer Programming. OR (b) Bachelor's degree in Physics/Maths/Statistics/Operations Research/Economics with Second Class or atleast 50% marks in aggregate and Post B.Sc. diploma in Computer Science/Applications from a recognised University/Board with Second Class or at least 50% marks in aggregate. OR (c) Bachelor's degree in Physics/Maths/Statistics/Operations Research/Economics with Second Class or at least 50% marks in aggregate and minimum two years experience in Computer field. *Desirable* : (a) Thorough knowledge of at least two high level programming languages. (b) Familiarity with software packages under MS-DOS/Xenix environment. *Age Limit* : Not exceeding 35 years (as on the closing date of the receipt of applications).

Candidates fulfilling the prescribed Qualifications & Experience may send their application in the prescribed format (as below) (alongwith attested copies of testimonials/ certificates) by post addressed to **The Deputy Director, (P) National Informatics Centre Headquarters, A-Block, CGO Complex, Lodhi Road, New Delhi -110 003.** The envelope containing the application should be superscribed with the Advt. No. and the post applied for.

Note: 1. Prescribed age relaxation will be allowed to PH/ Ex-Servicemen/ Govt. Servants 2. All the posts are Temporary but likely to continue indefinitely. 3. Appointment of selected candidates shall be subject to passing the prescribed Medical Test and satisfying other conditions/ formalities. 4. Candidates called for test/ interview from outstations shall be reimbursed second class return fare by the shortest route. 5. Candidates selected for appointment will be placed on probation for a period of 1 year initially. 6. Persons working under the Central/ State Government/ Public Sector Undertaking should submit their applications through proper channel. They may, however, send advance copy of the application before the closing date of the receipt of the applications. 7. In item no. 7 of the proforma, the marks obtained may be filled in equivalent percentage only and not in grades or total marks obtained. 8. There will be a written test prior to interview on computer Programming and related topics. Only those who qualify in this written test will be called for personal interview. 9. Degree/ Diploma will be equated as per norms of National Informatics Centre and the Screening Committee's decision, in this regard will be final. 10. The appointment carry liability to serve in any part of the country and in any constituent unit(s) under NIC. 11. The eligibility of the candidates in terms of educational qualifications, experience, age etc., will be determined with reference to the facts provided as on the last date prescribed for receipt of applications. 12. Candidates possessing higher degrees like ME/M.Tech Ph.d etc. need not apply against this advertisement. 13 Candidates selected for the post of Computer Operator will be required to work under any of the three shifts.

Warning : Mere fulfilling of requirements as laid down in the advertisement does not qualify a candidate for the test/ interview. Applications which are not in conformity with the requirements indicated in the advertisement will be summarily rejected. NO CORRESPONDENCE WILL BE ENTERTAINED WITH THE CANDIDATE NOT SELECTED FOR TEST/ INTERVIEW/ APPOINTMENT

Last date of receipt of applications : 28th July 1989

ANNEXURE
DEGREE/DIPLOMA CODES

MCA — MASTER OF COMPUTER APPLICATION
BE — BACHELOR OF ENGINEERING
BTE — BACHELOR OF TECHNOLOGY
MSC — MASTER OF SCIENCF
MA — MASTER OF ARTS
BSC — BACHELOR OF SCIENCE
BA — BACHELOR OF ARTS
PGD — POST GRADUATE DIPLOMA IN COMPUTER SCIENCE
PBD — POST B.Sc DIPLOMA IN COMPUTER SCIENCE

Note : PGD/PBD mentioned here are for Computer Science only. Hence, candidates possessing Diplomas other than Computer Science need not mention these codes.

SUBJECT CODES

CS — COMPUTER SCIENCE
MAT — MATHEMATICS
STA — STATISTICS
PHY — PHYSICS
ECO — ECONOMICS
OR — OPERATIONS RESEARCH
ELE — ELECTRONICS
ECE — ELECTRONICS & COMMUNICATION
CE — COMPUTER ENGINEERING
OTH — OTHERS

POST CODES

01 — Scientific Officer/Engineer Grade 'SB'
02 — Scientific/Technical Assistant 'A'

Proforma for Application

1. Reference No. [ ] (To be filled in by the office)
2. Advt. code (89/SC ST/01)
3. a) Post code [ ] (refer annexure for post codes)
   b) Post applied for _____
4. Name of the Candidate (in full) Shri/Smt/Miss
   Nationality _____
   Marital Status: Married/ Singal/Widow/ Widower(Tick the relevant one)
   Father's/Husband's name Shri _____
5. Mailing Address :
   District/City
   State
   Pin Code
   Date Month Year
6. Date of Birth [ ] (Certificate to be attached)
7. Qualifications: (All certificates/Testimonials to be attached)
   i) Degree Code [ ] Subject Code [ ] (Refer Annexure-I)
   Marks Obtained [ ] Year of passing [ ] (% age) (eg. 72.5)
   (Wherever grades are awarded, they have to be converted into equivalent percentage)
   Name of the University/ Institution _____
   ii) Diploma code [ ] Marks obtained [ ] (% age)
   Year [ ]
   Name of the University/Institution _____
   Other Higher Qualifications
   Degree Code [ ] Subject Code [ ]
   Marks Obtained [ ] (%age) Year of passing [ ]
   Name of the University/Institution _____
8. Total Experience (in months) [ ] (Attach Proof)
   (experience has to be counted in the relevant field only)

Name & Address of Employer	Period of Service From	To	Designation	Description of work	Whether Permanent Temporary	Reason for leaving

(Attach a separate sheet if space is not sufficient)

Detailed Break up of earnings in your last/ present job:
Basic Pay Rs. _____ Other Allowances Rs. _____ Total Emols Rs. _____ Next increment due on _____ Salary expected in the post applied for Rs. _____ Joining time required (Weeks).

9. Caste [ ] (mention SC/ST Certificates to be attached) EX PH WG
10. Category [ ] Put 1 in the box corresponding to the category
    Ex-Ex serviceman (Applicable to Defence Services only)
    PH Physically Handicapped
    WG Working in Government

DECLARATION

I shall, if and when required, take up temporary/ permanent duty in the discharge of Government's assignments anywhere in India or abroad.

I certify that the foregoing information is correct and complete to the best of my knowledge and nothing has been concealed/ distorted. I understand that if at any time I am found to have concealed/ distorted any material information my appointment shall be liable to summary termination without notice or compensation.

Date _____ Place _____ (Signature of Applicant)

SPACE FOR PHOTOGRAPH

davp 89/228

అమిత బలశాలి గాంధీ, నెహ్రూ, బోస్‌ల అంగరక్షకుడు కోడేరురాజు

ఒకనాడు ఆంధ్రరాష్ట్రంలో కోడేరు-రాజు ఓ పెద్ద ఆశ్చర్యం. పృత్తి 'దేహ-మల్లుడు' కాకపోయినా మల్లయుద్ధంలో మహామహోదుడు బలంచేత, దర్పంచేత కలియుగ భీముడా, ఘటోత్కచుడా అని-పించినా పరమ సాత్వికుడు. అహింసా-వాది. దేశభక్తుడు.

తన చేతుల్లో ఓడిన వారికి తాన-యి పూనుకుని అక్కడికక్కడే యోధ సన్మానాలు చేసిన అపూర్వ సంస్కార-శోభితుడయిన శ్రీ రాజు ఆనాటి అగ్ర-శ్రేణి జాతీయనాయకులకు అంగరక్షకు-డుగా ప్రజలకో పెద్ద ఆకర్షణ! నేటి కాయన అస్తమించి (1976 జూన్ 25) నిండు పదమూడేళ్ళు.

పూర్తిపేరు సత్యనారాజు వెంకట గోపాలకృష్ణంరాజు. స్వగ్రామం పశ్చిమ-గోదావరిజిల్లాలోని లంకలకోడేరు కనుక-నే 'వస్తాద్ కోడేరురాజు' అయ్యారు. ప్రఖ్యాత మల్లయుద్ధాచార్యులు పిన్నం-రాజు వెంకటరమణయ్యగారివద్ద మల్లవి-ద్యను అభ్యసించారు. మల్లయుద్ధంలో ప్రావీణ్యం సంపాదించటానికి వారణా-సివెళ్ళి అక్కడ ప్రముఖులవద్ద అభ్యా-సంచేశారు.

తాను ఎంతో శక్తి సంపన్నులయి-నప్పటికి రాజు మల్లయుద్ధాన్ని వృత్తి-గ స్వీకరించలేదు. ఎవర్నైనా సవాలు చేసినప్పుడు తప్పక తలపడేవారు. వారి చేతిలో ఓడింపబడిన వారు చాలా మంది వారిచేత సన్మానింపబడ్డారు. ఓడించిన-వారిని వెంటనే సన్మానించటం. అది గెలిచిన వ్యక్తి- భారతదేశంలో మరెవ్వ-రూ చూపని సంస్కారం. 50 సం.-ల వరకు వచ్చేవరకు గూరు కుస్తీలు పట్టారు. అయినా ఎప్పుడూ ఓడ-లేదు. ఎందరెందరినో ఓడించినప్పటికి అతి ప్రముఖమయిన విజయాలు రెండు. ఒకటి భారతదేశంలో ఎవరితోనూ ఓడని పాటియాలా మహారాజుగారివద్ద తయా-రయిన శంభు వస్తాదును ఓడించడం. రెండవది రాజుగారి సమకాలికుడయిన పత్తుద్దీను సవాలు విసిరితే పాలకొల్లులో అతనిని ఢీకొని అతి తేలికగా 'పిత్తుద్దీ-ను'ను చేసి కూబోబెట్టడం.

శ్రీ రాజుగారి జీవితాన్ని దన్యం చేసినదేమిటంటే మన స్వాతంత్ర్యపో-రాటకాలంలో దేశ పర్యటన జరిపే మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాస్‌చంద్రబోసు ఎప్పుడు ఆంధ్రదేశం వచ్చినా శ్రీ రాజు వారికి ఆంధ్రా బాడీగార్డుగ అంగరక్షకుడై నడిచేవారు.

ప్రపంచంలో అనేకమంది బలశా-లురు, వస్తాదులు తమ శక్తి సామర్థ్యాలు చూపి ఖ్యాతి ఘడించారు. వారందరిది ఒక పద్ధతయితే రాజుగారిది పూర్తిగ విరుద్ధం - బలవంతులు శాంత స్వభా-వం గలిగివుండటం విడ్డూరమేమీకాదు-ని నిరూపించారాయన. 3.5 టన్నుల బరువుగల ఏనుగుని మీద నడిపించుకోవ-టం, బండ గొలుసు తెంచటం, 3 వేల పౌనుల రాతిని ఛాతిమీద పెట్టించుకుని దానిని అనేక మంది బలాఢ్యులచేత పెద్ద



పెద్ద నమ్మెటలతో ఛాతిమీదనే వగులగొ-ట్టించుకోడం. నువ్వులు, వచ్చి పేరుశనగ గింజలను గుప్పిట ఏండి నూనె తీయ-టం, రెండు వేలుగులను తాడు వేసినట్లు మెలిపేయటం వంటి ప్రదర్శనలు ఆయన సునాయాసంగా చేసేవారు.

ప్రపంచంలో ఈనాటికీ ఎవరూ చేయనివికూడా ఆయన కొన్ని చేశారు. అవి -

గాంధీగారు ఆంధ్రరాష్ట్ర పర్యట-నలో వుండగా పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ప్రాంతాలలో విడిదిచేసినపుడు చేసిన అవటం వలన అక్కడ మంచినీళ్ళు లేవుట. అయితే నాలుగు మైళ్ళ దూరాన నీరుందని తెలిసి పెద్ద పెద్ద గుండిగలు రెండు సంపాదించుకపెళ్ళి నిండా నీరు పోయించి ఆ రెంటిని తమ భుజాలమీద పెట్టించుకుని వాటిమీద నీరునింపి మరికొన్ని చిన్న గుండిగల-నుకూడా పెట్టించి కాంపు స్థలంవరకు దించకుండా తెచ్చారట. అక్కడి 400 మందికి ఆ నీళ్ళు సంచగా యింకా చాలా మిగిలాయట! అంత బరువు అంత దూరం మోయటమే మరొకరు చేసినట్లు ఆధారాలు లేవు.

మరోసారి విశాఖపట్టణం ప్రాంతా-లలోని ఏ వల్లెటూళ్ళలో పర్యటిస్తు-న్నప్పుడు గాంధిగారికి బాగా జ్వరంవస్తే ఆయన ప్రయాణం ఆపటానికి వీలులేదని పట్టుపట్టగా రాజుగారు కాంపుకాట్‌పై నిద్రిస్తున్న గాంధిగారిని ఆ మంచంతో-సహా పిల్లలను చేతులమీద నేమకున్నట్లు వేసుకుని 13 మైళ్ళ దూరం నిద్ర-లేపకుండా నడిచి తీసుకెళ్ళి దించా-రట. గాంధిగారు మెలకువవచ్చి జరి-గినది తెలుసుకుని ఆశ్చర్యపోయి ఎంత బలం వున్నప్పటికి వస్తువులు, బరువు మోసేటప్పుడు అవుడవుడు దించటమో లేక చేతులు మార్చుకోవటమో చేస్తాం-యిలా చేయటం బలవంతులకు కూడా సాధ్యంకానివని. కాని రాజుగారు చేశా-రు, నమ్మాల్సి వస్తోంది! అంటూ రాజుగారిని మెచ్చుకున్నారట.

ఒకసారి నెహ్రూ ఆంధ్ర పర్యటన-లో రాజుగారి ఆకారం వారి బలం చూసి ఆయన గురించి ప్రక్కనున్నవారిని వూరి వివరాలడిగి తెలుసుకున్నారట. అపుడు ఆయనకి రాజుగారు చేతులతో తాడిచె-ట్లు, కొబ్బరిచెట్లను తోసి కూల్చగలరని చెప్పారట. ఆయన నమ్మక రాజుగారిని పిలిపించి ఏదీ ఒక చెట్టుని తోయమన్నా-ట. అప్పుడు వారు చూస్తూవుండగానే రాజుగారు తాటిచెట్టుని పడదోయటం జరిగింది. నెహ్రూగారు చూస్తున్న ఈ ఫీట్ ఫోటోకూడా తీశారు.

ఆంధ్ర పర్యటనలో గాంధిగారు ఫలానా, ఫలానా వూళ్ళు ఫలానా, ఫలానా తేదీలలో ప్రయాణం చేస్తారని తెలిసిన ప్రజలు మధ్య మార్గాలలో ఆయ-న జీవుని ఆపి దర్శనం చేస్తుండేవారట. అపుడు రాజుగారు వారిని ప్రక్కకు జరిపి జీవు ప్రయాణించేటట్లు మార్గం చేసేవారట. అటువంటి సందర్భాలలో గాంధిగారిని దగ్గరగా నిలిపి చూడ్డ అపేక్షతో కొందరు ఎడ్ల బండ్లను రోడ్డుకి అడ్డంగాపెట్టి ఎడ్లను వూడదీసేవారట.

అలాటపుడు రాజుగారు జీవు దిగి బళ్లను జరిపేవారు. యిలా చేయటంవలన జీవు వెంటనే వెళ్ళిపోవటం యీ విషయాలు వార్తలలో రావటం జరిగి కొంతమంది రాజుగారి బలప్రదర్శన చూసే ఆసక్తితో బళ్ళను రోడ్డుకడ్డంపెట్టి రెండు చక్రాలుగుండా పొడుగాటి కర్రను దూర్చి చక్రాలు తిరగకుండా తాళ్ళతో కట్టేవారట. అపుడు రాజుగారు బళ్ళ క్రిందదూరి బండి నెత్తి సునాయాసంగా రోడ్డుప్రక్కన పెట్టేవారట. యిలా రోజుకు ఒకటోడు. ఎన్నోచోట్ల చేయవలసి వచ్చేదిట. అపుడు గాంధిగారు యిటువంటి పని మరొకరు చేయలేరని ప్రశంసించారట.

రాజుగారు సినీ నటులుకూడా. తెలుగులో మొదట తీసిన దశావ-తారాలలో తమ సోదరునితో కలసి "బాణాసుర ముష్టికులు"గాను, బి. ఏ. యస్. వారి "చెంచులక్ష్మి" (అక్కినేని నటించినది) "నరసింహావతారం"గాను ఏ. వి. యం. వారి తమిళ చిత్రం "బేతాళ విజయం"లో బేతాళునిగాను పాత్రలు ధరించారు.

1972లో మొదటిసారి శ్రీ రాజుగారిని కలిసి ఈ రచయిత వ్యాయామంలో మెలకువలు నేర్పమని అడిగితే వారెంతో వుత్సాహపడి ఆ 86వ ఏట ఆవకుండా వేయి దండాలు తీసి చూపారు. వారి వ్యాయామ పద్ధతులు శాస్త్రీయంగావుండేవి. వారికున్న వ్యాయామకళ ఏయూనివర్శిటీలలోనూ నేర్పలేనిది. ఆహార పదార్థాల విలువలు వారికి అద్భుతంగా తెలుసు.

సమాధానంలేని ఎన్నో ప్రశ్నలకు వ్యాయామరంగంలో రాజుగారే సమాధా-నం. ఎక్కువ బరువున్నవారు తక్కువకా-లం బ్రతుకుతారంటారు కాని రాజుగారు 450 పౌనుల పైగా శరీర తూకం గలిగి 90 సం.లు మంచి ఆరోగ్యంతో జీవిం-చారు. 88 సం.ల వయసులో ఆయన ఛాతి 70 అంగుళాలు. దండలు 25 అం, తొడలు ఒక్కొక్కటి 34 అం.లు. పిక్కకండరం 21 అం.లు ఎత్తు 6 అడుగుల 4 అంగుళాలు.

వారి గొరవాడ్డం లంకలకోడేరు గ్రామంవద్ద వారి విగ్రహాలు 10 అడుగులపైవి రెండు ప్రతిష్ఠించారు. ఈనాటికి భీమవరం నుండి పాలకొల్లు, నరసాపురం వెళ్లే బస్సులలో ప్రయా-ణించేవారు లంకలకోడేరు గ్రామంవద్ద రోడ్డుకి ఎడమవైపున ఈ విగ్రహాలు చూడవచ్చు.

డా. వైంపటి
ఉమామహేశ్వరం

ప్రైవేటు రెసిడెన్షియల్ కాలేజీలు అవసరమే!

(గత సంచిక తరువాయి)

నేను రెసిడెన్షియల్ కాలేజీల అధిపతులను వేనుకేనుకు రావాలని అనుకోవడం లేదు. ఇది ఎందుకు చెప్తున్నానంటే మీరు ఏ కాలేజీనయినా తీసుకొని గత కొన్ని సంవత్సరాలుగా దాని అభివృద్ధిని చూస్తే మీకే తెలుస్తుంది. నేను చెప్పేది నిజమో కాదో.

ప్రైవేటు రెసిడెన్షియల్ కాలేజీల వారి రిజల్టు కారణం వారు చేసే అక్రమాలనే అపోహకొందరిలో ఉంది. దీనిని కూడా నేను ఖండిస్తాను. ఎలా అంటే అక్రమాల ద్వారా ప్రతిభను, ఫలితాలను సాధించలేము. ఒకవేళ అలా సాధించినా అది ఎక్కువ కాలం నిలవదు. ఒక కాలేజి యొక్క ఫలితాలు ఒకే రకంగా అనేక సంవత్సరాలుగా వస్తున్నాయంటే ఆ కాలేజీ వారు ఇన్ని సంవత్సరాలు అక్రమాలు జరు-పుతూనే ఉన్నారనా? ఖచ్చితంగా అది సమాధానం కాదు. ఒక వేళ అక్రమాలు జరుపుతున్నట్లయితే సంఘం దానిని ఎప్పుడయినా ఆపు చేసే ప్రయత్నం చేయవచ్చు. అక్రమాలు ఎవరు చేస్తున్నారో ఎవరు దానిని నివారిస్తున్నారో మనం ఎత్రికలలో అపుడపుడు చూస్తునే ఉన్నాంగదా.

ఇంటర్మీడియెట్ చదివే విద్యార్థులు అపుడే యవ్వనంలోకి అడుగిడుతుంటారు. వారికి ఇప్పుడు సరియైన గైడెన్సును ఇవ్వాల్సి ఉంటుంది. ఇక్కడ ఈ గైడెన్సు ఎవరివ్వాలనే ప్రశ్న. తల్లి తండ్రులా, ఉపాధ్యాయులా, లేక సంఘమా? ప్రతి తల్లితండ్రి వారివారి వృత్తివ్యాపకాలతో తమ పిల్లలను సరియైన దారిలో నడిపించడానికి కావలసిన సమయం, అవగాహన లేకుండా ఉన్నారు. సంఘానికి అవని ఎలానూ సాధ్యంకాదు. ఇక ఉపాధ్యాయుడు తమ దగ్గరున్న కొద్ది గంటలలో ఎన్ని విషయాలు చేయగలరు? కాని రెసిడెన్షియల్ విద్యార్థుల పరిస్థితి అలా కాదు. ఇక్కడ రోడ్డమ్మటి తిరగడం కాని, షికార్లు కొట్టడం కాని, సినిమాలు చూడటానికి కాని అవకాశం ఉండదు. ఒక పిల్లాడు పూర్తిగా చెడిపోయే దానికన్నా కొద్దిగా మానసికాభివృద్ధి లేకపోయినా నష్టం లేదేమో? అలా అభివృద్ధి చెందడంలేదని కూడా చెప్పలేం. ఎందుకంటే రెసిడెన్షియల్ కాలేజీ అనేది ఒక చిన్న సమా-జం. అక్కడ భిన్న సంస్కృతులు, భిన్న జాతుల విద్యార్థులుంటారు. వీరి మధ్య ఎంతో అవగాహన, పలువురు కలసి మెలసి ఉండాలనే ధ్యాస, పరిస్థితులను బేరీజువేసుకొనే లక్షణం అలవడతాయి. ప్రస్తుత తరుణంలో ప్రతి వానిలో అలవడవలసిన లక్షణాలు ఇవేగా! మరి, అలాగే కళలలో ఉండే శిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాల వలన కూడా విద్యార్థిలో మానసిక పరివర్తన పెరుగుతుంది.

పుట్టగొడుగుల్లా వస్తున్న ఈ రెసిడెన్షియల్ కళా-శాలలు అవసరమా అనవసరమా అనేది చూస్తే సమాజంలో వీధికొక విద్యాసంస్థ వచ్చినరోజు ఆ సమాజం నిజంగా బాగుపడుతుందనే చెప్పాలి. కార-ణం సమాజంలోని ప్రతి వాడు విద్యారంగంలో నిమ-గ్నమై ఉంటాడు. దానివలన సమాజం విద్యావంత-మవుతుంది. ఫలితంగా అది పురోగమిస్తుంది. ప్రగతి దిశలో ఇది నిజంగా సమాజానికి ఒక గొప్ప వరం.

ప్రైవేటు విద్యాసంస్థలు ఉపాధ్యాయులకు రక-రకాలుగా జీతాలు ఇస్తున్నారన్నది వాస్తవం. కొన్ని ప్రభుత్వ జీతాలు అమలు చేస్తున్నాయి. కొన్ని అంత కన్నా ఎక్కువ ఇస్తున్నాయి. మరికొన్ని చాలా తక్కువ ఇస్తున్నాయి. జీతం తక్కువ ఇచ్చినా ఉద్యోగం చేయడం అనేది ఆరోగ్యకరమైన విషయం. దీని వలన ఉపాధ్యాయునిలో జ్ఞానరంగం అభివృద్ధి చెందు-తుంది, అలాగే తరువాత అతను ఏమి చేయాలనేది కూడా నిర్ణయించుకోగలడు. బడ్డీల దగ్గరో, రోడ్డు మూలలలోనో ఉండి అల్లరిచేసే దానికన్నా సమాజానికి ఉపయోగపడే ఇలాంటి పనిచేయడం చాలా ఉత్తమం. ప్రభుత్వం కూడా ఇదే చేస్తున్నప్పుడు నిజంగా జీతాలు ఇవ్వలేని సంస్థలు తక్కువ ఇచ్చినంత మాత్రాన అది చాలా ఘోరమైన విషయంగా చెప్పలేమేమో. అలా అని తక్కువ జీతాలను నేను ఎప్పటికి సమర్థించను.

ప్రైవేటు రంగంలో ఉన్న రెసిడెన్షియల్ కాలేజీల వల్ల ప్రభుత్వానికి నష్టం లేకపోగా లాభమే జరు-గుతుంది. ఎందుకంటే ప్రభుత్వం విద్యమీద ఖర్చు చేసే డబ్బుని ఇతర సమాజాభివృద్ధి కార్యక్రమాలకి ఉపయోగించవచ్చు. కనుక ఈ సంస్థలు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నాయనే చెప్పాలి.

ప్రతి వ్యవస్థకు నాణానికి రెండువైపులున్నట్లు మంచితో పాటు చెడు కూడా ఉంటుంది. రెసిడె-న్షియల్ కాలేజీల విషయంలో అధికంగా ఉన్న మంచి ఏకొంతో ఉన్న చెడును పక్కకు నెట్టివేస్తుంది. ఈ అయిదారు సంవత్సరాలలో అభివృద్ధి చెందిన ఈ రెసిడెన్షియల్ వ్యవస్థ ఇంకా అభివృద్ధిచెంది సమాజ విద్యావసరాలను పూరిస్తుందని ఆశిద్దాం.

చివరిగా, ఇది ప్రైవేటు రెసిడెన్షియల్ కాలేజీ-లలో చేరే సమయం కనుక ఈ క్రింది విషయాలలో ఏ కాలేజి అధిక విషయాలను కలిగి ఉంటే అందులో చేరడానికి ప్రయత్నించండి.

1. కాలేజికి మంచి భవనాలున్నాయా?
2. మంచి ప్రయోగశాలలు, గ్రంథాలయం ఉన్నాయా ?
3. కాలేజి వాతావరణం రణగొణధ్వనులకు దూరంగా మంచి వాతావరణంలో ఉన్నదా?
4. తగినంత మంది అర్హత కలిగిన ఉపాధ్యా-యులున్నారా?
5. కాలేజి యొక్క గత చరిత్ర ఏమిటి?
6. కాలేజిని నడిపే నిర్వాహకుని అర్హత, సామర్థ్యాలేమిటి?
7. మంచి హాస్టలు వసతి ఉన్నదా?
8. మంచి ఆటస్థలం ఉన్నదా?

ఈ పై విషయాలను మనం ఆ కాలేజిల్లో ఇంతకు ముందు చదివిన, లేదా ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల నుండి తెలుసుకోవచ్చు. ఇలా తెలుసుకొని చేరడం వలన విద్యార్థి చక్కగా చదువు కొంటాడు, అలానే ఖర్చు చేసిన డబ్బుకు ప్రతిఫలం ముడుతుంది. కనుక ప్రతి విద్యార్థి ఒక కాలేజియొక్క పదుపాయాలు, అందులో పని చేసే ఉపాధ్యాయుల అర్హతలు, మరీ ముఖ్యంగా ఆ విద్యాసంస్థ యొక్క నిర్వాహకుని గురించి తెలిసికొన్న తరువాతనే ఆ సంస్థలో చేరడం మంచిది.

-డి. భాస్కరరావు

దినఫలం

25-6-1989 ఆదివారం
గంటల పంచాంగం

శ్రీ శుక్లనామ సం. జ్యేష్ఠ మాసం షష్ఠి. ఆదివారం.

1989వ సం. జూన్ 25 ఆదివా-రం. ఆది బ.షష్ఠి. ఉ. 5-43, పూ.భా: రా. 1-34, వర్జ్యం: వ. 8-51 మొదలు 10.22 వరకు.

1989వ సం. జూన్ 26 సోమవా-రం. సోమ. బ. అష్టమి: రా: 1-32, ఉ.భా: రా. 12-12, వర్జ్యం : వ. 10-37 మొదలు 12-07 వరకు.

మేషం : గ్రహమండలి మార్పులు అనుకూలం. ముందు వెనుక ఆలోచించి, ఒకానొక విషయంలో మేలు పొందుతా-రు.విద్యార్థులకు అనుకూలం.

వృషభం : అవాదులు రాకుండా చూచుకోండి. అలాంటి గ్రహస్థితి యున్న-ది. రాజకీయవాదులతో స్నేహం ఏర్ప-డుతుంది. బిడ్డల పెంపునకు అనుకూల సమయం.

మిథునం : మీ యింట శుభం జరు-గనున్నది. మీ ఆలోచనలు ఫలింపనున్నవి. మీ వృత్తియందు అనుకూలత యున్నది. రాజకీయంగా మేలున్నది. గ్రహిస్తారు.

కర్కాటకం : ఒకానొక వ్యవహా-రం అనుకూలం సాయంకాలానికి కావ-టం మీరే గ్రహిస్తారు. వృత్తియందు అనుకూలం. ఉద్యోగరీత్యా శుభదాయకం, లాభదాయకం.

సింహం : వివిధ రంగాల వారికి మేలున్నది. పదిమందిలో మీ ఆలోచనలు నెగ్గుతాయి. వృత్తియందు పెంపు చెప్పు-దగిన సమయం. ఉద్యోగరీత్యా ప్రగతిగల సమయంగా గ్రహించాలి.

కన్య : క్రమంగా 'శని' అనుకూలుడు. అర్థాష్టమశని బాధ అనుభవించే యున్నా-రు. రాజకీయ నాయకులతో తగాదాలు రాకుండా చూసుకోండి.

తుల: వ్యాపార విషయంగా లోపంలే-దు. ధనవసతితో లోపంలేదు. కొందరకు వాహన సేకరణలో అనుకూలత, రాజ-కీయంగా ఏ మాత్రం మేలు గాదు.

వృశ్చికం: సుఖశాంతులకు లోటు, వస్తు సేకరణయందు జాగ్రత్త, ఇచ్చిన ద్రవ్యం రాకపోవటంలో చికాకు, చిరాకు ఏర్పడవచ్చు. అంతా 'శని' ప్రభావమే-గా! రాజకీయంగా ఇబ్బంది చెప్పదగిన సమయం, ఇక యత్నాలెందుకు?

ధనుస్సు: ధన విషయంగా ఏమాత్రం లోపంలేదు. ఆరోగ్యమందు పెంపు చెప్పు-దగిన సమయం. అవసరాలకు పరిమైన డబ్బు అయినా అందుట గమనించాలి.

మకరం: వస్తు వాహన సేకరణకు అనుకూలం. మాట నలుగురులో చెల్లు-బడి అవుతుంది. బంధు సమాగమం చెప్పదగిన ముఖ్యాంశం.

కుంభం: ఇరుగుపొరుగు తగాదాలు రాకుండా చూడండి. అయినవారితో తగాదాలు రాకుండా చూడండి. ఆదా-యమందు కొంత లోపం రానున్నది, గ్రహించాలి.

మీనం: ఉత్తమ మిత్రులు చేరుతారు. మాటకు అధిక గౌరవం ఏర్పడుతుంది. రాజకీయంగా కొంత మేలున్నదని చెప్ప-వచ్చు. గ్రహించాలి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

హస్తినలో ఘనంగా జరిగింది ధర్మరాజు పట్టాభిషేకం.
శ్రీకృష్ణుడు నేతృత్వంలోఇంద్రప్రస్థంగా మారిందిఖాండవ ప్రస్థం.

ఆరోజే ధర్మరాజు పట్టాభిషేకం. భీష్ముడు ఒకవైపు పట్టాభిషేకానికి కావలసిన ఏర్పాట్లలో మునిగి ఉండగా మరోవైపు ధర్మరాజు రాజ్యస-భకు బయలుదేరటానికి తనను తాను సర్వ భూషణాలతో అలంకరిం-చు కుంటున్నాడు. దాసదాసీజనం ఆయనకు కావలసిన ఆభూషణాలను అందిస్తున్నారు. భీముడు, అర్జునుడు, నకుల, సహదేవులు ఆ దృశ్యాన్ని ఆనందంతో తిలకిస్తున్నారు. తమకు పనికి రాని బంజరుభూమిని అర్ధరాజ్య భాగంగా పంచి ఇచ్చి ఘోరంగా మోసం చేసినందుకు ధృతరాష్ట్రుడి మీద వాళ్లకు కోపంగానే వుంది. మరోవైపు తమ అన్న మహారాజుగా పట్టాభిషిక్తుడవుతున్నందుకు ఆనందంగా ఉంది.

ముహూర్తానికి ఇంకా కొద్దిసమయం ఉంది. అంతలో కుంతి, ద్రౌపదీ సమేతంగా ధర్మరాజు మందిరంలోనికి అడుగు పెట్టారు. మాతృమూర్తిని చూడగానే పాండవులందరూ ఎదురు వెళ్లి ఆమెకు ప్రణామాలు చేశారు. అప్పటికే ధర్మరాజు అలంకరణ పూర్తవుతుంది. ఇక అతడికి హారతిచ్చి తిలకం దిద్దమని ద్రౌపదిని ఆదేశిస్తుంది కుంతి.

అంతా సిద్ధమైన తర్వాత మనసారా పుత్రులను ఆశీర్వదించి రాజ్య-సభకు ద్రౌపదీ సమేతంగా వెళ్లమంటుంది కుంతి. ఆమె కూడా తమ

వెంట వస్తే బావుంటుందని ఆశిస్తారు పాండవులు. కాని కుంతి అందుకు నిరాకరిస్తుంది.

కుంతి నవవధువుగా హస్తినాపురంలోనికి అడుగుపెట్టిన వేళ పాండురా-జు విజయ యాత్రకు వెళ్లి ఉంటాడు. కుంతి మహారాణి అయినప్పటికి భర్త మహారాజు లేడు కనుక ఆమె రాజ్యసభలోకి అడుగుపెట్టదు. భర్త పక్కన అర్ధసింహాసనంపై కూర్చునే అవకాశం ఆమెకు లభించదు. పాండురాజు జైత్రయాత్ర నుంచి తిరిగి రాగానే కురువృద్ధులందరూ కలిసి కుంతి, మాద్రి సమేతంగా పాండురాజును విశ్రామవాటికకి పంపుతారు. దురదృష్టవశాత్తు అక్కడ కిందమ ముని పాండురాజు చేతుల్లో మరణిస్తాడు. పాండురాజుకు భయంకరమైన శాపం మాత్రం మిగులుతుంది.

ఆ తర్వాత పాండురాజు హస్తినాపురానికి వచ్చి రాజ్యాధికారాన్ని ధృతరాష్ట్రుడికి అప్పగించి వనవాసం స్వీకరిస్తాడు. కుంతి, మాద్రి కూడా ఆయన వెంట వనాలకు వెళ్లిపోతారు. కొద్ది రోజుల్లోనే విధి అక్కడ పాండురాజును, మాద్రిని కుంతికి దూరం చేస్తుంది. ఆ విధంగా కుంతి హస్తినాపురానికి మహారాణి అయివుండి కూడా రాజ్యసభలోకి అడుగుపెట్టే అవకాశం, సింహాసనంపై కూర్చునే అవకాశం కోల్పోతుంది. కనీసం హస్తినాపురం రాజ్యసభ ఎలా వుంటుందో చూసే అవకాశం కూడా ఆమెకు దక్కదు. మహారాణిగా ఉన్నప్పుడే తను చూడలేకపోయిన రాజ్యసభను అప్పుడు రాజఘాతగా చూసి మాత్రం ఏమిటి ప్రయోజనమని భావిస్తుంది కుంతి. మాతృమూర్తి హృదయంలోని గత కాలపు విషాదాలను నిద్రలేపటం ఇష్టంలేక పాండవులు మౌనంగా ద్రౌపదిని వెంటపెట్టుకుని రాజ్యసభకు చేరుకుంటారు.

ధర్మరాజు పట్టాభిషేక మహోత్సవం చూడటంకోసం కురువృద్ధు-లతోపాటు హస్తినాపురం ప్రజలు అసంఖ్యాకంగా వచ్చారు. రాజ్యసభ అన్ని రకాల, అన్ని వర్గాల ప్రజలతో కిటకిటలాడిపోతోంది. పాండవులు రాజ్యసభలోకి అడుగుపెట్టి కురువృద్ధులందరికీ ప్రణామాలు చేశారు.

హస్తినాపురం రాజ్యానికి అసలు మహారాజు పాండురాజు. ధృత-రాష్ట్రుడు కేవలం అతడి ప్రతినిధి గనుక ధృతరాష్ట్రుడు ఏ నిర్ణయం తీసుకున్నా అది పాండురాజు తరపున తీసుకున్న నిర్ణయమే అవుతుంది.

సభలో రాజ్యాభిషేకానికి సంబంధించిన అధికార ప్రకటనను వెలు-వరిస్తూ ధృతరాష్ట్రుడు తన ధర్మాలను పరిధులను గురించి చెబుతాడు.

హస్తినాపురం ఉన్న అర్ధ రాజ్యా భాగాన్ని తన తదనంతరం దుర్యోధనుడికి, ఖాండవ ప్రస్థం ఉన్న భాగం పాండవులకు పంచి ఛస్వటం కోసం నిర్ణయం తీసుకోవడం జరిగిందని సభలో తెలియజేస్తాడు.

ఆ శుభ సమయంలో సభలో దుర్యోధనుడు తప్ప అందరూ ఉంటారు. దుర్యోధనుడు ఆ రోజు సభకు హాజరు కాకపోవటం సముచితమైన చర్య కాదని కర్ణుడు బాధపడతాడు. ఖాండవప్రస్థం సైతం పాండవులకు పంచి ఇవ్వటం ఇష్టం లేక దుర్యోధనుడు అలాచేశాడని శకుని కర్ణుడికి వివరిస్తాడు.

అంతలో వ్యాసమహర్షి వస్తున్నారన్న వార్త పట్టుకొస్తాడు ప్రహరా-భటుడు. సభాసదులందరూ వ్యాస మహర్షికి స్వాగతం పలుకుతారు. ఆయన అందరికీ ఆశీస్సులు అందిస్తారు. ఆయన సమక్షంలో వేదమంత్రాల మధ్య ధర్మరాజు మకుటాభిషేకం జరిగిపోతుంది. పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొని పాండవుల వెంట ఖాండవప్రస్థానికి వెళ్లి అక్కడ భూమిపూజ చేయించటం కోసం ప్రత్యేకంగా వస్తాడు వ్యాసమహర్షి.

ఆరోజే సభ ముహూర్తం ఉండటంతో పాండవుల వెంట ఖాండ-వప్రస్థానికి బయలుదేరుతాడు. వాళ్ల వెంట శ్రీకృష్ణ బలరాములు, కృపాచార్యుడు, ద్రోణాచార్యుడు, భీష్ముడు భూమి పూజలో పాల్గొని పాండవులను ఆశీర్వదించి రావడం కోసం బయలుదేరుతారు.

ఖాండవప్రస్థం యమునకు ఆవలి తీరాన ఉన్న భయంకరమైన భూభాగం. అక్కడ రాళ్లు, రప్పలు, విక్రతంగా పెరిగిన తుమ్మచెట్లు తప్ప మరేమీ ఉండవు. అయితే వాటి మధ్య అసురజాతివాళ్లు, నాగజాతివాళ్లు జీవిస్తున్నారు. ఆ అటవికులు ఆ భయంకరమైన భూభాగాన్నే అమితంగా ప్రేమిస్తూ ఉంటారు. తమ జాతివాళ్లను తప్ప మరెవరినీ ఆ భూభాగంలోకి అడుగుపెట్టనివ్వరు. ఎవరయినా పొరపాటున ఆ అరణ్యంలోకి ప్రవేశిస్తే నిర్దాక్షిణ్యంగా వారిని సంహరిస్తారు. ఆ కారణంగానే హస్తినాపురనగరాన్ని నదికి ఇవతలి తీరాన నిర్మింపజేశారు పాండవుల పూర్వీకులు.

ఆ రోజు కూడా తమ భూభాగాన్ని ఆక్రమించుకోవటం కోసం పాండవులు వస్తున్నారని తెలిసి అసురజాతివారు, నాగజాతివారు ఆయుధాలు ధరించి సిద్ధంగా నిలబడతారు. అయితే శ్రీ కృష్ణుడి ఆశీస్సులతో అక్కడ ఏ విధమయిన అవాంఛనీయ సంఘటనలు జరగవు. అర్జునుడిచేత శ్రీ కృష్ణుడు ఖాండవ దహనం చేయించి భూమి దున్ని పూజ చేయిస్తాడు. ఆ తరువాత శ్రీ కృష్ణుడి ఆదేశాలమేరకు దేవ శిల్పివచ్చి స్వర్గాన్ని సహితం మరిపించే విధంగా ఇంద్రప్రస్థాన్ని నిర్మించి వెళ్లిపోతాడు.

హస్తినాపురానికి ఆత్మ ధృతరాష్ట్రుడు కాదు, దుర్యోధనుడు అంతక-న్నా కాదు. ధర్మరాజు ఒక్కడే హస్తినకు ఆత్మ వంటివాడు. అతడు తన సోదరులతో సహా హస్తినాపురం విడిచి వెళ్లిపోతున్నాడంటే హస్తినాపురం ఆత్మ హస్తినాపురాన్ని విడిచివెళ్లిపోతున్నట్లేనని తెలుసుకున్న చాలా మంది బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు, శూద్రులు, ఇతర వర్గాల ప్రజలు కూడా ఇంద్రప్రస్థంలో నివశించటం కోసం వచ్చేస్తారు.

ఇంద్రప్రస్థ నగర శోభను చూసి పాండవులతో సహా సమస్త ప్రజలు మురిసిపోతుంటారు. రాజ్యాన్ని స్థాపించటం కన్నా స్థాపించిన రాజ్యాన్ని పరిరక్షించుకోవడం బహుశ్రమతరమయిన విషయం. అందుకని ఆ క్షణం నుంచి ఇంద్రప్రస్థాన్ని జాగ్రత్తగా కాపాడుకోమని శ్రీకృష్ణుడు పాండవులకు హితోపదేశం చేస్తాడు.

పెంపొందుతున్న శాంతిభద్రతలు

ప్రజలకు చట్టాలను గురించి వివులంగా తెలియచేయటానికి వారు తమ హక్కులు, విధులు తెలుసుకొనటానికి, వారికి న్యాయ సహాయంలో ఆర్థిక సమస్య ఒక సమస్యగా వుండకూడదనే భావంతో ప్రభుత్వం ఉచిత న్యాయ సలహా సంఘాలను, పెండింగ్‌లో వున్న కేసులను సత్వర పరిష్కారానికై లోక్ అదాలత్‌లను దేశంలో ప్రవేశపెట్టారు.

లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించటంలో మొత్తం మీద నల్ల-గొండ జిల్లాకు అగ్రస్థానం లభించిందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి, అఖిలభారత ఉచిత న్యాయ సలహా సంఘ అధ్యక్షు-లు శ్రీ రంగనాథ్ మిశ్రా జూన్ 7వ తేదీన నల్లగొండ జిల్లా దేవరకొండలో ఉచిత న్యాయసలహా సంఘ శిబిరంలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

దేశంలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో రావటం అనేది చాలా గొప్ప విషయం. న్యాయ స్థానాల చరిత్రలో నల్లగొండ జిల్లాకు సువర్ణావకాశం లభిం-చిందని న్యాయవాదులు భావిస్తున్నారు. జిల్లా సెషన్స్ జడ్జి, మున్సిఫ్ మెజిస్ట్రేట్స్ న్యాయవాదుల సంఘం, న్యాయవాదుల కృషి ఫలితం, స్వచ్ఛంద సేవాసంస్థలు, జర్నలిస్ట్‌ల యూనియన్, ప్రజల తోడ్పా-టు ముఖ్యంగా కొండంత అండగా తమ-కు లభించబట్టే ఈ అవకాశం నల్లగొండ జిల్లాకు కలిగిందని భావించవచ్చు.

భారత

ఒరులయవి యొనరించిన నుపకార యుపాయము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938-1972

ప్రేమదాస మొండివైఖరి

శ్రీలంకలో భారత శాంతిదళాలు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నాయి. ఫీ పొమ్మంటే చూరు పట్టుకొని వ్రేళ్లాడుతున్న చందంగా ఉంది వాటి వ్యవహారం. శ్రీలంక అధ్యక్షుడు శ్రీ ప్రేమదాస శాంతి సేనలు తమ గడ్డ మీద కొనసాగడానికి వీలు లేదని పదే పదే ఢంకా బజాయించి చెబుతున్నాడు. తన వైఖరిని మార్చుకొనే ప్రసక్తి లేదంటున్నాడు. జులై 29లోగా శాంతి సేనలు శ్రీలంకను వీడి వెళ్లిపోవలసిందేనని ఆయన మరొక్కసారి మరింత స్పష్టంగా ప్రకటించాడు. లేని పక్షంలో భారత సేనలను బారకాసులలో పెట్టి బంధించగలమని ఆయన తాజాగా శుక్రవారంనాడు హెచ్చరించాడు. అంటే శాంతి సేనల మీదికి తమ సేనలను ప్రయోగించగలమన్నది ఆయన ఉద్దేశమన్నమాట. కాని పక్షంలో కార్యదీక్షలో ఉన్న శాంతి సేనలను బారకాసులలోకి, ఆచరణ రాహిత్యంలోకి వంపించడం ఎలా సాధ్యం? భారత శాంతి సేనలూ, శ్రీలంక సైన్యాలు తలపడే పరిస్థితి సంభవిస్తే అది ఎంతటి దారుణమైన పరిణామం! ఊహించగలమా? భారత- శ్రీలంక ఒప్పందాన్ని ఖాతరు చేయకుండా శాంతి దళాలను శ్రీలంక అధ్యక్షుడు ఫీకొడుతున్న దృష్ట్యా శ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వం శ్రీలంకలోని తమిళుల రక్షణకోసం 'ఈలం' (ప్రత్యేక తమిళదేశం) ఏర్పాటుకు దోహదపడే వైఖరిని అవలంబించవచ్చునని ఇటీవల కొన్ని పత్రికలలో వెలువడిన ఊహాగానాలు వాస్తవంకావడానికి శ్రీ ప్రేమదాస ఈ విధంగా తోడ్పడదలచుకొన్నారేమో అనిపిస్తున్నది. ఏమైనప్పటికీ శ్రీప్రేమదాస సమస్యను మరింత జటిలం చేస్తున్నారేగాని సామరస్య పరిష్కారానికి దోహదపడే ధోరణిని అవలంబించడంలేదు.

శాంతి సేనల ఉపసంహరణపై చర్చల ప్రసక్తి లేదని, మారు మాట లేకుండా అని శ్రీలంక గడ్డ మీది నుంచి నిశ్శేషంగా వైదొలగవలసిందేనని ప్రేమదాస మరోసారి మరింత స్పష్టంగా ప్రకటించారు. చూడబోతే ఇది భారత- శ్రీలంకల మధ్య లేనిపోని వైరానికి దారి తీయగలదనిపిస్తున్నది.

నిజమే, భారత శాంతి దళాలు శ్రీలంకలో నిరవధికంగా, చిరకాలంపాటు కొనసాగవలసిన పనిలేదు. అట్టి అవసరం వాటికి లేదు. వెళ్లిన పని ఏమైనప్పటికీ, శాంతి దళాలను ఆహ్వానించినవారే ఇప్పుడు వద్దు పొమ్మంటున్నారు. కాబట్టి వాటిని వెనుకకు పిలిపించుకోవడమే భారత ప్రభుత్వ కర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని భారత ప్రభుత్వం గుర్తించలేదని అనుకోలేము. అయితే శాంతి సేనలు వెడలగొట్టబడ్డాయనే పరిస్థితి వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తమకు నష్టం కలిగిస్తుంది కాబట్టి ఉభయులకు ఆమోదమైన మార్గంలో ఒడువుగా వాటిని ఉపసంహరించుకోవాలని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వం భావిస్తూ ఉన్నది. అందుకే సేనల ఉపసంహరణకు శ్రీ ప్రేమదాస విధించిన ఏకపక్షమైన గడువును శ్రీ రాజీవ్‌గాంధీ మన్నించడంలేదు. శ్రీలంకలో తమిళులకు అధికారంలో న్యాయమైన వాటా వంచి ఇచ్చే వరకు శాంతి సేనలు అక్కడ కొనసాగుతాయని భారత -శ్రీలంక ఒప్పందంలో ఈ విషయం ప్రస్తుటంగా ఉందని శ్రీ రాజీవ్‌గాంధి కొత్త కారణాన్ని ఎత్తి చూపడం శ్రీలంకలో నిరవధికంగా తిష్ఠ వేయాలన్న ఉద్దేశంతో కాదు. తమకు అనుకూలమైన పరిస్థితి ఏర్పడే వరకు సేనల ఉపసంహరణను వాయిదా వేయడమే ఆయన ఉద్దేశ్యం అని స్పష్టపడుతున్నది. అంతే కాదు సేనల ఉపసంహరణపై చర్చలకు సైతం సిద్ధమనే ధోరణిని భారత ప్రభుత్వం ప్రదర్శిస్తున్నది. అదేమీ కుదరదని ఉన్న పళంగా వైదొలగిపోవలసిందేనని శ్రీ ప్రేమదాస అంటున్నాడు. అధిక సంఖ్యలో నౌకలను రంగంలోకి దింపి త్వరితగతిని సేనలను తరలించుకుపోవచ్చని ఆయన మనకు ఉపాయం కూడా చెబుతున్నాడు. ఒక్కమాటలో చెప్పాలంటే శ్రీ ప్రేమదాస మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నాడు. అయితే మనం కూడా అదే వైఖరి ప్రదర్శించడం దానికి సమాధానం కాదు. ముల్లును ముల్లుతోనే తీయాలని, వజ్రాన్ని వజ్రంతోనే కొయ్యాలనే సూత్రం దౌత్య రంగంలో మంచిది కాదు. దానివల్ల లేనిపోని ఘర్షణలు, అశాంతి తప్ప ఫలితం శూన్యం.

శ్రీ ప్రేమదాస దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు. ఎల్.టి.టి.ఇ.తో చెట్టపట్టాలు వేసుకొంటున్నప్పటికీ సింహళీయ జాత్యహంకార సంస్థ జె.వి.పి.తో రాజీకోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దేశంలో అరలక్ష మందికి పైగా రవాణా కార్మికులు దాదాపు గత పదిహేను రోజులుగా సమ్మె చేస్తున్నారు. టెలికమ్యూనికేషన్ సిబ్బంది కూడా సమ్మె ఆరంభించారు. దేశ ప్రజల దృష్టిని భారతదేశం మీదికి మళ్లించడం ద్వారా భారత వ్యతిరేక భావాలను రెచ్చగొట్టడం ద్వారా ఈ విపత్తు నుంచి బయటపడాలని ఆయన భావిస్తూ ఉండవచ్చు.

అయితే శ్రీ ప్రేమదాస మన సేనలను అవమానపరిచి ఆవలకు పొమ్మంటున్న తీరు ఎంత మాత్రం ఆమోదయోగ్యంగా లేదు. అదే సమయంలో శ్రీలంకతో వైరం వెంచుకోవడం ఆ గడ్డ మీద శ్రీలంక సేనలు మన సేనలు తలపడే పరిస్థితికి దోహదపడడమూ వద్దతి కాదు. శ్రీ ప్రేమదాస ప్రకటించిన గడువుకు ప్రత్యామ్నాయంగా మనకు ఆచరణ సాధ్యమయే గడువును మనం కూడా ప్రకటించి ఆ గడువులోగా మన సేనలను ఉపసంహరించుకొంటామని అంత వరకు ఓపిక పట్టవలసిందని శ్రీలంక పాలకులకు చెప్పడమే ఇప్పట్లో మనం చేయదగిన మర్యాదపూర్వకమైన పద్ధతి.

రగుల్కొంటున్న ఎన్నికల ఎత్తుగడలు!

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ రాష్ట్రంలో ఎన్నికల శంఖారావం పూరించారు. దీనికి జవాబుగా చాలా కాలం నుంచి అనుకుంటున్న విశ్వామిత్ర చిత్రం షూటింగ్‌ను ప్రారంభించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు కూడా ప్రతిశంఖారావం చేశారు ఫలితంగా రాష్ట్ర ప్రజలలో ఎన్నికల వేడి రగుల్కొంటున్నది. కడప, తిరుపతి, నిజామాబాద్‌లలో జరిగిన ప్రధాని బహిరంగ సభలు కాంగ్రెస్ పార్టీకి పెద్ద పూనిచ్చాయి. కాంగ్రెస్ కార్యకర్తలలోకొత్త ఉత్సాహం ప్రబలింది.

ప్రధాని సభలకు అంచనాలకు మించి లక్షల సంఖ్యలో ప్రజలు హాజరుకావడం కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఆశ్చర్యం కలిగించింది. తెలుగుదేశం పార్టీ వారికైతే గుండెల్లో గుబులు రేపింది. కడప సభలో శ్రీ రామారావుపై ప్రధాని నిశితమైన అస్త్రాలు సంధించారు. దేశమంతటా జరుపుతున్న పర్యటనల్లో మొత్తం ప్రతిపక్షనాయకులను కలిపి విమర్శిస్తున్న శ్రీ రాజీవ్ గాంధి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినరికి శ్రీ రామారావుపైనే తమ విమర్శలను కేంద్రీకరిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని ఓడించేందుకు ఆయన ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారనే దానికి ఇది నిదర్శనమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. శ్రీ మల్‌హార్‌రావు హత్య నుంచి మొదలుకొని మేనక వృత్తాంతం వరకు అన్ని విషయాలను ప్రస్తావిస్తూ శ్రీ రాజీవ్‌గాంధి శ్రీ రామారావుపై దాడి చేశారు.

కడప సభకు మూడు లక్షల మంది ఎలా వచ్చారు అని అందరూ తర్కించుకుంటుంటే శ్రీ రాజీవ్‌గాంధి శ్రీ రామారావును ఘాటుగా విమర్శించి మరింత పంచలనం సృష్టించారు. శ్రీ రాజీవ్‌గాంధీ ఎన్నికల ఫామ్‌లోకి వచ్చినందువల్లనే ఇలా మాట్లాడుతున్నారని, రారెత్తిన తెలుగుదేశం నాయకులు మరునటి రోజు ఆయనపై విమర్శనాస్త్రాలు సంధించి బదులిచ్చుకున్నారు. ప్రధాని చౌకబారుగా మాట్లాడారనే వినాదాన్ని కూడా లేవదీశారు. అయితే గత ఏడేళ్లుగా రాష్ట్ర రాజకీయాలలో ఎవరు చౌకబారుగా మాట్లాడారు, ఎవరు మాట్లాడలేదు అని నిర్ణయించుకోవడం కష్టతరంగా మారింది.

రాష్ట్రానికి ప్రధాని ఎప్పుడూ వచ్చినా ఆయన వ్యాఖ్యలపై ఇటువంటి రభస చెలరేగడం, ఖండన, మండనలు, జారీ చేయడం మామూలైపోయింది. ముఖ్యమంత్రిని తిడితే అరుకోట్ల ప్రజలను అవమానించడమేనని తెలుగుదేశం నాయకులు వాదిస్తుంటే ప్రధానిని తిడితే 70 కోట్ల ప్రజలను అవమానించినట్లు కాదా అని కాంగ్రెస్ నాయకుల ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర రాజకీయాలలో కుక్కమూతి పిందెలు, ఎంగిలి తిన్న కుక్కలు, అనే పదజాలాన్ని వాడుకలోకి తెచ్చిన ఘనత శ్రీ రామారావుదేనని వారు అంటున్నారు.

ప్రధాని దేశమంతటా సుడిగాలి వేగంతో పర్యటనలు ప్రారంభించినందు వల్ల లోక్‌సభకు వీలైనంత త్వరలో ఎన్నికలు జరగవచ్చునని అందరితోపాటు తెలుగుదేశం నాయకులు కూడా అనుమానిస్తున్నారు. అందువల్ల లోక్‌సభ ఎన్నికలకు మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటు చర్యలను ప్రారంభించారు. ఏడు సీట్లు మిత్రపక్షాలకు వదిలిపెట్టి 35 సీట్లకు పోటీచేయాలనే అవగాహనకు వచ్చారు. గతంలో సి.పి.ఐ., సి.పి.ఎం., జనతా, బి.జె.పి., కాంగ్రెస్-ఎస్‌లకు ఒక్కొక్కటి చొప్పున ఐదు సీట్లను వదిలిపెట్టింది. ఈసారి సి.పి.ఐ. మిత్రపక్షాలుగా ఉండరు కాబట్టి ఆ సీటుతోపాటు మరో రెండు సీట్లను ఎక్కువగా కేటాయించాలని తెలుగుదేశం నాయకులు భావిస్తున్నారు. ఈ విధమైన కేటాయింపు ద్వారా జాతీయ ఫ్రంట్‌లో ప్రధాన

హుస్సేన్ సాగర తీరం

పక్షమైన జనతాదళ్, రాష్ట్రంలో తెలుగుదేశంకు గట్టి మిత్రపక్షమైన సి.పి.ఎం. లాభపడే అవకాశాలు ఉన్నాయి. కర్ణకపరిషత్తు ఎన్నికలు జరిపించి అందులో విజయం సాధించడం ద్వారా పార్లమెంటు ఎన్నికలకు ప్రజల్లో కార్యకర్తల్లో ఆకర్షణను సంపాదించుకోవాలని తెలుగుదేశం నాయకులు రూపొందించిన వ్యూహం, ఎన్నికలను వాయిదా వేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల దెబ్బతిన్నది. తమ విచారణలో ఉన్నకేసుల్లో తీర్పు వెలువడే వరకు ఎన్నికల ఫలితాలు ప్రకటించకూడదని హైకోర్టు జారీ చేసిన ఆదేశం వల్ల వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నిజానికి కర్ణకపరిషత్తు ఎన్నికల వల్ల తెలుగుదేశం అగ్రనాయకులకు తప్ప ఆ పార్టీ మామూలు కార్యకర్తలకు, మంత్రులకు, మాజీ మంత్రులకు పెద్దగా ఆసక్తి లేదు. కర్ణక పరిషత్తులో సభ్యులుగా చేరడానికి రైతులు పెద్దగా ఆసక్తి చూపకపోవడం ఇందుకు ఒక కారణమైతే, అయా నియోజక వర్గాలలో జిల్లాలలో గెలుపు బాధ్యతను శాసనసభ్యులపై మంత్రులపై పార్టీ నాయకత్వం ఉంచడం మరో కారణం. కర్ణక ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు గెలవకపోతే శాసనసభకు టిక్కెట్లు రాకపోవచ్చునని, వాయిదా వేయడం వల్ల ఈ ఎన్నికల పరీక్ష తప్పిపోయిందని వారు సంతోషిస్తున్నారు. రాష్ట్ర కర్ణక పరిషత్తు అధ్యక్షుడుగా శ్రీ చంద్రబాబు పోటీ చేయడానికి రంగం సిద్ధమైంది. చంద్రగిరి నియోజకవర్గంలో కర్ణకి పరిషత్తుకు నామినేషన్ వేయడానికి ఆయన హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు కూడ. శ్రీ చంద్రబాబును ప్రభుత్వం లోగడ రెండుసార్లు కర్ణకపరిషత్తు అధ్యక్షుడుగా నియమిస్తే కోర్టు తీర్పుల కారణంగా ఆయన పదవులకోసం వచ్చింది. మళ్లీ ఈ వాయిదా నిర్ణయం ఆయన పోటీ చేయకుండా నిరోధించింది.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు తలపెట్టిన విశ్వామిత్ర చిత్ర నిర్మాణ షూటింగ్ నాచారం స్టూడియోలో అనుకున్నట్లుగానే మహావైభోగంగా ప్రారంభమైంది. ఏడేళ్ల రాజకీయ జీవితంలో ఆయనపై వచ్చిన ఆరోపణల నుంచి, ఆయన ప్రభుత్వం చేసిన అవకతవకల నుంచి ప్రజల దృష్టిని మళ్లించి రానున్న ఎన్నికలలో ఓట్లను కొల్లగొట్టేందుకే ఈ చిత్ర నిర్మాణాన్ని చేపడుతున్నారనే విమర్శల మధ్య ఈ చిత్ర నిర్మాణం ప్రారంభమైంది. తాను చేసే ఏ పనికైనా సులువుగా ప్రచారాన్ని సంపాదించుకోవడంలో శ్రీ రామారావు బహాదుర్. విశ్వామిత్ర చిత్ర నిర్మాణానికి గత సంవత్సర కాలం నుంచి దిన పత్రికల్లో ప్రముఖంగా ఉచిత ప్రచారం లభిస్తున్నది. దిన పత్రికల్లో సినిమా వార్తలు రాయడమే అరుదు. ఈ చిత్రం వార్తలకు వచ్చిన ప్రచారాన్ని అడ్వర్టయిజ్‌మెంట్ల రూపంలో లెక్కకడితే కొన్ని లక్షల రూపాయలు విలువ ఉంటుంది.

విశ్వామిత్ర చిత్రానికి, మేనకకుఎందుకు దినపత్రికలు ఇంత ప్రచారం ఇస్తున్నాయని సాక్షాత్తు తెలుగుదేశం నాయకులే ఆశ్చర్యపోతున్నారు. దీనికి కారణం ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ రామారావు దీనిని నిర్మిస్తూ, నటించడమే అని వేరే చెప్పనక్కర్లేదు. దేశంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయని పని శ్రీ రామారావు చేస్తున్నారు. షూటింగ్‌కు శ్రీ వి.పి.సింగ్‌తో, సహా జాతీయ ఫ్రంట్ నాయకులంతా కదలివచ్చి స్టూడియో బయట వేచి వున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని ఇంచుమించు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులందరు ఆ రోజు షూటింగ్ వన్నాపాలను పర్యవేక్షించారు. ఆ వార్తలు రాయడానికి రాష్ట్రంలోని విలేకరులే కాదు ఢిల్లీ నుంచి వచ్చిన విలేకరులు సైతం విశ్వామిత్రుడి వెంట మేనక వెంట పరుగులు తీశారు. ఐదునిముషాల షూటింగ్ అనంతరం ముఖ్యమంత్రి విశ్వామిత్ర వేషంలో మేనక పాత్రధారి మీనాక్షీశేషాద్రితో సహా టాపులేని కార్లులో అభిమానుల బారికేడ్ల మధ్య ఊరేగి తరిగిపోయిన తన సీనియర్లమర్‌కు కొత్త ఊపిరిని పోసుకున్నారు. ఒకే దెబ్బకు రెండు పిట్టలనే విధంగా ఈ చిత్రం ద్వారా ధనసంపాదనతో పాటు ఇటు రాష్ట్రంలోనూ, అటు కేంద్రంలోనూ విజయపతాకాన్ని ఎగురవేయగలమని తెలుగుదేశం నాయకులు ఆశిస్తున్నారు. మొదటి లక్ష్యం అవశేలేగా సాధ్యపడినా రెండవది సాధించడం పూర్తిగా ప్రజల రాజకీయ విజ్ఞతపైనే ఆధారపడి ఉంటుంది.

-కె. వేణుగోపాల్,
హైదరాబాద్

మంచిమాట

వయసు అనుభవం నుంచి కొత్త విషయాలను గ్రహించనిదే ఏ వ్యక్తి అయినా తన జీవితంలో పరిపూర్ణుడు కాలేడు

- ఇరెన్స్

పెద్దమనుసుల సిల్లర ఎవారం

"ఇగో వచ్చె మేనక.... అగొవచ్చె మేనక... మేనక అహా.. మేనక... ఒహో మేనక" మావోడు పదో తర్గతిల పేలయి ఇంటికాడ దున్నపోతులెక్క మేసుకుంట ఊళ్ళు తిరిగే పిన్నపోరడు నిద్రల కల్వరిత్తుండు. "అహా.. ఏమచ్చె గిపోరనికి ఇప్పటిదనుక మంచిగనే వుండెగద. పిడాత ఏమైపోయింది పోరనికి" అని నేను ఇహారంల వడ్డ. వసువు ఎత్తిపోసినట్టు ఎన్నెల మబ్బుల్లకెల్లి భూదేవరమీద ఎలుగు కుమ్మరిత్తంది. నుట్టూ నాత్రి కీమురాయిల వర్వడినత్తంది. నాకుమాత్రం నిదురస్తలేదు. పేవర్లనిండ ఇంత బొత్త, పేపాటి గడ్డం, మీదశిఖపెట్టుకొని ఎన్టిరామరావు కనవడ్తుండు. అయినె ఏషాలు కనవడ్తున్నయ్. అయినె ఏషాలకు తానె అంటె తందాన అనే అక్కార్లు, లీడర్లు, పాలగండ్లు కనవడ్తుండ్రు, ఢిల్లీ నుంచచ్చిన పెద్దపెద్ద లీడర్లు అయినె సినిమ షాట్ కోసం లైమకట్టి నిలవడుడు, పోలీసులు, మాలీసులు, గిర్దవార్లు, సారెదార్లు, తాలుక్‌దార్లు, మండలాల పెద్దలు, తట్టరబుట్టర మంతురులు, ఎమ్మెల్యేలు, ఎం.పి. సాబ్‌లు అందరూ ఎన్టిరామరావు ముందట తైతక్కలాడే మేనకను మాసుటానికి సొంగలు కార్సుకుంట నిలవడుడు యాడికస్తె మనుసు అగులు బుగులైతంది. నారంధి నాకుండంగ ఇండ్ల మాపోరడుగుడుక "మేనక, మేనక" అని కల్వరిచ్చెటాల్లకు నారంధిమస్తు పెర్గిపెయింది. ఇదేందిరా గీ దునియ ఎటునడుస్తుంది. ఎనకకా? ముందటికా? పతాని మాట మాట్లాడుతె మనం ఇరవై ఒక్కట్లకు ఉర్కులొడ్తన్నం అని పెగ్గెలు కొడ్తడు గద. గీ రామరావు, అయినెసొంటి గీ సబ్బండవర్నం ఉత్త ఆవారగాళ్ల లెక్క ఎందుకు తిర్గు తండ్రని నాకు రంధి మోపయింది. ముక్యమంతిరి అయివుండీ రామరావు సినిమ దీసిండే అనుకో, గిదాంట్ల నీకేంది? నాకేంది? బొంబాయి నుంచి హింది సినిమల్ల ఏషం కట్టే పొల్లను పిల్సువచ్చిండే అనుకో గిట్ల పెద్దపెద్ద లీడర్ల కాన్పుంచి ఇంట్ల ఏదో ఎందుగో, పబ్బమో జరిగినట్టు ఎందుకు ఆడికీడికీ ఉర్కులాడాలె. గంతపెద్దోళ్ల ముంగట గిసిల్లరేషాలు ఏసే ఇశ్వామిత్రుడెంత? మేనకెంత? గింత తెల్వకుంటే రేపు అతికారం ఇస్తె దేశాన్ని దున్నిపారేస్తం కుదిమట్రం చేస్తం అని పెగ్గెలు కొట్టుడెందుకు? గింత మంచి మనుసులకు ఇంగ అతికారం ఇయ్యాలె. మా పొడుగియితది. అరె. అవుతల నక్సలైట్లు లొల్లి, ఓ దిక్కు రైతుల బేంకుల అప్పులల్లొల్లి, కాంగిరీసోల్లను, తెల్గుదేశపోల్లు, తెల్గుదేశపోల్లను కాంగిరీసోల్లు ఏసుకుంటంర్లుడు. దొరికినకాడ మాసుకుంటంర్లు, బాంబులు ఎండబోసుకోని కొట్లాడుకుంటంర్లు. కరెంటు ఇప్పటికీ కోతపెట్టి సంపుతంర్లు. తెలంగాణలయితే అంత అడ్డల్ల పెరుగు కలిపినట్టయితంది. లీడర్లు పన్నకాడ పంటలేరు, తిన్నకాడ తింటలేరు. గిదంత ఓ దిక్కు వుండంగ పతాని మొన్ననే ఓపాలి తిర్పతి ఓపారి నిజాంబాదవచ్చి ఎన్టిరామరావును దొబ్బులుపెట్టి పోయిండు. అయినేందో పొడుగుసేసి ఉద్దరిచ్చినట్టు, శాండ రామరావు ఏమీ సెయ్యనట్టు ఎట్లనోటికత్తె అట్ల మాట్లాడిండు. గియ్యన్ని ఇట్లుండంగ గీ రామరావు బొత్త కనవడెటట్టు ధోతికట్కోని, ఎంటికలు, గడ్డాలు, మీసాలు లెట్టుకొని, శిఖలు సుట్టుకోని ఏషాలు కట్టుడేంది?

కులపంథం నిరాశ్రయి

ఎగురుడేంది? ఇందుకేనా? పజలు ఓట్లేసి అతికారం కట్టబెట్టింది. గిట్ల ఏషాలే కట్టుటానికయితే గీ ఓట్లెందుకు? అతికారం ఎందుకు? గిట్ల నా తల్కాయినండ ప్రశ్నమిద ప్రశ్న మొలిసి రంధి రంధైతంది. "రాజులసొమ్ము రాళ్లపాలు" అన్నట్టు గీ ఎన్టిరామరావు సీనిమ దీస్తె అక్కడ పోలీసుల కావలి ఒక్కలా ? రెండా? నూర్లెమంది పోలీసోల్లు కావలి కాసింర్లు. కవ్వీర్లల్ల పని ఇడ్సిపెట్టి కొంపలు ముంచుకపెయినట్టు మొత్తం అప్పర్లు పట్టుంల సీనిమ దీసెకాడికి అచ్చింర్లు. పైనుంచి సిగ్గులేకుంటె ఆ మేనక ఏషమేసే పొల్లకు ఏషం గట్టి, రామరావు ఏషమేసుకొని జీవుల కూకుండి తిరుగుడు. ఇది ఏందో? నాత్తైతె ఒక్కటి గుడుక సమర్థుయితలేదు. "ఏహై సుందరీ బాలిక మేనక" అని రామరావు ఆ పొల్లను ట్టేజెక్కిచ్చెటాల్లకు సిన్నోల్లు, పెద్దోల్లు లొట్టలుకొట్టింర్లాట. ఢిల్లినుంచచ్చిన ఎతిరేక పార్టి పెద్దలు కండ్లు తెరుసుకొని మాసింర్లాట. రామరావుకైతే పెద్దపనుగద సేసినట్టు అనాడు ఒక ఉశారుకాదట. నేలకు జానెడెత్తుమీద గాలిల నడిసినట్టు మునిగాళ్లమీద నడిసిండాట. హిందిల మాట్లాడిండాట. నరే రామరావుకంటె ఎన్నిసార్ల ఎందరు దొబ్బులుపెట్టినా అయినె కత అయినెదే. కని గీ లీడర్లకు ఏమచ్చె. అళ్ల పతార ఏంది? అళ్లు జేసిన పనేంది? రామరావు ఎంత? అయినె పతారె ఎంత? గాయినె ఏషం గురించి అడ్డసుంకర్లోల్ల లెక్క కావలి కాసుడేంది? గిళ్లు ఇగ దేశాన్ని ఏలుతరంటె ఎవలకన్న నమ్ముకమనిపిస్తందో? లేదో? గని నాత్తైతె అరికీస్ నమ్ముబుర్దె తలేదు. ఈళ్లకత ఇట్లుండంగ ఆర్నెల్ల కిందినుంచి 'ఇశ్వామిత్ర' 'ఇశ్వామిత్ర' అని అచ్చుకొట్టిందే కొట్టిన అక్కార్లు, ఇంగ ఈ సినిమ రొండు షాట్లు కొట్టిన్నాడయితె కండ్లు సెదిరిపొయ్యే రంగుల్ల మేనక, ఇశ్వామిత్రం బొమ్మలు చెపొంచింర్లు. అళ్లు ఇయ్యాల్ల రేపు రూపాయినరకొక్క పేపరమ్ముకుంటె మాబాగానే సేత్తంర్లు. గిళ్లన్న గిదేంది? ముక్యమంతిరి గిట్ల సేసుడేంది అని ఇలవరిసెపెట్టి రాస్తరనుకుంటె ఆళ్లూ డబ్బగొట్టిరి. ఇంగ ఎటుసూసినా ఏడేమానికల్ల అన్నట్టున్నది. కాపోతే ఏంది? ఇశ్వామిత్ర ఎవలను ఉద్దరిచ్చుటానికి తిస్తంర్లు. నాకోసమా? నీకోసమా? ఓట్లత్తన్నయ్‌గద. మెల్లంగ గిసీనిమ తీసి సీనిమతోటి ఓట్లను కొట్టెయ్యాలని రామరావు పీలాస్. ఎట్లా రామరావు తోటి సొత్తుకూడినం గదా. ఈవె సీనిమతోటి మనమూ గెలవచ్చు. గద్దెలెక్కి మజా ఉడాయించచ్చునని ఎతిరేకపార్టి లీడర్ల ఆశ గిదా? ప్రజలు బుద్ధితక్కువ అయి ఓట్లేస్తరంర్లుగని గిసొంటి ఏషాలకు నేనైతె ఓటేసుడు అటిడిసిపెట్టి ఇయ్యరమయ్యర సింపి పోగులుపెట్టత్త. ఎవలను జూసినా ఏం సొక్కం లేనందుకు అంతకంటె ఏం జేసుడుమరి అరె! ప్రజలకు గిది జేత్తం, అది జేత్తం అని ఇన్నొద్దులు సెప్పడన్న ఉండేది. అదిలేదు. ఇదిలేదు. ఏందో ఇశ్వామిత్ర సినిమాట. తీసి ప్రజల మొఖాలమీద గొట్టి ఇంగ ఓట్లు సంపాంచుడంటె ఏమిటికచ్చినట్టు. ప్రజలను ఎడ్డోల్లను సేసుడుగదా. సిల్లర ఎవారం గదా. ఇజ్జె వున్నోడు గ్యానం వున్నోడు డబ్బుగలోని బాంచె కొడుకని అంటరు. కని దీన్ని మార్సి ఇజ్జెవున్నోడు, గ్యానం వున్నోడు అతికారం, డబ్బు రొండూ 'ఉన్నోని బాంచె కొడుకు' అని సేనంట. మానోడు అటుబొర్రి, ఇటుమర్రి లేసిండు. కండ్లు నులువుకొని వులుకూ, వులుకున నాదిక్కు సూసుకుంట "నాయనా నిద్ర పట్టలేదే?" అనడిగిండు"లేదుబిడ్డా. దాని సంగతి వక్కకు పెట్టు. నువ్వేందో? మేనక, మేనక అంటన్నవ్ బిడ్డ. మేనక అంటె ఏదన్న దయ్యమా? భూతమా? నిన్ను పూసిందా? ఏం సంగతి జెప్పవూ?" అనడిగిన. మానోడు పదారు పండ్లు బయటపెట్టి నవ్విండు. అవ్నోనవుతన్నవ్. నీ నవ్వు నట్టంగాను కదర నా ముద్దుల కొడుకా? అని మనుసుల అనుకున్నా. నాయినా నాకేం దెల్వది మేనకంటే ఇశ్వామిత్రుని ముంగట డాన్స్ జేస్తది ఆమె. నేను మొన్న సూసచ్చిన గద." అన్నాడు. "అట్టనా బిడ్డ. ఏమన్నదిర మేనక" అని అడిగిన్నా లేదో? మానోడు రోగమచ్చిన కోడిపిల్లతీర్గ ముప్పైమూడు వంకర్లు తిరుగట్టిండు. సగ్గుతోటి సితికిపోవట్టిండువాని ముఖంల నాకు మొన్న ఢిల్లి నుంచచ్చి మేనకను సూసిన పెద్దపెద్ద లీడర్లు కనవడ్డరు. ధు...ధు.... ఓకారమస్తంది.

అమ్మమ్మ వయసు స్త్రీపైనా!

ఆమె పేరు సీతాలు నాలుగిళ్లల్లో పాచిపని చేస్తుంది.

ఎండాకాలం కావటంతో ఉదయం నుండి పని చేసిన వళ్లు నిద్రకు సిద్ధం కావటంతో అలా ఆరుబయటే పడుకుంది. ప్రక్కగదిలో వున్న కాలేజీ కుర్రాడు ఆ ఆరుబయటే ఆమెమీద అత్యాచారం చేయబోయాడు!

ఆమె కేకలకు నలుగురు పోగయ్యారు. తలకొక తన్నుతగిలించారు.

ఆమె వయసు 48- ఆ యువకుడు 19 ఏళ్లవాడు. తల్లిలాంటి స్త్రీమీదనా ఇలాంటి అఘాయిత్యం!?

ఇది వాస్తవం ఈ విషయం తలచుకుంటే ఈనాటి యువతమీద ఎంత జాగుప్స కలుగుతుంది?

ప్రభుత్వము, రాజకీయ పార్టీలే గూండాయిజాన్ని సంఘ వ్యతిరేక ధోరణులను ప్రోత్సహించి కాపాడుతున్నప్పుడు యిలాంటి కలుపుమొక్కలను అనుకుని ఏం లాభం అని ఊరుకుందామా!?

చిన్నబాబు, నెల్లూరు.

చైనాలో అమానుషం!

బీజింగ్ స్క్వేర్‌లో మారణహోమం జలియన్‌వాలాబాగ్ దురంతం కన్నా అమానుషమైనది. ఇది చైనా పాలకులకు ప్రజాస్వామ్యం పైగల హేయభావాన్ని చెపుతుంది.

- టి.యస్.టి.గోపాల్, వడ్డాది, విశాఖజిల్లా.

కర్ణుడి ఔన్నత్యం

జనఘోష (జూన్ 16)లో ప్రచురించిన డా. పి. వి. రమణగారి 'కర్ణుడు నవ్విన నవ్వు' చాలా బాగుంది. కర్ణుడు అంటే చాలామందికి సదభిప్రాయం ఉండదు. నిజానికి మహాభారతంలో కర్ణుడిది ఒక ఉన్నతమైన పాత్ర. కృష్ణుడు లేకుండా అర్జునుడు ఏదీ చేయలేడు. కానీ కర్ణుడు ఆత్మాభిమానం కలవాడు. అన్నీ తాను స్వంతంగానే సిద్ధంయించుకొని చేస్తాడు. కర్ణుని పాత్రపై చాలా మంది పాఠకులకు సదభిప్రాయం కలిగేలా రమణగారు వ్రాసినందుకు వారికి నా కృతజ్ఞతలు.

మాడభీలత ఎ, కలిదిండి.

బాపట్లకు ఆర్.డి.ఓ కార్యాలయం కావాలి

ఈమధ్య రెవెన్యూ మంత్రి ప్రతి పది మండలాలకు ఒక ఆర్.డి.ఓ.ను నియమించుతామని చిత్తూరు జిల్లాలో ప్రకటన చేసినారు. బాపట్ల గుంటూరు జిల్లాకు చివరి మండలం, చివరి పట్టణం, సముద్ర తీర ప్రాంతం, విపత్తులు సంభవించినప్పుడు నిర్ణయాలు గైకొనుటకు మాత్రమేగాక విద్యా సంస్థల కూడలి, సమీపంగా (ఐ.ఎ.ఎఫ్) మిలటరీ విభాగం, స్వాతంత్ర్యానికి ముందు నుండి కూడా తాలూకా ముఖ్య పట్టణం. అన్ని విధాల ఆర్.డి.ఓ కార్యాలయం ఏర్పాటుకు అనువైనది. ప్రజా అవసరాల దృష్ట్యా ఇక్కడ ఆర్.డి.ఓ కార్యాలయం వెలకొల్పాలి. రాజకీయంగా మాత్రం వ్యతిరేక నిర్ణయాలు తీసికొనరాదు.

పి. శుభ సంగీత్, 32వ వార్డు, బాపట్ల.

యాక్టింగ్ సి యస్యమ్

ముఖ్యమంత్రి సినిమాలలో నటిస్తూ వుంటే ఆయన యాక్టింగ్ సి.యస్!! అప్పుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు మరొకరు నిర్వహిస్తూఉంటే ఆయనకూడా 'యాక్టింగ్' సి.యమ్మే!! ఆ పనీ ఈ పనీ కూడా ఒకటే చేస్తూవుంటే- డబుల్‌రోల్ యాక్టింగ్ సి.యమ్?!!

-తాజీ ప్రసాద్, టి.నగర్,

శ్రీ విశ్వేశ్వరస్వామివారి దేవస్థానము-
కంచవూడి అగ్రహారం, గుడివాడ మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు అర్హతకలిగిన కాంట్రాక్టర్ల వద్ద నుండి సీలు వేసిన టెండర్లు కోరిబడుచున్నవి.

వ. నెం.	పని వివరం	అంచనా మొత్తం రూ.	ధరావతు రూ.	పని పూర్తిచేయు కాలం
1.	శ్రీ విశ్వేశ్వరస్వామివారి దేవాలయం ప్లాస్టరింగు మరియు మూడు అంతస్తుల గోపుర నిర్మాణం	44,000/-	2200/-	2నెలలు
2.	శ్రీ అమ్మవారి దేవాలయ నిర్మాణం	37,000/-	1850/-	,,
3.	శ్రీ గణపతి దేవాలయ నిర్మాణం	30,000/-	1500/-	,,
4.	ముఖమండప నిర్మాణం	19,000/-	950/-	,,

టెండరుఫారములు విక్రయించుటకు ఆఖరు తేదీ. 20-7-1989సా 5గం. వరకు టెండరు ఫారములు స్వీకరించు తేదీ. 25-7-1989 సా॥ 4గం. వరకు టెండర్లు తెరచు సమయం. 25-7-1989 సా. 5గం. వరకు మిగిలిన విషయములు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానం (గుడివాడ) కార్యాలయం పనిచేయు సమయంలో తెలుసుకొనవచ్చును.
తేది. 23.6.1989 (సం.) పెండ్యాల రామం
కార్యనిర్వహణాధికారి

స్థిరాస్తి విక్రయ వేలంపాట షరతులు

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, సిద్ధాంతం గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా నాగేశ్వరస్వామి మరియు శ్రీ సంతాన వేణుగోపాలస్వామివార్ల సంపూర్ణ హక్కు, యుక్తములలో గల సిద్ధాంతం గ్రామములోని ఈ దిగువ షెడ్యూలు దాఖలా మాగాణి భూమిని 12 ప్లాట్లుగా వున్నది వున్నట్లుగా వున్న స్థితిలో టెండరు కమ్ బహిరంగ వేలం పద్ధతిని విక్రయించుటకుగాను తేది. 9-7-1989వతేదీసాయంత్రం గం.3.00లకు సదరు డిపార్టుమెంటు అధికార్ల సమక్షములో బహిరంగ వేలము సదరు దేవాలయము వద్ద జరుపబడును. పాటదారులు గమనించవలసిన షరతులు:

షెడ్యూలు

ప్లాట్ నెం.	రిసర్వే నెంబరు	మొత్తం విస్తీర్ణం విస్తీర్ణం మాగాణి	భూమి	హద్దులు
1.	31/1	5--01	2-17	తూ. ఉ. డొంక, ప. పంటకాలువ, ద.ఈ నెంబరు తాలూకు భూమి.
2.	31/1	5-01	1-80	తూ. డొంక, ప. పంటకాలువ, ద.ఉ.ఈ నెంబరు తాలూకు భూమి.
3.	31/1	5-01	1-04	తూ.ద. డొంక,ప. పంటకాలువ, ఉ.ఈ నెంబరు తాలూకు భూమి.
4.	38/1	4-56	1-77	తూ. అడుసుమిల్లి రామచంద్రరావు, ప.ద. మూలపల్లి రోడ్డు, ఉ. ఈ నెంబరు తాలూకు భూమి.
5.	38/1	4-56	1-64	తూ. దేవరపల్లి వెంకటేశ్వరరావు, ప. మూలపల్లి రోడ్డు, ద.ఉ. ఈ నెంబరు తాలూకు భూమి.
6.	38/1	4-56	1-15	తూ. దేవరపల్లి శ్రీరాములు వగైరా ప. మూలపల్లి రోడ్డు, ద. ఈ నెంబరు తాలూకు భూమి, ఉ. శేరీదింటకుర్రు రోడ్డు.
7.	69/2	3-20	1-25	తూ. ఈ నెంబరు తాలూకు భూమి, ప. పల్లకీ మోయువారి భూమి, ద. అడుసుమిల్లి చౌదరయ్యగారి భూమి, ఉ. పంటకాల్వ.
8.	69/2	3-20	1-95	తు. పంటబోదె, ప. యీ నెంబరు తాలూకు భూమి, ద. అడుసుమిల్లి చౌదరయ్యగారి భూమి, ఉ. పంటకాల్వ.
9.	71	3-95	0-83	తూ. అడుసుమిల్లి సుబ్బారావుగారి భూమి, ప. ఈ నెంబరు తాలూకు భూమి, ద. పంటకాలువ, ఉ. అడుసుమిల్లి సుబ్బారావుగారి భూమి.
10.	71	3-95	0-64	తూ. ఉ. ఈ నెంబరు తాలూకు భూమి, ప. అడుసుమిల్లి వైదేహమ్మగారి భూమి, ద. పంటకాలువ.
11.	71	3-95	1-81	తూ. అడుసుమిల్లి సుబ్బారావుగారు, ప.ద. ఈ నెంబరు తాలూకు భూమి, ఉ. అడుసుమిల్లి చౌదరయ్యగారి భూమి.
12.	71	3-95	0-67	తూ. ఈ నెంబరు తాలూకు భూమి, ప. పంటకాలువ, ద. అడుసుమిల్లి వైదేహమ్మగారి భూమి, ఉ. పల్లకీ మోయువారి భూమి.

మొత్తం: యు. 16-72 ట్లు

2. ఈ వేలముపాట హిందూ మత దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉప కమీషనరు, కాకినాడ వారి సమక్షములో జరుగును.
3. వేలం పాటలో పాల్గొనదలచినవారు ఈ పాటకు ముందుగా రు. 15,000/-లు ధరావత్తు చెల్లించి పాల్గొను నిర్లయము. మరియు వారు రు. 50,000/-లు అక్షరాలా యాబదివేల రూపాయలు విలువ చేయు స్థిరాస్తిని తెలుపు యమ్.ఆర్.ఓ.గారిచే యివ్వబడిన సాల్వెన్సీసర్టిఫికేట్ తప్పనిసరిగా దాఖలు చేయవలెను.
4. పాటలో పాల్గొనదలచిన వారు టెండర్లు ది. 9-7-89 ఉదయం గం. 10-00ల లోపల ధర్మకర్తగారికి చేరులాగున పంపాలి. తరువాత పంపిన టెండర్లు పరిశీలించబడవు. టెండరుదారు డిపాజిట్టు సొమ్ము ధర్మకర్తగారికి చెల్లించి రశీదు తీసుకొనవలెను. సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. పాట ముగిసిన పిదప టెండర్లు తెరువబడును. టెండరులో ఉదహరించిన రేటు ఎక్కువయున్న యెడల టెండరుదారు పేరునయున్నూ, బహిరంగ వేలముపాటలో హెచ్చుదారుని పాట ఎక్కువయున్న యెడల వారి పేర్లునయున్నూ, అనగా టెండరు రేటుగాని, హెచ్చు పాటదారుని పాట మొత్తముగాని ఏది ఎక్కువ అయితే ఆ మొత్తమునకు పాట ఖాయపరచబడును.
5. పాట ఆఖరున హెచ్చు పాటదారు ధరావత్తు తప్ప మిగిలిన పాటదారుల ధరావత్తు వాపసు యివ్వబడును.
6. ఈ వేలంపాట దేవాదాయ, ధర్మాదాయ కమీషనరు, హైదరాబాద్ వారి ఆమోదపుటుత్తర్వులతో లోబడి జరుపబడును.
7. పాట అయిన తక్షణము హెచ్చు పాటదారు తమ పాట మొత్తములో మొదట చెల్లించిన ధరావత్తులో సహ 1/3 వంతు సొమ్ము చెల్లించే నిర్లయము. ఆ విధముగా చెల్లించనియెడల పాట మొదటే కట్టబడిన ధరావత్తును అవరోధముగా దేవాలయము అక్కౌంటుకు జమకట్టుకొనుటయేగాక తిరిగి పెట్టబడిన వేలములోవచ్చిన నష్టము మొదటి హెచ్చు పాటదారుని వద్ద నుండి రాబట్టుకొనబడు నిర్లయము.
8. హైదరాబాద్, దేవాదాయ, ధర్మాదాయ కమీషనరుగారి ఆమోదపుటుత్తర్వులు వచ్చిన 30 దినములలో మిగిలిన 2/3 వంతు పాట సొమ్మును పూర్తిగా చెల్లించి తన స్వంత ఖర్చులతో రిజిష్టరు చేయించుకొనవలయును. ఆ విధముగా చెల్లించని యెడల పాటదారు కట్టిన 1/3వ వంతు పాట సొమ్మును అపరాధము క్రింద దేవస్థానము అక్కౌంటుకు జమకట్టుకొనుటయేగాక తిరిగి పెట్టబడిన వేలములోనష్టము వచ్చిన సదరు నష్టమును హెచ్చు పాటదారు వద్ద నుండి రాబట్టుకొనబడే నిర్లయము.
9. పాటదారులు పాటలో పాల్గొనే ముందు సదరు స్థిరాస్తి పరిమితిని సరిహద్దులను సరిచూచుకొని పాటలో పాల్గొనవలెను. పాట కొట్టివేయబడిన అనంతరము పై విషయములో ఎట్టి తగాదాలు చేసినూ దేవస్థానమువారికి సంబంధము లేదు.
10. మైనరుకాని, యిన్‌సాల్వెంట్సుకాని ఈ పాటలో పాల్గొనరాదు.

షరా: కావలసిన యితర వివరములకు ది. 7-7-1989వ తేదీలోగా ధర్మకర్తగారిని సంప్రదించగలరు. ఫోను నంబరు. 2250, 2705.

(సం.) శశికళా-ఏ. సూర్యనారాయణ
ధర్మకర్త

కర్షక పరిషత్ వాయిదా తె.దే. పార్టీకి నష్టం

నిడదవోలు, జూన్ 24 నవవార్త): విఘ్నేశ్వరుని పెళ్ళికి చేయి విఘ్నాలు అని సామెత అట్లే కర్షక పరిషత్ యే ఆశుభ ముహూర్తాన ప్రారంభమైనదో కాని అన్నీ విఘ్నాలే కలుగుతున్నాయి యెంతో ఆర్భాటంగా ప్రారంభించి కొన్ని మంత్రుల శాఖలను కూడా దాని కనుసంధించి శ్రీ నారా చంద్రబాబు నాయుడును అధ్యక్షులుగా నియమించి న్యాయస్థానం మెట్టికాయలతో తం బొప్పికట్టి అప్పటి కది వాయిదా పడింది. అయినా పాలకులు తమ ఆతృతతో కర్షక పరిషత్‌పై మమకారమో, లేక అధ్యక్ష అభ్యర్థి పునరావాసం కల్పించే తొందరలోనో న్యాయస్థానం పెట్టిన అభ్యంతరాలను నిర్లక్ష్యం చేసి తిర్గి శ్రీబాబును అధ్యక్షునిగా నియమించి. అదే పద్ధతిలో న్యాయస్థానం వల్ల. చెంపదెబ్బ, గోడదెబ్బ తినడం. నాటి నుండి దానిని క్రమ బద్ధం చేయుటకు శ్రీ బాబుకు పునరావాసం కల్పించుటకు కృషి కొనసాగుతోంది.

అందలి భాగంగా కర్షక పరిషత్‌లకు మండల పరిధిలో సభ్యులను చేర్పించుట ప్రారంభమైంది అయినా రైతులలో ఆశించిన స్పందన కనుపడనందున రాజకీయం చేసి, అధికార పార్టీ రంగంలోకి దిగి రైతులను చేర్పించుట జరిగింది. అందులో కూడా అనేక అవకతవకలు జరిగినట్లు గుసగుసలు వినపడ్డాయి.

అయినా అధికార ప్రధానోద్దేశ్యంగా జరుగుచున్నందున విమర్శలు పరిగణించలేదు. ఫలితంగా తిరిగి న్యాయస్థానంకు వెళ్లడం ఫలితాలు ప్రకటించరాదని న్యాయస్థానం ఆంక్ష విధించడం. మూడవ విఘ్నం

యీ సేపథ్యంలో అధికార పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బహిర్గతం అయ్యాయి ప్రతి మండలలోనూ టి.డి.పి అభ్యర్థులు వారిలో వారు పోటీ పడడం, అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా నామినేషన్లు వెయ్యడం. పార్టీలో క్రమశిక్షణ క్షీణించినా యీపరిస్థితి అధిష్టాన వర్గానికి ఆందోళన కల్గించింది ఇలాటి స్థితిలో యెన్నికలు జరిగితే 30 శాతం స్థానాలు కూడా అధికార పార్టీకి దక్కవేమోఅని అధిష్టాన వరగం భావించి న్యాయస్థానం వుత్తర్వు సాకుతో యెన్నికలనే వాయిదా కేసినట్లు చెప్పుకొనుచున్నారు.

ప్రభుత్వం చేస్తోన్న తొందర పాటు నిర్లయాలవల్ల పార్టీలోనే కాక. సామాన్యులలో కూడా అసంతృప్తి ప్రజ్వరిల్లుతోంది యిప్పటికే అభ్యర్థులు యెన్నికల రంగంలో దూకి అనేక విధాలైన ఖర్చులు పెట్టవలసి వచ్చింది. ఒక్క కలంపోటుతో ఆ ఖర్చులన్నీ వృధా అయ్యాయని. పెద్ద మొత్తాలు గంగార్పణ మైనాయని దీనికెవరు సమాధానం చెప్పుతారని నష్టపోయిన అభ్యర్థులు ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు.

యిక ముందు ప్రభుత్వం యెన్నికలు ప్రకటించినా పైసా ఖర్చు పెట్టకూడదని, అధికార పీఠితులు శ్మశాన వైరాగ్యం ప్రకటిస్తున్నారు.

యేమైనా యీ యెన్నికల వాయిదా తెలుగు దేశం పార్టీకి తీరని నష్టం అని, అది సంక్షోభానికి నాంది అని వూహాగానాలు వినిపిస్తున్నాయి.

బలహీనవర్గాలకు ఆర్థిక సహాయం

ఏలూరు, జూన్ 24: పెదపాడు మండలంలో బలహీన వర్గాల సంక్షేమకోసం గత ఆర్థిక సంవత్సరం వివిధ పథకాలకు రూ. 25 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశామని పెదపాడు మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులు శ్రీ మరడా రంగారావు తెలిపారు.

మండల కార్యాలయం సమావేశం హాలులో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా వున్నారు. ఈ సందర్భంగా ఆయన టైపు పథకం క్రింద శిక్షణ పూర్తిచేసిన 24 మంది మహిళలకు రూ. 36 వేల విలువైన కుట్టు మిషన్లను పంచిపెట్టారు.

షెడ్యూల్డు కులాలకు చెందిన 103 మందికి రూ. 10.50 లక్షలు, బలహీన వర్గాలకు చెందిన 205 మందికి గ్రామీణ అభివృద్ధి పథకం క్రింద రూ. 13.50 లక్షలు ఆర్థిక సహాయం, 50 మంది మహిళలకు లక్షరూపాయలు ఆర్థిక సహాయాన్ని గత ఏడాది అందజేశామని శ్రీ రంగారావు వివరించారు.

ఈ ఆర్థిక సంవత్సరం షెడ్యూల్డు కులాలకు చెందిన 130 మందికి ఆరులక్షల ఆర్థిక సహాయాన్ని గ్రామీణాభివృద్ధి పథకం క్రింద 205 మందికి 14 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసేందుకు కార్యాచరణ పథకం తయారు చేసి అమలు చేస్తున్నట్లు మండలాధ్యక్షుడు శ్రీ రంగారావు తెలిపారు.

సభాధ్యక్షుడు మండల అభివృద్ధి అధికారి శ్రీ యం. అప్పారావు మాట్లాడుతూ సుమారు 1500 మంది విద్యార్థినీ విద్యార్థులకు రూ. 90 వేలు ఉపకార వేతనాలుగా యిచ్చామని చెప్పారు.

మహిళా సంక్షేమ విస్తరణ అధికారి శ్రీమతి వి. హేమలత మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం టైపు పథకంక్రింద 24 మంది మహిళలకు కుట్టుపనిలో శిక్షణయిచ్చి వారి ఉపాధికి మిషన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గ్రామీణాభివృద్ధి సంస్థ రూ. 12 వేలు సబ్సిడీగా, మహిళా ఆర్థిక సహకారసంస్థ రూ. 7,200 మార్జిన్ మనీగాను, బ్యాంకులు 16,800 రూ.లు రుణంగా అందజేశాయని ఆమె అన్నారు. ఇంతేగాక గత నెలలో 8 మంది మహిళలకు 40 వేల విలువైన పాడిగేదెలు, యిద్దరు మహిళలకు వ్యాపారాభివృద్ధికి సహాయం అందించినట్లు శ్రీమతి హేమలత చెప్పారు.(వి)

ఏలూరు, జూన్ 24: పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 30వ తేదీన సాయంత్రం జరుగుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ యర్రా నారాయణస్వామి వెల్లడించారు.

నారుమళ్ళు బాగున్నాయి

పెరవలి, జూన్ 24 (నవవార్త) : డెల్టా ప్రాంతంలో నూటికి నూరు శాతం నారుమడులు పూర్తి అయ్యాయని కొవ్వూరు డివిజన్ వ్యవసాయాధికారి శ్రీ ఎ.గాంధీమోహన్ దాస్ పెరవలిలో మా విలేఖరికి తెలిపారు. డెల్టా ప్రాంతంలో వేసిన నారుమళ్లు అన్ని ప్రాంతాలలోను బాగున్నాయని. ఎటువంటి పీడపీడలు లేవని ఆయన అన్నారు. డెల్టా ప్రాంతంలో రైతులకు సొసైటీల ద్వారా విత్తనాలు సరఫరా చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

పెరవలి మండలంలో గ్రామ రక్షిత కమిటీలు

పెరవలి, జూన్ 24 (నవవార్త) : పెరవలి మండలంలోని గ్రామరక్షణ కమిటీలకు 17 గ్రామాలనుండి 140 మంది వ్యక్తులను ఎంపిక చేసినట్లు పెరవలి మండల రెవిన్యూ అధికారి శ్రీ డి.వెంకట రెడ్డి తెలిపాడు ఈ ఎంపిక చేసిన జాబితాలను జిల్లా ఉన్నతాధికారులకు పంపతారు

అక్కడ గ్రామానికి పదిమందిని ఎంచి వారిలో అయిదుగురు వ్యక్తులను గ్రామ రక్షణకమిటీగా ఏర్పరుస్తారు

రైతులకు రూ.49 లక్షల రుణాలు

చగల్లు, జూన్ 24 : (నవవార్త): చగల్లు మండలం గ్రామమైన పోనగల్లు విశాల సహకార పరపతి సంఘం ఈ సార్వా పంట కాలంలో రైతులకు 49 లక్షలు రుణంగా ఇవ్వనున్నట్లు అధ్యక్షులు శ్రీ నమోన్నారాయణ చెప్పారు.

యిటీవల 42 మంది లబ్ధిదారులకు 2 లక్షలు విలువచేసే గేదెలు, సైకిళ్ళు, బండ్లు, ఎద్దులు ఇచ్చినట్లు వాటికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 63 వేలు సబ్సిడీ ఇచ్చిందని చెప్పారు.

మూడు మండలాలకురోజ్‌గార్ నిధులు

పెరవలి, జూన్ 24 :(నవవార్త): జవహర్ రోజ్‌గార్ యోజన పథకం క్రింద పెరవలి మండలంలోని గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన రోజ్‌గార్ నిధుల వివరాలను డి.ఆర్.డి ప్రాజెక్టు డైరక్టర్ శ్రీ. జి. సీతారావు ఇటీవల పెరవలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్పంచ్‌ల అవగాహన సమావేశంలో తెలిపారు.

కావవరం పంచాయతీకు 41.392 మంజూరు కాగా మొదటి విడతగా 15.170 విడుదల చేసారు. "పీపర్రు" పంచాయితీకు 41.662 మంజూరుకాగా 15.268 విడుదల చేసారు. "కానూరు" గ్రామనికి 74.821 మంజూరు కాగా 27.419 విడుదల చేసారు. "కానూరు అగ్రహారం" గ్రామానికి 30.963 మంజూరు కాగా 11.347 విడుదల చేసారు. "కొత్తపల్లి అంగ్రహారంకు 15.370 మంజూరు కాగా 5.633 విడుదల చేశారు. "ముక్కామల" గ్రామానికి 63.730 మంజూరు కాగా 23.355 విడుదల చేసారు. పిట్టలవేమ వరం గ్రామానికి 41.284 మంజూరు కాగా 15.179 విడుదల చేశారు. ఖండవల్లి గ్రామానికి 1.40.523 మంజూరు కాగా మొదట విడతగా 51.497 విడదల చేసారు. "కంకిపాడు" గ్రామనికి 13.985 మంజూరు కాగా 5.125 విడుదల చేసారు. "అన్నవరప్పాడు" గ్రామానికి 27.075 మంజూరుకాగా 9.992 విడుదల చేశారు. "మల్లేశ్వరం" 48.934 మంజూరు కాగా 17.933 విడుదల చేశారు. "కాకరపర్రు" గ్రామానికి 77.128 మంజూరు కాగా మొదటి విడతగా 28.265 విడుదల చేశారు. "నల్లాకులవారి పాలెం" గ్రామనికి 15.565 మంజూరు కాగా 5.760 విడుదల చేశారు. "అజ్జరం" గ్రామనికి 42.543 మంజూరు కాగా 15.593 మొదటి విడతగా విడుదల చేసారు. పెరవలి గ్రామనికి 15.760 విడుదల చేసినట్లు "ఉసులుమర్రు" గ్రామానికి మొదటి విడతగా 12.823, 'నడుపల్లె' గ్రామానికి మొదటి విడతగా 14.899 విడుదల చేశారు. మొత్తం మండలానికి 7.93.699 మంజూరు కాగా మొదటి విడతగా 2.90.840 విడుదల చేశారు. మొత్తం మండలానికి 48 టన్నుల బియ్యం, 48 టన్నుల గోధుమలు మంజూరు కాగా మొదటి విడతగా 24 టన్నుల బియ్యం, 24 టన్నుల గోధుమలు విడుదల అయినట్లు శ్రీ సీతారామరావు తెలిపారు.

ఉండ్రాజవరం మండలం

ఉండ్రాజవరం మండలంలోని 'పాంగి' గ్రామ పంచాయితీకి జవహర్ రోజ్‌గార్ పథకం క్రింద 24.580 రూపాయలు మంజూరు కాగా మొదటి విడతగా 9.010 ఎడుదల చేసారు ఉండ్రాజవరం గ్రామానికి 1.42.481 రూపాయలు మంజూరు కాగా మొదటి విడతగా 52.215 రూపాయలు విడుదల చేసారు. "వివటం" గ్రామానికి 37.718 మంజూరు కాగా 13.822 విడుదల చేసారు. 'సత్యవాడ' గ్రామానికి 36.977 మంజూరు కాగా 13.551 రూపాయలు విడుదల చేశారు. "వడ్లూరు" గ్రామానికి 52.522 మంజూరు కాగా 19.352 విడుదల చేసారు. "తాడిపర్రు" గ్రామానికి 59.199 మంజూరు కాగా 25.691 విడుదల చేసినట్లు, "లేవివెన్ను' గ్రామానికి 30.544 మంజూరు కాగా మొదటి విడతగా 11.193 విడుదల చేశారు. మొత్తం ఉండ్రాజవరం మండలానికి రమారమి 7.60.000 లు మంజూరు కాగా మొదటివిడతగా 2.77.000 రూపాయలు మంజూరు అయినట్లు వీటిలో 23 టన్నులు గోధుమలు 23 టన్నులు బియ్యం ఇస్తామని శ్రీ సీతారామరావు తెలిపారు. మొత్తం 46 టన్నుల బియ్యం విడుదల కావల్సిండగా 23 టన్నులు బియ్యం విడుదల అయ్యాయని అలాగే 46 టన్నులు గోధుమ విడుదల కావల్సి ఉండగా 23 టన్నులు గోధుమలు విడుదల అయ్యాయి.

తణుకు (రూరల్) మండలం

తణుకు రూరల్ మండలానికి రోజ్‌గార్ పథకం క్రింద "కొమరవరం" పంచాయతీకి 38.987 రావల్సి ఉండగా ప్రస్తుతం 14.000 రూపాయలను విడుదల చేసినట్లు "పైడిపర్రు" గ్రామ పంచాయితీకి 57.759 రావల్సి ఉండగా 21.167 రూపాయలు విడుదల చేసినట్లు "మండపాక" గ్రామ పంచాయితీకి 1.25.307 మంజూరు కాగా 48.907 విడుదల చేసినట్లు "తేతలి" గ్రామానికి 70.905 మంజూరు కాగా 25.594 విడుదల చేసారు. "దువ్వ" పంచాయితీకి 1.53.529 మంజూరు కాగా 56.264 విడుదల చేసారు. 'కోనాల' గ్రామానికి 30.809 మంజూరు కాగా 11.291 విడుదల చేశారు. "ముద్దాపురం" పంచాయితీకి 34.921 మంజూరు కాగా 12.797 విడుదల చేసినట్లు "వీరభద్రపురం"కు 24.279 మంజూరు కాగా 8.897 విడుదల చేసినట్లు, "యర్రాయి చెర్వు"కు 13.985 మంజూరు కాగా 5.128 విడుదల చేశారు. మొత్తం తణుకు రూరల్ మండలానికి 7.92.142 మంజూరు కాగా మొదటి విడతగా 2.90.191 రూపాయలు విడుదల చేయటం జరిగిందని శ్రీ సీతారామరావు అన్నారు.

'విశ్వామిత్ర' ప్రారంభ పూజకు వేద పండితులు ?

తిరుపతి, జూన్ 24 (నవవార్త) : ఒకనాటి నటుడు, నేటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు, తిరిగి నటిస్తూ సమర్పిస్తున్న 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' చిత్ర నిర్మాణ ప్రారంభోత్సవ పూజకు తిరుమల తిరుపతి దేవస్థానం పండితుల్ని తీసుకువెళ్లినట్లువిశ్వసనీయంగాతెలిసింది

కలియుగ దైవంగా కొనియాడబడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేద పురాణం చదివే పండితులను తీసుకుని పోయి విశ్వామిత్ర షూటింగ్ ప్రారంభం అయ్యేవరకు వారి వద్ద ఉంచుకున్నారు. షూటింగ్ ప్రారంభోత్సవ పూజ పూర్తి అయ్యేవరకు పండితుల్ని తిరుమల ఆలయంకు పంపిచలేదు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల ద్వారా విశ్వసనీయంగా ఈ విషయం తెలిసింది.

ఆదాయం అద్భుతం

ఈనెల 17న తిరుమల వెంకటేశ్వర స్వామి వారికి రు 13.91 లక్షలకు పైగా ఆదాయం లభించింది. 18న 16.26 లక్షల 686 రూపాయలు, 19న 14.05 లక్షల436రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు చెప్పారు.

పద్మావతి విశ్వవిద్యాలయం కంప్యూటర్ కోర్సు ఫలితాలు

తిరుపతి, జూన్ 24 (నవవార్త) : పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గత జనవరి నెలలో నిర్వహించిన కంప్యూటర్ అప్లికేషన్స్ (2వ సెమిస్టు) పరీక్షా ఫలితాలను ఈ దిగువ ఇస్తున్నాం.

డిస్టింక్షన్ : 2, 10, 11, 12, 17.

ప్రథమశ్రేణి : 1, 3, 4, 5, 7, 8, 9, 16, 18, 20 21.

ద్వితియశ్రేణి : 14, 19.

2వ సెమిస్టులో మాత్రమే ఉత్తీర్ణులైన వారు: 15.

64 గృహాలు దగ్ధం

నెల్లూరు, జూన్ 24 : (నవవార్త): నెల్లూరుజిల్లాలోని ఉదయగిరి మండలంలోగల బిజ్జంపల్లి గ్రామంలో 21 న సంభవించిన అగ్నిప్రమాదంలో 64 ఇళ్లు దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్టు సర్క్యూట్ ఇందుకు కారణంగా తెలియవస్తోంది. దాదాపు రు. 3 లక్షల మేరకు ఆస్తి నష్టం వాటిల్లింది. అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులకు రు. 1500 ల చొప్పున జీవితభీమా పథకం క్రింద ఆర్థిక సహాయం అందించే ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు తెలిపారు. అలాగే బాధితులకు బియ్యంకూడా సరఫరా చేసామని ఆయన చెప్పారు.

వైద్యాధికారి ఘెరావ్

పొదిలి, జూన్ 24 (నవవార్త) : గతనెల 12 వ తేదీన పొదిలి ప్రభుత్వ ఆస్పత్రిలో యస్.కె. మదార్‌బీ మరణించిన సంగతి పాఠకులకు విదితమే. కాన్పుకోసం చేర్పించిన తన భార్య ఆస్పత్రి డాక్టరు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరివలననే మరణించిందని మదార్‌బీ భర్త యస్.కె. మహబూబ్‌బాష జిల్లా కలెక్టరు, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తూ తన భార్య మరణానికి కారకులైనవారిని వెంటనే బదిలీచేసి, న్యాయవిచారణ జరిపించాలని కోరారు.

జిల్లాకలెక్టరు ఉత్తర్వుల ప్రకారం శాఖాపరమైన విచారణ జరపడానికి పొదిలి పట్టణానికి డి.యం.హెచ్.యస్. డా. బి.వి రాఘవయ్య రాగా పొదిలి పట్టణ ఏ.ఐ.-యస్.యఫ్., ఏ.వై.యఫ్. కార్యకర్తలు శ్రీ రాఘవయ్యను ఘెరావ్‌చేసి వెనక్కు వెళ్లాలని, డి.యం.హెచ్.యస్. డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విచారణపట్ల తమకు నమ్మకములేదని, న్యాయవిచారణ జరిపించాలని, న్యాయవిచారణ జరిపేముందుగా ప్రభుత్వ ఆస్పత్రి డాక్టరును బదిలీచేయాలని వారు కోరారు. జిల్లా వైద్యాధికారి గతవారంలో డాక్టరు ఇచ్చిన విందుకు హాజరైనందున వైద్యాధికారి పక్షపాతంతో వ్యవహరించే అవకాశాలున్నాయని మదార్‌బీ భర్త మహబూబ్‌బాష అన్నారు.

దోషులెవరైనా వదిలేదిలేదని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేశామని శ్రీ రాఘవయ్య తెలిపారు. తమ విచారణపై నమ్మకం లేకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చునని అన్నారు.

హత్యకేసులో ఇరువురి అరెస్టు

చీరాల, జూన్ 24 (నవవార్త): వర్చూరు మండలం బోడవాడ గ్రామంలో సిరిగిరి సుబ్బారావు హత్యకేసుకు సంబంధం ఉందనే ఆరోపణపై ముప్పళ్ళ అంజయ్య, ముప్పళ్ల రాఘవయ్యలను పోలీసులు అరెస్టు చేశారు. సుబ్బారావు నిద్రపోతుండగా హత్యకు గురైన విషయం పాఠకులకు తెలుసు.

హత్యకు గురైన సుబ్బారావు కుమారుడికి హత్యచేసినవారికి సంబంధించి ఒక వివాహిత యువతితో అక్రమ సంబంధం ఉందని చెప్పబడుతోంది.

ఆర్టీసీబస్సు ఢీకొని సైకిలిస్టు మృతి

ఇల్లెందు, జూన్ 24నవవార్త): ఒక సైకిలిస్టుకు ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో మృతి చెందాడు. ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఈనెల 20న రాత్రి 8.30 గంటల సమయంలో సైకిల్‌పై వెడుతున్న మస్తాన్ (53)ను ఢీకొంది. తలకు బలమైన గాయాలు తగిలిన మస్తాన్ మృతి చెందాడు. ఆర్.టి.సి బస్సు ఇల్లెందు నుండి ఖమ్మం వెడుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సు డ్రైవర్ శ్రీయకోబలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీతారామ్ టాకీస్ వెనుక మృతి చెందిన మస్తాన్ ఉండేవాడు. సి.ఐ శ్రీ వీరారెడ్డి కేసు నమోదు చేశారు. ప్రత్యక్షసాక్షులు లేనందున తప్పు ఎవరిదైనదీ తెలియడం లేదు. కేసు దర్యాప్తు జరుగుతోంది.

'దేశం'నుండి నరసాపురం సర్పంచ్ సస్పెన్షన్

నెల్లూరు, జూన్ 24 (నవవార్త): తెలుగుదేశం పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న నరసాపురం సర్పంచ్‌ని పార్టీ సస్పెండ్ చేసింది.

ఇందుకూరుపేట మండలంలోని నరసాపురం సర్పంచ్ శ్రీ యానాది నాయుడు పార్టీ క్రమశిక్షణను పాటించకుండా కాంగ్రెస్ పార్టీ వారితో లాలూచీపడి కర్షక పరిషత్ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసారన్న ఆరోపణలు నిజమని భావించడంతో తెలుగుదేశం పార్టీనుండి ఆయన్ను తొలగించినట్లు నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.

బావిలో మట్టివెళ్ళపడి ఇరువురి దుర్మరణం

గూడూరు, జూన్ 24 (నవవార్త) : సైదాపురంలోని తూర్పుపూండ్ల గ్రామంలో జరిగిన ఒక బావి ప్రమాదంలో ఇద్దరు మృతిచెందనా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఐదుమెట్ల బావిలో కార్మికులు పనిచేస్తుండగా పైనుంచి ఐదు టన్నుల మట్టివెళ్ల బావిలోపడగా రమణయ్య (20), సాయమ్మ (35) వారు మట్టిలో కూరుకొని అక్కడక్కడే చనిపోగా మిగతా ముగ్గురు తీవ్ర గాయాలతో గూడూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో ఒక వ్యక్తి పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

బూర్గంపహాడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భజన

బూర్గంపహాడ్, జూన్ 24 (నవవార్త): బూర్గంపహాడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీ భజన నర్సింహారావు నియమితులైనారు. బూర్గంపహాడ్ గ్రామానికి చెందిన యువకుడైన భజన నర్సింహారావును నియమించినట్లు ఖమ్మంజిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుధీర్ తెలిపారు.

సర్పంచ్‌లతో మంత్ర

పోలీసులు శుక్రవారం అరెస్టు చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి.సుధీర్ కుమార్. అరెస్టుకు నిరసనగా బస్సులపై రాళ్లు విసురుతున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు

సుధీర్ అరెస్టు : రత్నకుమారి ఖండన

విజయవాడ, జూన్ 24 : : ప్రధాని రాజీవ్ నిజామాబాద్ పర్యటన సందర్భంగా తప్పుడు ఆరోపణలు ఆపాదించి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సుధీర్‌కుమార్‌ను అరెస్టు చేయడాన్ని శ్రీమతి వంగవీటి రత్నకుమారి ఖండించారు. కాంగ్రెస్ నాయకులను సభా స్థలికి పోకుండా పోలీసు అధికార్లు చాలా దురుసుగా ప్రవర్తించారని అందుకు అనుమతి తెలిపిన సుధీర్‌పై అక్రమ కేసు బనాయించి, తెలుగుదేశం ప్రభుత్వం అరెస్టు చేయడం చాలా నీచమని ఆమె వ్యాఖ్యానించారు.

అక్కడ జరిగిన చిన్న సంఘటనలను కొండంతచేసి రాజకీయ లక్ష్య సాధించాలని చూడటం క్షమించరాని విషయమని, అంటూ తక్షణం ఆయనను విడుదల చేయాలని శ్రీమతి రత్నకుమారి కోరారు.

శాంతి సేవను దిగ్బంధిస్తాం: ప్రేమదాస హెచ్చరింపు

కొలంబో, జూన్ 24: శ్రీలంక నుంచి జూలై 29 నాటికి భారత శాంతి పరిరక్షక దళాలు వైదొలగాలన్న తన పిలుపును ఆదేశాధ్యక్షుడు శ్రీ రణసింఘే ప్రేమదాస శుక్రవారం పునరుద్ఘాటించారు. ఆ తేదీ నాటికి భారత దళాలు ఉప సంహరణ జరుగని పక్షంలో బార్కానుల(బేరక్స్)కే పరిమితం చేయబడుతుందని ఆయన హెచ్చరించారు.

"ఇది సేనా తంత్రానికి సంబంధించిన సమస్యే అయినట్లయితే ఎన్ని నాకలనైనావారు నిర్వహించవచ్చు, వారు ఆ తేదీ నాటికి వైదొలగాలి" అని శ్రీ ప్రేమదాస దక్షిణ శ్రీలంకలోని మహియాంగనాలో ఒక బహిరంగ ర్యాలలోమాట్లాడుతూ అన్నారు.

తన యునైటెడ్ నేషనల్ పార్టీ, ప్రతిపక్ష శ్రీలంకన్ ఫ్రీడం పార్టీలు రెండూ ఐ.పి.కె.ఎఫ్. ఉపసంహరణ సమస్య పైఖరి మీదనే ఎన్నికల్లో పోటీ చేసినందున ఐ.పి.కె. ఎఫ్.ఉపసంహరణకు అధ్యక్ష ఎన్నికల్లో 90 శాతంపైగా ఓటర్లు ఓటు చేశారని ఆయన అన్నారు. మా సమస్యలు పరిష్కరించుకొనడానికి మాకో అవకాశం ఇవ్వండి అని ఆయన ఆ సభలో అన్నారు.

ఉత్తర రాష్ట్ర తమిళ ప్రాంతాలలోనే గాక, సెంట్రల్, దక్షిణ శ్రీలంకలోని సింహళ ప్రాంతాలలో కూడా శాంతిని తెస్తానని ఆయన అన్నారు. సింహళంలో గంటసేపు ఇచ్చిన తన ఉపన్యాసంలో శ్రీ ప్రేమదాస

పదేపదే భారత-శ్రీలంక ఒప్పందాన్ని, ఐ.పి.కె.ఎఫ్. ఉపసంహరణకు తన విజ్ఞప్తి పై భారత ప్రభుత్వం తీసుకున్న పైఖరి, ప్రభుత్వం-ఎల్.టి.టి.ఇ. మధ్య చర్చలు, దేశంలో రవాణా సమ్మెల గురించి ఆయన పదేపదే ప్రస్తావించారు.

ఇదిలా ఉండగా శ్రీలంకలో సమ్మె చేస్తున్న రోడ్డు రవాణా ఉద్యోగులకు సంఘీభావంగా తపాలా, టెలికమ్యూనికేషన్ శాఖల ఉద్యోగులు శుక్రవారం పని నిలుపుదల చేశారు. రవాణా ఉద్యోగుల సమ్మె నేటికి 12వ రోజుకు చేరింది. కాగా సోమవారం నాటికి పనుల్లో చేరాలని, అలా కాని పక్షంలో ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ప్రభుత్వం గురువారం సమ్మె చేస్తున్న వారికి అల్టిమేటం ఇచ్చింది.

బాలరంజని
పాఠకులకు మనవి

న్యూస్‌ప్రింటు ధరను ప్రభుత్వం విపరీతంగా పెంచిన దృష్ట్యా పత్రికలపై అధిక భారం పడింది.

'బాలరంజని' విడిప్రతి వెలను జూలై 89 సంచిక నుండి రు. 3-50లకు పెంచుతున్నాము. ఈ మార్పును గమనించి, మాతో సహకరించవలసిందిగా పాఠకులకు, ఏజంట్లకు విజ్ఞప్తి చేస్తున్నాము.

బిజినెస్ మేనేజర్

LOANS FOR GOVT. EMPLOYEES

The L.L.C., which has financed **Rs. 49 LACS** as on 31-12-1988 to 297 persons. offers **LOANS** to Govt./Semi-Govt./Govt. Undertaking Employees in the age-group of 21 to 50 years, upto Rs. 25 000/- on interest @ 10% per annum, without **ANY GUARANTEE**. Repayment of the LOAN by cheques maximum in 24 Equated Monthly Instalments.

The prescribed individual loan application form alongwith terms and conditions can be obtained for Rs. 30/- (NON-REFUNDABLE) by CASH/ M.O./D.D.

LOKEPRIYA LEASING CO. PVT. LTD. (L.L.C)
407, JOLLY BHAVAN No. II, 7, NEW MARINE LINES
BOMBAY—400020.

దూరదర్శన్, రేడియో నోరునొక్కవద్దు

న్యూఢిల్లీ, జూన్ 24 : : జూలై 26వ ఆందోళన పద్ధతుల ద్వారా దూరదర్శన్, ఆకాశవాణిల నోరు నొక్కవద్దని ప్రతిపక్ష పార్టీల నాయకులకు సమాచారశాఖ మంత్రి శ్రీ హెచ్.కె.యల్. భగత్ నేడు విజ్ఞప్తి చేశారు.

దేశంలో ఎక్కడ కూడ బలప్రయోగం, పత్రికల ద్వారా ఉద్యోగులను విరోధించరాదని కార్యక్రమాలకు ఆటంకం కల్పించరాదని శ్రీ భగత్ అన్నారు.

దేశ సంక్షేమం, అభివృద్ధిలో అధికార ప్రచారయంత్రాంగం కీలకమైన, సున్నితమైన అంశమని ఆయనన్నారు. న్యాయమైన పిర్యాదులను పరిశీలించేందుకు తాను సిద్ధంగా వున్నానని చెప్పారు.

విశాఖపట్నం ఆకాశవాణి కేంద్రం వద్ద శ్రీ కె. కళా వెంకట్రావు (తె.దే.) శ్రీ బి.వి. రాఘవులు (సి.పి.ఎం.), శ్రీ బి. జనార్దనరావు, శ్రీ కె.వి. చలపతిరావు (జనతాదళ్), శ్రీ పి.వి. చలపతిరావు (బి.జె.పి.), విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

కడప ఆకాశవాణి కేంద్రంవద్ద శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు, (తె.దే) శ్రీ సి. రామచంద్రారెడ్డి (బి.జె.పి.), శ్రీ బి. నర్సింహం (సి.పి.ఎం.) శ్రీ ఎన్.పి. గంగిరెడ్డి, శ్రీ షాజిర్ అహమ్మద్ (జనతాదళ్), రాయలసీమకు చెందిన పార్టీల కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఈ కేంద్రాలవద్ద ఆయా జిల్లాలకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా ప్రజాపరిషత్తు అధ్యక్షులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు, జిల్లా మార్కెటింగ్ సంస్థల అధ్యక్షులు, జిల్లా తె.దే. పార్టీ అధ్యక్షులు ధర్నా కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ప్రతిపక్షాల ధర్నా కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 : ఆకాశవాణి, దూరదర్శన్ ప్రచార సాధనాలను కాంగ్రెస్ (ఇ) పార్టీ ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 26వ తేదీన ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాలముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలుగుదేశం, జనతాదళ్, సి.పి.ఎం. పార్టీలు నిర్ణయించాయని హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, కడప రేడియో కేంద్రాల వద్ద ఆరోజు ఉదయం 9 గంటలకు ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించి ఆకాశవాణి, దూరదర్శన్ ప్రసారాలను నిలిపివేస్తామని తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు తెలిపారు.

శుక్రవారం ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం వద్ద శ్రీ ఉపేంద్ర, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (తె.దే) శ్రీ బి. నరసింహారెడ్డి (సి.పి.ఎం.) శ్రీ పి. బాబుల్‌రెడ్డి, శ్రీ సి. నర్సిరెడ్డి, శ్రీ పి. రామబ్రహ్మం (జనతాదళ్) శ్రీ ఎ. నరేంద్ర, శ్రీ బద్దం బాల్‌రెడ్డి (బి.జె.పి.) రంగారెడ్డి జిల్లా, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం వద్ద శ్రీ పి. అశోకగజపతిరాజు, డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు (తె.దే.) శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి, శ్రీ ఎన్. నరసింహారెడ్డి, (జనతాదళ్), శ్రీ బండారు దత్తాత్రేయ (బి.జె.పి.) శ్రీ జి. రాగపాల్ (సి.పి.ఎం.) హైదరాబాద్, మెదక్, నల్గొండ జిల్లాలకు చెందిన కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

విజయవాడ ఆకాశవాణి కేంద్రం వద్ద శ్రీ పి. ఇంద్రారెడ్డి (తె.దే.) శ్రీ మోటూరి హనుమంతరావు (సి.పి.ఎం.), శ్రీ దేవినేని రాజారావు, శ్రీ యు.వి. నర్సిరాజు (జనతాదళ్) శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (బి.జె.పి.), కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లాల కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

హోమ్‌గార్డు విడుదల

(వేరెక్క)

విజయవాడ, జూన్ 24 : హోంగార్డు కొర్రపాటి దేవకస్తూరి పై ఒకటవ టౌను పోలీసులు 88 ఆగస్టు 2వ తేదీన ఆమె వద్ద నుండి రు. 14000 రూపాయలను , ఆమె రైల్వే పడమర బుక్కింగ్ ఆఫీసు వద్ద వుండగా, స్వాధీనపరచుకున్నట్లు ఆమెపై చోరీ నేరాన్ని నమోదు చేసారు. విడవ అదనపు ప్రత్యేక మేజిస్ట్రేటు శుక్రవారం ఆమె నిర్దోషి అని తీర్పు చెప్పారు.

పోలీసు వారి కథనం ప్రకారం కడియాల అన్నపూర్ణమ్మ 88 జూన్ 23వ తేదీన బంగారం కొమగోలు విమిత్తం తన వెంట రు. 14000 రూపాయలు తీసుకుని పాత బస్టీకి వెళ్తూవుండగా వినాయకుని గుడివద్ద ఆమెకు ప్రమాదం జరిగింది. అక్కడే డ్యూటీలో వున్న హోంగార్డు దేవకనతూరి అన్నపూరణమ్మను రిక్షాలో ఎక్కించుకొని ఒకటవ టౌను పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళినది. అక్కడ పోలీసు వారు కంప్లయింటుని రిజిష్టరు చేసుకొని ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఆమెను ప్రభుత్వ ఆస్పత్రిలో ఒ.పి.గా చికిత్సచేసి పంపివేశారు.

దర్శిలా 88 ఆగస్టు 2వ తేదీన హోంగార్డు దేవకస్తూరి సాయంత్రం 4 గంటల సమయంలో విజయవాడ రైల్వే పడమట బుక్కింగ్ ఆఫీసు వద్ద వుండగా ఆమె వద్ద నుండి ఒకటవ టౌన్ పోలీసు వారు రు. 14000లు స్వాధీన పరచుకొని ఆమెపై చోరీ నేరాన్ని నమోదు చేసారు. నేరం జరిగిన 40 రోజుల అనంతరం అన్నపూర్ణమ్మ బంధువు పునులూరు వెంకటేశ్వరరావు యిచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసారని ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చేయడానికి 40 రోజులు జాప్యం జరగడం అసంభవమని పోలీసులుపై కేసును అమాయకురాలైన హోంగార్డు పై అన్యాయంగా మోపారని డిఫెన్సు లాయర్ శ్రీ బి.వి. రవీంద్రబాబు చేసిన వాదనలను కోర్టువారు విశ్వసించి ఆమెను విడుదల చేసారు.

హెల్త్ యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

విజయవాడ, జూన్ 24 : ఆంధ్రప్రదేశ్ హెల్త్ సైన్స్ యూనివర్శిటీ నిర్వహించిన ప్రిటిచ్చి (యునాని వైద్యం) రెండవ సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నంబర్లు యీ దిగువ విస్తున్నాం.

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు : 21, 25, 26, 27, 28, 29, 33, 35, 36, 38, 39, 40, 42, 44, 45, 46, 52, 55, 59 మరియు 60.

కిమియత్ (రసాయన శాస్త్రం) లో ఉత్తీర్ణులు : 20, 23, 34, 50, 51, 58, 62, 63, 64, 65, 66 మరియు 67.

తబియత్ (భౌతిక శాస్త్రం) : 20, 22, 23, 24, 30, 32, 34, 37, 43, 47, 48, 49, 50, 51, 53, 54, 57, 58, 61, 62, 63, 64, 65, 66 మరియు 67.

హైవనియత్ (జంతుశాస్త్రం) : 23, 32, 34, 37, 47, 48, 50, 51, 54, 57, 58, 61, 62, 63, 64, 65, 66 మరియు 67.

నబటియత్ (వృక్షశాస్త్రం) : 30, 32, 34, 37, 43, 47, 48, 49, 51, 53, 54, 56, 57, 58, 61, 62, 63, 64, 65, 66 మరియు 67.

ఆరబ్బీలో ఉత్తీర్ణులు : 20, 22, 23, 24, 30 నుండి 32, 34, 37, 41, 43, 47 నుండి 51, 53, 54, 56 నుండి 58 వరకు.

మంతిక్-ఒ-ఫల్సఫా-ఒ-ఇల్మిల్ నాఫ్స్ : 20, 22, 23, 24, 32, 37, 48, 49, 50, 53, 54 మరియు 57.

మెడికల్ పి.జి. కోర్సుల ఎంట్రెన్స్ పరీక్షలు వాయిదా

హైదరాబాద్, జూన్ 24 : : రాష్ట్రంలో పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులకు జూన్ 25న జరగవలసిన కామన్ ఎంట్రెన్స్ పరీక్షలను నిలుపుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ నేడు ఉత్తర్వు చేసింది.

ఈ పరీక్షలను తర్వాత తాము తెలియచేసే తేదీలలో నిర్వహించేందుకు వీలుగా వాయిదా వేయాలని న్యాయమూర్తులు శ్రీ జీవన్‌రెడ్డి, శ్రీ ఉపేంద్రలాల్ వాంఛీలతో కూడిన డివిజన్ బెంచ్ తెలియజేసింది.

ఈ పరీక్షల నిర్వహణలో విపక్షత పాటిస్తున్నారని ఆరోపిస్తూ ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు 23 మంది దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా న్యాయమూర్తులు యీ ఉత్తర్వు చేశారు. పరీక్షలు వ్రాసేందుకు నిర్ణయించిన తేది ఫలితంగా కర్నూలు, తిరుపతిలలో 1983-84లో యం.బి.బి.యస్. చదివిన విద్యార్థులే అర్హులవుతారని పిటిషనర్లు పేర్కొన్నారు.

రేడియోలో ఉషశ్రీ ప్రసంగాలు

విజయవాడ, జూన్ 24 : జూలై 2 ఆదివారం మధ్యాహ్నం 12-05 గంటలకి "కృష్ణ కథాతరంగిణి" పై ఉషశ్రీ ప్రసంగం. ఈ కార్యక్రమాలు ప్రతి ఆదివారం అదే సమయంలో 13 వారాల పాటు ప్రసారం అవుతాయి.

సినిమాలపై స్లాబ్ రేటు 40 శాతం తగ్గించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 : చలనచిత్ర పరిశ్రమలో స్లాబ్ విధానం అమలు ఫలితంగా చిత్రనిర్మాణం 50 శాతం పడిపోయిందని, కనుక లోపాలు పరిశీలించి మార్పులు చేసేందుకు ఒక సమావేశం ఏర్పాటు చేయాలని చిత్రనిర్మాతల మండలి చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ కోనేరు రవీంద్రనాథ్ సూచించారు. స్లాబ్ రేటు 40 శాతానికి తగ్గించాలని కోరారు. పద్మాలయా స్టూడియోస్‌లో 22 సాయంత్రం జరిగిన పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ అయిదారు నెలలుగా చిత్ర నిర్మాణం తగ్గిపోతూవచ్చిందని ఇదివరకు వారానికి మూడు నాలుగు చిత్రాలువిడుదలౌతుండగా ఇప్పుడు ఒక్కటి మాత్రమే విడుదలౌతోందని, డబ్బింగు చిత్రాలు అధికమయ్యాయని తెలిపారు. కర్ణాటకలోపలే ప్రాంతీయ భాషా చిత్రాలకు 50 శాతం వినోదపుపన్ను మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఇక్కడ 33 మంది దరఖాస్తులు అలాగే ఇడివున్నాయని, అతి స్వల్ప కారణాలు చూపి సబ్సిడీ నిరాకరిస్తున్నారని విమర్శించారు. చిత్ర నిర్మాతలు దెబ్బతింటున్నారని, పంపిణీదారులస్థానే కొనుగోలుదార్లు పెత్తనం సాగుతోందని అన్నారు.

ఫిలిం పరిశ్రమ తరలింపు ప్రస్తావిస్తూ ఎన్.డి.సి. లో పెద్దలు ఎందుకు ఇక్కడ చిత్రాలు తీస్తున్నారని ప్రశ్నించారు. నూరు శాతం యిక్కడే నిర్మించేవారికి కొన్ని సడలింపులు యివ్వాలన్నారు.

వినోదపుపన్నులో 90 శాతం స్థానిక సంస్థలకు చెందవలసి ఉండగా అది అమలుచేయడంలేదన్నారు. 7 శాతం ఎఫ్.డి.సి.కి బదిలీకావలసి ఉండగా అదికూడా అమలు చేయడంలేదని ఆరోపించారు.

నిర్మాత రాఘవ మాట్లాడుతూ ప్రభుత్వ పైఖరి చూడగా పరిశ్రమ యిక్కడకు తరలించడం జరిగేపనికాదన్న అనుమానం వ్యక్తంచేసారు. శ్రీ అదిశేషగిరిరావు, శ్రీ తిలక్ ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కుపరిశీలకులు

తిరుపతి, జూన్ 24 : రాబోవు లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ కేంద్రాలను మార్పు చేయడానికి సంబంధించి ఎన్నికల సంఘానికి కొంత సమాచారం అందిందని, యీ సమాచారాన్ని సమీక్షించిన తర్వాత పరిశీలకులను పంపించే విషయాన్ని ఎన్నికల సంఘం పరిశీలించగలదని ఎన్నికల సంఘం ప్రధానాధికారి శ్రీ ఆర్.వి.ఎస్. పేరిశాస్త్రి నేడిక్కడ తెలియజేశారు.

రాష్ట్రాల ఎన్నికల అధికారులు రెండు రోజుల సమావేశం ముగిసిన తర్వాత పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలను మార్పు చేసినట్లు కాంగ్రెస్ (ఇ) నుండి ఫిర్యాదు అందిందని అన్నారు. హరిజనవాడల నుండి ఇంకా ఇతర అనుకూల ప్రదేశాల నుండి పోలింగ్ కేంద్రాలను మార్పు చేసినట్లు కాంగ్రెస్ (ఇ) ఉపాధ్యక్షులు శ్రీ కె. రోశయ్య ఆరోపించారు.

అయితే ఈ ఆరోపణను ఆంధ్రప్రదేశ్ ఎలక్టోరల్ అధికారి శ్రీ యం. గోపాలకృష్ణ త్రోసిపుచ్చారు.

వాస్తవాలను తెలుసుకునేందుకు సవివరమైన నివేదికను సమర్పించాలని చీఫ్ ఎలక్టోరల్ అధికారిని ఆదేశించామని శ్రీ పేరిశాస్త్రి అన్నారు.

అవసరమైతే కేంద్ర ఎన్నికల సంఘం కొంతమంది పరిశీలకులను ఆంధ్రప్రదేశ్‌కు పంపించగలదని ఆయన అన్నారు.

ఓటర్ల జాబితాలో మార్పులకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు నాలుగు రాష్ట్రాల నుండి ఫిర్యాదులు అందాయని అన్నారు. కొత్త ఓటర్లు చేర్చేటి సమయంలో కొన్ని ఇండ్లకు వెళ్లలేదని రెండు రాష్ట్రాల నుండి ఫిర్యాదు అందిందని, యీ ఫిర్యాదు మామూలుగా వచ్చేదేనని చెప్పారు.

తిరిగి "తలెత్తిన" అడయార్ చెట్టు

మద్రాసు, జూన్ 24 : నగరంలో నాలుగు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన అడయార్ మర్రిచెట్టును పునరుజ్జీవింపచేసే ప్రయత్నంలో భాగంగా శుక్రవారంనాడు తిరిగి నాటారు. వేనుగాలులకు

శనివారంనాడు ఈ చెట్టు వ్రేళ్లతో సహా కూలిపోయిన సంగతి పాఠకులకు విదితమే.

సైన్యం, రైల్వేలు పోర్టుట్రస్టు, ఒక ప్రైవేటు కంపెనీలకు చెందిన సాంకేతిక సిబ్బంది గత ఐదు రోజులుగా జరిపిన కృషి ఫలితంగా 20 టన్నుల ఒక క్రేన్ సాయంతో ఎనిమిది టన్నుల బరువు కలిగిన పురాతన మహావృక్షం ప్రధాన భాగాన్ని జయప్రదంగా భూమిలో నాటారు. ఆ మహా వృక్షం తిరిగి చిగురించే ఆశలున్నాయని తోటలు పెంపకం నిపుణులంటున్నారు. ప్రధాన వేరు, ఇతర వేర్లు చెట్టుపడిపోవటంతో పోయినప్పటికీ మంచి పోషణవల్ల అది ఇంకా జీవించగల్గిందని వారన్నారు.

మద్రాసు పోర్టు ట్రస్టుకు చెందిన 40 మంది కార్మికులు ఉదయం నుంచి క్రానును ఎత్తడంలో శ్రమించారు.

చిన్నాపురం సహకార సంస్థఉద్యోగులఅరెస్టు

మచిలీపట్నం, జూన్ 24 : చిన్నాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలో సుమారు 70,152 రూపాయల నిధులను దుర్వినియోగం చేసినందుకు ఇద్దరు ఉద్యోగులను అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి

శ్రీ వెంకటేశ్వర సంప్రదాయశిల్ప, వాస్తు శిక్షణా సంస్థ.

ROC No. 29460/PR-4/Adv-68/89 Dt. 20-6-89

సంప్రదాయ శిల్ప వాస్తు శిక్షణలో నాలుగు సంవత్సరాల కోర్సులో (CTSA) ప్రవేశము కొరకు అర్హతగల అభ్యర్థుల నుండి దరకాస్తులు కోరబడుచున్నవి.

కోర్సు కాలపరిమితి : నాలుగు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు శిక్షణ మరియు 6 నెలలు ఎడ్యుకేషన్ టూరు మరియు అప్రెంటస్.

అర్హతలు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే నిర్వహించబడిన 7వ తరగతి కామన్ పరీక్షలో ఉత్తీర్ణత.

వయసు : పైకోర్సులో ప్రవేశానికి వయో నియమం ఏదీలేదు.

అడ్మిషన్ విధానం : అర్హతకు పరీక్షకు 50 శాతం మార్కులు. కేవలం ప్రతిభను అనుసరించే ఎన్నిక జరుపబడును.

రిజర్వేషన్ : ఆంధ్రప్రదేశ్‌లో డిప్లొమా కోర్సులకు ప్రభుత్వ సంస్థలలో అనుసరించే పద్ధతి ప్రకారమే షె.కు., షె.తె., వెనుకబడిన వర్గాలవారికి రిజర్వేషనులు యివ్వబడును.

స్టయిఫండు : స్థానిక అభ్యర్థులకు రు. 100/- వంతున స్టయిఫండు లేదా స్థానికులు కానివారికి పుచిత భోజన, నివాస వసతులు కల్పించబడును.

బోధన భాష : తెలుగు

దరకాస్తుల ఫారాలను అభ్యర్థనపై పుచితంగా ప్రిన్సిపాల్, శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రెడిషనల్ స్కల్ప్చర్ అండ్ ఆర్కిటెక్చర్, కపిలతీర్థం రోడ్, తిరుపతి వారికి స్వంత అడ్రసు వ్రాసి 1 రూపాయి స్టాంపు అంటించిన కవరును పంపి పొందవచ్చును.

యోగ్యత పత్రాలతో పాటు దరకాస్తులు చేరవలసిన ఆఖరు తేది 5-7-1989. అభ్యర్థులు స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

దక్షిణ మధ్య రైల్వే
నోటిఫికేషన్

తిరుపతి-గూడూరు- విజయవాడ-కాకినాడ పెద్దపల్లి ప్యాసింజర్ రైళ్ళ వేళలు పెరంబుదూర్-కోదినగర తిరుపతి రైళ్ళ వేళలు 1989 జూలై 1 నుండి మార్పు చేయబడినవి. 1.7.89 నుండి నం.లు 473/474 తిరుపతి-కాకినాడ ప్యాసింజర్ రైళ్ల పనులోలు-వెంకటాచలం మరియు వేదాయపాళెం స్టేషన్లలో ఆగవు. మార్పు చేయబడిన వేళల పూర్తి వివరాలను సంబంధిత- స్టేషన్ మాస్టర్ల నుండి పొందవచ్చును. మార్పు చేయబడిన ప్యాసింజర్ రైళ్ళ వేళలు ఈ క్రింది విధంగా నున్నవి.

439 తిరుపతి-ఒంగోలు 441-ఒంగోలు-విజయవాడ ప్యాసింజర్లు	423 విజయనగరం-ఏలూరు ప్యాసింజర్	437 ఒంగోలు-విజయవాడ ప్యాసింజర్	477 మద్రాసు-ఒంగోలు ప్యాసింజర్	473 తిరుపతి-కాకినాడ ప్యాసింజర్	స్టేషన్లు	474 కాకినాడ-తిరుపతి ప్యాసింజర్	438 విజయవాడ-చీరాల/478 చీరాల/మద్రాసు ప్యాసింజర్	424 ఏలూరు-విజయనగరం ప్యాసింజర్	442 విజయవాడ-ఒంగోలు/440 ఒంగోలు-తిరుపతి ప్యాసింజర్	455 కాకినాడ-విశాఖపట్టణం ప్యాసింజర్
			23.00	పోక: తిరుపతి	రాక: 315					
17.00		05.00	02 50	రాక: గూడూరు	పోక: 23.50	0.30			09.50	
17.45		05.40	03.25	పోక	రాక: 23.40	0.15			09.05	
19.00	–	06.34	04.15	పోక: నెల్లూరు	పోక: 22.47	21.35		–	8.10	
19.55	16.15	07.35	05.07	పోక: విజయనగరం	పోక: 21.50	20.20		10.45	7.05	
22.20		09-40								
05.00	18.05	13.20	–	06.55	రాక	పోక: 20.05	18.08	8,55	5.00	
					పోక: ఒంగోలు				22.00	
06.17	19.32	14.40		08.35	పోక: చీరాల	పోక: 18.28	16.15	7.30	20.40	
08.05	21.05	17.00		10.10	పోక: తెనాలి	పోక: 16.55	9.30	5,16	19.07	
09.15	22.00	18.15		11.50	రాక: విజయవాడ	పోక: 15.40	8.20	4,25	18.05	
	22.25			12.15	పోక:	రాక: 15.10	–	3,30		
	0.05			14.08	పోక: ఏలూరు	విజయవాడ వరకు మార్పులేదు	చీరాల రాక 11.05	విజయవాడ వరకు మార్పులేదు	ఒంగోలు రాక 22.00	
				15.45	పోక: తాడేపల్లిగూడెం					
				17.00	పోక: నిడదవోలు					
				19.10	పోక: రాజమండ్రి					
				20.25	రాక: పామర్రుకోట					
				20.35	పోక					
				21.15	రాక: కాకినాడ					పోక: 4.35
					పామర్రుకోట	రాక:				05.10
						పోక:				05.20
					విశాఖపట్నం	పోక:				05.33
					గుర్లిపాడు	పోక:				05.43
										రవికంపాడు నుండి విశాఖపట్టణంవరకు మార్పులేదు

PUB 198/89-90

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు

డేవిడ్ బూన్ సెంచరీ మిస్

లండన్, జూన్ 24 : ఇంగ్లండ్-ఆస్ట్రేలియా జట్ల మధ్య ఇక్కడ జరుగుచున్న రెండవ క్రికెట్ టెస్టులో రెండవ రోజు ఆటముగిసే సమయానికి ఆస్ట్రేలియా జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా జట్టులోని డేవిడ్ బూన్ అద్భుతంగా ఆడి 94 పరుగులు చేయటం రెండవ రోజు ఆటలోని విశేషం.

ఆస్ట్రేలియా స్కోరు 6 పరుగులు వద్ద వున్నప్పుడు ఓపెనర్ జెఫ్ మార్ష్ 3 పరుగులకు డిల్లీ బౌలింగ్‌లో రుస్సెల్ క్యాచ్ పట్టగా ఔటు కావటంతో ఆస్ట్రేలియా ఇరకాటంలో పడింది. అయితే డేవిడ్ బూన్, టేలర్‌లు అద్వితీయంగా ఆడి రెండవ వికెట్ భాగస్వామ్యంలో 145 పరుగులు జోడించి తమ జట్టు ఇన్నింగ్స్‌కు జీవం పోశారు. టేలర్ 62 పరుగులకు ఫాస్టర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. డేవిడ్ బూన్ వీర విహారం చేసి 94 పరుగులు సాధించి డిల్లీ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అతని స్కోరులో 12 బౌండరీలు వున్నాయి.

కెప్టెన్ అలాన్ బోర్డర్ 35, డీన్‌జోన్స్ 27 పరుగులకు ఔటయ్యారు. ఆట ముగిసే సమయానికి స్టీవ్‌వా 35, హ్యూస్ 2 పరుగులతో ఆడుతున్నారు. శుక్రవారం ఇంగ్లండ్ బౌలర్లు చక్కని లైన్ అండ్ లెంగ్త్‌తో బాల్‌చేసి ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్లు వేగంగా పరుగులు చేయకుండా

నిరోధించారు. డిల్లికి 2, ఫాస్టర్‌కు 2, జార్విస్, ఎంబ్యురేలకు ఒక్కొక్క వికెట్ లభించాయి.

స్కోరు వివరాలు :-

ఇంగ్లండ్ (మొదటి ఇన్నింగ్స్): 286 ఆస్ట్రేలియా (మొదటి ఇన్నింగ్స్): జెఫ్ మార్ష్-3, టేలర్-62, డేవిడ్ బూన్-94, అలన్ బోర్డర్-35, డీన్ జోన్స్-27, స్టీవ్‌వా (నాటౌట్)-35, హీలీ-3, హ్యూస్ (నాటౌట్)-2 అదనపు పరుగులు - 15. మొత్తం స్కోరు : 276 (6 వికెట్లకు) వికెట్ల పతనం : 1-6, 2-151, 3-192, 4-221, 5-235, 6-265.

ఫైనల్స్‌లో బ్రౌన్

బ్రిస్టల్, జూన్ 24 : ఇక్కడ జరుగుచున్న గ్రాన్ కోర్డ్ ఓపెన్ పోటీలలో బ్రిటన్‌కు చెందిన ప్రపంచ 467వ నంబర్ క్రీడాకారుడు నిక్ బ్రౌన్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. శుక్రవారం జరిగిన సెమీఫైనల్స్‌లో నిక్ బ్రౌన్ 6-2, 4-6, 6-3, స్కోరుతో అమెరికాకు చెందిన రిచర్డ్ మాట్స్‌జ్ జెస్కాపై సంచలనాత్మక విజయం సాధించాడు.

ఇవాన్ లెండిల్ దృష్టి వింబుల్డన్ పైనే

వెంట్‌వర్త్, జూన్ 24 : ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారుడు ఇవాన్ లెండిల్ తన చిరకాల వాంఛ అయిన వింబుల్డన్ టైటిల్ సాధించాలనే కృత నిశ్చయంలో ఉన్నాడు.

శుక్రవారం జరిగిన ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో జోనాస్ స్వెన్సన్ చేతిలో లెండిల్ ఓటమి చవిచూశాడు. వింబుల్డన్ గురించి తానేమీ ఆదుర్దా చెందటం లేదని మ్యాచ్ ముగిసిన అనంతరం లెండిల్ విలేఖరులకు తెలిపాడు. గత 15 రోజులుగా పరిస్థితులన్నీ తనకు అనుకూలంగా వున్నట్లు అతడు వ్యాఖ్యానించాడు.

శుక్రవారం నాటి మ్యాచ్‌లోని ఓటమి లెండిల్‌పై ఏమాత్రం ప్రభావం చూపదనీ, వింబుల్డన్ టైటిల్ గెల్చుకునే సత్యాగల కొద్దిమందిలో లెండిల్ ఒకరిని స్వెన్సన్ పేర్కొన్నాడు.



విజయశాంతి 100 వ చిత్రం 'భారతనారి' ప్రారంభం!

నేటిభారతం, దేశంలో దొంగిలుపడ్డారు, రేపటి పౌరులు, ప్రజాస్వామ్యం, నవభారతం వంటి ఉత్తమ చిత్రాలను నిర్మించిన ఈతరం ఫిలింస్ కొత్త చిత్రం 'భారతనారి' షూటింగ్ జూన్ 15 వ తేదీ ఉదయం మద్రాస్‌లో ప్రారంభం అయింది. ఉత్తమనటి విజయశాంతి 100 వ చిత్రం "భారతనారి". హిట్ చిత్రాల దర్శకుడు ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో రానున్న మరో మంచి చిత్రం భారతనారి. ఈ చిత్రం గురించి రచయిత ఎం. వి. ఎస్. హరనాథరావు మాట్లాడుతూ.. "సీతలో ఉన్న సహనం, సావిత్రిలో ఉన్న లౌక్యం, రుద్రమ్మీలక్ష్మిలో ఉన్న ధైర్యం, ఇందిరా గాంధిలో ఉన్న సామాజిక చైతన్యం.. ఈ నాలుగు అంశాలు.. 'భారతనారి'లో తప్పకుండా ఉండాలని చెప్పే కథ ఇది" అన్నారు. రేపటి పౌరులు తర్వాత చాలా కాలానికి హీరోయిన్ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ చేస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని విజయశాంతి చెప్పింది. జూలై 20 నుండి ఏకధాటిగా నెల రోజుల పాటు ఒంగోలులో ఈ చిత్రం షూటింగ్ పూర్తవుతుంది. తారాగణం : విజయశాంతి, కల్పన, వినోద్‌కుమార్, దేవరాజ్, వేలు, నర్రా, రాళ్లపల్లి, పి. ఎల్. నారాయణ, సంజీవి, ఏచూరి, తాతినేని రాజేశ్వరి, రణి, ప్రమీలారాణి.

సాంకేతిక వర్గం : ఎం. వి. ఎస్. హరనాథరావు, జాలాది, అద్దేపల్లి, చక్రవర్తి, ఆర్. రామారావు, గౌతంరాజు, సోమనాథ్, సాంబశివరావు, ప్రమీలారాణి, బెజవాడ కోటేశ్వరరావు, పి. హెచ్. కోటేశ్వరరావు, గోలి చక్రవర్తి చౌదరి, భీమనేని శ్రీనివాసరావు, కోడె రమేష్‌బాబు.

సమర్పణ : పోకూరి బాబూరావు, నిర్మాత : పోకూరి వెంకటేశ్వరరావు, స్క్రీన్‌ప్లే- దర్శకత్వం: ముత్యాల సుబ్బయ్య.

-బి. ఎ. రాజు

సినిమా

కేంద్రస్థాయిలోనూ రిజర్వేషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూన్ 24 : కేంద్ర ప్రభుత్వ సర్వీసులు, పార్లమెంటు అసెంబ్లీల్లో బి.సి.లకు రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర బి.సి. సంక్షేమ సంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య కోరారు.

శనివారం ఒక ప్రకటన చేస్తూ పది ఏళ్లక్రితం జనతా పాయాంలో నియమింపబడిన మండల్ కమిషన్ నివేదిక వెలుగు చూడలేదని, రాజ్యాంగంలోని వివిధ ప్రకరణల్లో ఆదేశిక సూత్రాల్లో విద్యా, సాంఘిక, వెనుకబడిన కులాలను గుర్తించినా, వారికి రిజర్వేషన్ కల్పించకపోవడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.

దేశ జనాభాలో 50 శాతం బి.సి.లు కాగా, కేంద్ర సర్వీసులు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. గ్రేడ్-1 స్థాయి ఉద్యోగాల్లో బి.సి.లు కేవలం రెండు శాతం మాత్రం ఉన్నారని, రాష్ట్ర స్థాయిలో వెయ్యికిపైగా ఐ.ఎ.ఎస్. అధికార్లు వుండగా, వారిలో ముగ్గురు మాత్రమే బి.సి.లని, దీనివిలట్టి బి.సి.లు ఎంత నిర్లక్ష్యానికి, నిరాదరణకూ గురి-అవుతున్నారో అవగతమవుతున్నదని ఆయన పేర్కొన్నారు.



ఆకాశవాణి 25-6-89 ఆదివారం

6-10 శ్రీ సత్యనారాయణస్వామి కీర్తనలు
7-00 సూక్తిసుధ
7-30 అమరవాణి
7-45 ఈనెల పాట
8-30 శ్రీ చల్లపల్లి కృష్ణమూర్తి: గాత్ర కచేరి
9-15 బొమ్మరిల్లు
12-05 తరంగిణి
2-10 శ్రీ దాచేపల్లి నాగభూషణం: క్లారినెట్
3-00 "జీవన లయ" నాటకం

సాయంత్రం

5-30 వీరాభిమన్యు(బుర్రకథ): శ్రీ పోలయ్య బృందం
6-25 పల్లె సీమలు
7-15 వంటసీమలు
7-45 పురాణ కాలక్షేపం: శ్రీ నరసింహాచార్యులు

ఆదివారం 25-6-89

ఉదయం:

7-00 ఉదయపు ప్రసారాలు
8-25 జానపద సంగీతం
8-35 ప్రత్యేక కార్యక్రమం
9-00 మిక్కి అండ్ డోనాల్డ్
9-30 భారత్‌కి చాట్
9-50 మేరా భారత్
10-00 మహాభారత్
11-00 సిగ్మా
11-30 భారత్ ఏక్ ఖోజ్
12-15 ఇంద్రధనుస్

మధ్యాహ్నం:

1-15 బధిరులకు వార్తలు
1-30 ప్రాంతీయ సినిమా
3-45 వరల్డ్ ఆఫ్ స్పోర్ట్స్

సాయంత్రం

5-00 ఇంగ్లీషు సీరియల్
5-45 హిందీ సినిమా
7-30 వార్తలు
7-45 సినిమా తరువాయి భాగం

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్
9-00 జస్ట్ ఓవన్ స్టోరి
9-30 ఇంగ్లీషు న్యూస్
9-50 ఫోకస్
10-20 జాతీయ నృత్య కార్యక్రమం
11-00 ఇన్ ప్రాస్పెక్ట్
11-25 ముఖ్యవార్తలు

సాంకేతిక సామర్థ్యం

(1 వ పేజీ తరువాయి)

న్నదని అంటూ, పెద్ద పరిశ్రమలు, ఉదాహరణకు ఇక్కడి రైల్వేలు స్థానిక పరిశ్రమలను కాదని, అదే ఉత్పత్తులను ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసుకొంటున్నారని శ్రీ శోభనాద్రీశ్వరరావు అన్నారు.

సమాఖ్య దక్షిణ మండలం అధ్యక్షుడు శ్రీ వి. రామకృష్ణన్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో పరిశ్రమల విస్తరణ అవకాశాలపై త్వరలోనే పార్లమెంటు సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేయదలిచినట్లు చెప్పారు. చిన్న పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి ఉప సంఘాల అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణస్వామి స్వాగతం పలికారు. సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్.జి. రావు ప్రసంగిస్తూ, అధికార యంత్రాంగ అవరోధాలు అధికంగా వుంటున్నాయని, వ్యాపారంలో దక్షిణాది వాటా తగ్గిపోతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌తో సహా దక్షిణ ప్రాంతపు వాటా 4 శాతం మించివుండటం లేదని అన్నారు. విజయవాడ మండలం అధ్యక్షుడు శ్రీ ఎస్. గణేశ్ వందన సమర్పణ చేసారు.

Super KING
జనరేటర్స్
నెహ్రూ ఎంటర్‌ప్రైజెస్
బృందావన్ లాడ్జి సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-1* ph: 76766, 74003.

RK
రాష్ట్రంలో అన్నిప్రాంతములకు అనువుగల అన్నిరకముల
ALL MODELS
సబ్‌మర్జిబుల్ పంపుసెట్లు
2 HP to 60 HP
అమ్మకము తదుపరి ఉచిత సర్వీసు
30 సంవత్సరాల అనుభవం గల నమ్మకమైన వైశిష్ట్య సంస్థ
శ్రీ రామకృష్ణా యింజనీరింగ్ కంపెనీ
విజయవాడ ఫోన్: 71
శ్రీ రామకృష్ణా యింజనీర్స్
విజయవాడ ఫోన్: 298
శ్రీ రామకృష్ణా యింజనీరింగ్ కంపెనీ
రాజమండ్రి ఫోన్: 5228
శ్రీ రామకృష్ణా యింజనీరింగ్ కంపెనీ
విశాఖపట్నం ఫోన్: 61713
శ్రీ రామకృష్ణా యింజనీరింగ్ కంపెనీ
సికింద్రాబాదు ఫోన్: 70438
శ్రీ వేణు యింజనీరింగ్ కంపెనీ
బంగార్పేట్ కోలారు ఫోన్: 430
శ్రీ రామకృష్ణా వెంకటర్ ప్రైజెస్
విజయవాడ-7 ఫోన్: 75973
Mfg-B.R. Industries, Ahmedabad

Printed and Published for Nageswara Rao Estates Ltd., by *S. Nageswara Rao*, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada- 520003, Editorial Adviser: *S. Radhakrishna*, Editor: *G.Sreeramamurty*, (Vijayawada), Phones: Business: 61247, 61248, Editorial: 75667.

పంచాయతీలపై ప్రజాభిప్రాయం

పాలకుల మాటలకు అర్థాలు వేరులే !

గత 35 సంవత్సరాలుగా పాలకులు అనేక నాటకాలు ఆడుతున్నారు. ప్రజలకు ఉపయోగపడని పథకాలను ప్రవేశపెట్టి విప్లవాత్మక చర్యగా తీర్చిదిద్దుతూ, ప్రజలకు శూన్యహస్తాలు చూపిస్తున్నారు. గతంలో రామారావు కూడా అడుగంటిన ఎటోష్ పాలకుల వ్యవస్థను మారుస్తామని చెప్పి,

గ్రామాధికారుల వ్యవస్థను రద్దుచేసి, అందుకు ధీటైన వ్యవస్థను ఏర్పరచలేకపోయారు. అట్లే మాండలీక వ్యవస్థను ఏర్పాటుచేసి విప్లవాత్మకమైన మార్పుగా వర్ణించి, ప్రభుత్వ యంత్రాంగం ప్రజల ముంగిటికే అని ప్రచారంచేసి, తన పార్టీకి పునాదులు వేసుకొనెను. మాండలీక వ్యవస్థలోని లోపాలు మేధావులు ఎత్తిచూపినప్పటికీ ఫలితం దక్కలేదు. సమాచారశాఖ మాండలీక వ్యవస్థ యొక్క ప్రయోజనం ప్రజలకు చూపినట్లుగా నేడు మండలాల పరిపాలన లేదు. ప్రభుత్వం ఈ పథకాలు ప్రవేశపెట్టి ప్రచారం ఎంత పొందుతున్నదో ప్రజలకు ఎంత మేలు జరుగుతున్నదో ప్రజలు గ్రహించాలి. అలాగే ప్రధాని రాజీవ్‌గాంధి ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ బిల్లు గ్రామీణ ప్రజలకు అంత మేలు జరగకపోవచ్చు. గ్రామీణ ప్రజలు నిరక్షరాస్యులు. వారిని ముందుగా అక్షరాస్యులను చేయాలి, గ్రామాలలో శాంతిని నెలకొల్పాలి, గ్రామానికి నిధులు కేంద్రం నేరుగా ఇచ్చినా, రాష్ట్రం ఇచ్చినా, ఆ దేముడే దిగివచ్చి ఇచ్చినా, ప్రజల వరకు చేరనిస్తే మంచిదే కదా? ప్రజలకే అధికారం అనేమాట వట్టి బూటకం. అసలు ప్రజాస్వామ్య మంటేనే ప్రజాధికారం, ఏది అధికారం, పాలకుల మాటలకు, చేతలకు పొంతన ఉండదు. పాలకుల మాటలకు అర్థాలేవేరులే. పంచాయతీబిల్లు కాంగ్రెస్, కాంగ్రెసేతర రాష్ట్రప్రభుత్వమనిగాని, కాంగ్రెస్, కాంగ్రెసేతర పంచాయతీ అనిగాని పాలకులు చూడరాదు. నిజంగా ప్రజల అభివృద్ధి వీరికి ముఖ్యమైతే ఈ తారతమ్యాలు ఉండవు. రాజీవ్‌గాంధి ప్రవేశపెట్టిన పంచాయతీబిల్లు చిత్తశుద్ధితో అమలుచేస్తే రాజీవ్‌కు కొండంత ప్రచారం, ప్రజలకు ఆవగింజంత ఉపయోగం జరగవచ్చునేమో !

-చదుర్లారి వెంకటభాస్కరరావు,
యలమర్రు-521148,
పెదపారపూడి మండలం, కృష్ణాజిల్లా.

దేశమంటే పట్టణాలేకాద-

దేశమంటే పట్టణాలే కాదు గ్రామాలు కూడా అని గుర్తించి గ్రామసీమల అభివృద్ధికి నడుం బిగించి యువ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి పంచాయతీరాజ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడం చాలా హర్షించదగ్గ విషయం. అనాదిగా పంచాయతీలు అభివృద్ధికి నోచుకోక ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. అయితే ప్రధాని ప్రవేశపెట్టిన పంచాయతీబిల్లు పంచాయతీరాజ్ వ్యవస్థకు క్రొత్త ఊపిరి పోసింది. పంచాయతీలోని కష్టసుఖాలు ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌కే బాగా తెలుస్తాయి. కావున జవహర్‌రోజ్‌గార్ పథకం ద్వారా గ్రామాన్ని సైతం అభివృద్ధి దిశగా తీసుకుపోగల పథకంగా దీన్ని వర్ణించవచ్చు. పంచాయతీ ఎన్నికలను సక్రమంగా సరైన సమయానికి నిర్వహించలేకపోతున్న ఈ తరుణంలో పంచాయతీ బిల్లు ద్వారా సక్రమంగా 5 సంవత్సరాలకు తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తున్నది: ఇదిచాలా హర్షించదగ్గ విషయం. కేంద్రం నిధులను నేరుగా పంచాయతీలకు పంపిస్తుంది. కావున దీనిలో వాటాలకు అధికార్లకు అవకాశం ఉండదు. కేంద్రం పంపించే ఈ నిధుల ద్వారా తన పంచాయతీల్లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ సౌకర్యం, మంచినీటి సౌకర్యంను కలుగచేయటానికి వీలవుతుంది.

-జిగిన రెడ్డప్ప,
సర్పంచ్ -ఆరడిగుంట,
పుంగనూరు మండలం.

వికేంద్రీకరణకు అర్థం చెప్పిన రాజీవ్

పూజ్య బాపుజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం-సాహాసోపేత నిర్ణయాలకు తనకుతానే సాటి అని నిరూపించుకొంటున్న యువ ప్రధాని రాజీవ్‌గాంధి నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం- "జవహర్ రోజ్‌గార్ యోజన" పంచాయతీరాజ్ సవరణ బిల్లు ద్వారా సిద్ధించి తీరుతుందనటంలో అతిశయోక్తి ఏమాత్రంలేదు. పట్టణాలకు ఆయువుపట్టులైన గ్రామాలకు రాజకీయాలకు అతీతంగా అధికార వికేంద్రీకరణ సిద్ధాంతానికి అనుగుణంగా నిధులను నేరుగా ఆయా గ్రామ సర్పంచ్‌లకు అందజేసి అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్‌లు భాగస్వాములు కావటానికి పంచాయతీరాజ్ బిల్లు బహుళ ప్రయోజనకారి అవుతూవుంటే-ఏ ప్రజాస్వామ్య సిద్ధాంతానికీ కట్టుబడి వుండలేకపోతున్న ప్రతిపక్షాల యోధానయోధులు నేల విడిచి సాము చేస్తూ "కాంగ్రెస్" వ్యతిరేకత అనే కాలంచెల్లిన వినాదాన్ని వల్లేవేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించటం ఏకీకవంతమైన చర్యకాదు. దేశంలో 6.40 లక్షల పంచాయతీలకు ఈ నూతన బిల్లు ద్వారా రోడ్లు, మంచినీటి వనరులు, విద్యుద్దీపాలు, పారిశుద్ధ్యం మెరుగుపర్చుకోవటానికి సువర్ణావకాశం లభిస్తుంది.

అంతేకాకుండా శతాబ్దాలతరబడిగా వెనుకబడిపోయి వున్న మహిళలకు 30 శాతం రిజర్వేషన్లు సవరణ బిల్లు ద్వారా లభించటం, గ్రామాలు స్వయంపోషకాలు కావటం క్రిందిస్థాయి ప్రాతినిధ్య సంస్థలకు దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలు 64 వ రాజ్యాంగ సవరణ ద్వారా లభింపజేయటం

నిజంగా విప్లవాత్మక చర్యగా భావించవచ్చు.

ఇదిలావుండగా రాష్ట్ర ప్రభుత్వాల అధిపత్యాన్ని కుదించివేసి, కేంద్రం తన ఉక్కుపాదంతో పంచాయతీలను బిగించివేస్తుందని చేసే వాదనలో వాస్తవంలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ వాటాగా 20 శాతం నిధులను సమకూర్చటం, నిధులు వినియోగంలో అధికారుల పరిపేక్షణ వుంటూవుండగా తమ హక్కులన్నీ "కేంద్రం" హరించివేస్తుందని కాకిగోల చేయటం వెనుకవున్న రాజకీయ ప్రయోజనాలను ప్రజలు గుర్తించగలరు. 42 ఏండ్ల స్వాతంత్ర్య పాలనలోనైనా అధికారాల బదిలీ జరిగి, గ్రామస్వరాజ్యం ఆవిర్భవిస్తునందులకు సంతోషం కాదామరి!

-డి.ఆర్. రాజగోపాల్,
కార్యదర్శి,
కవిబ్రహ్మ కళాసమితి,
కొల్లూరు, గుంటూరు జిల్లా



విజయవాడ-శాంతి (రోజూ 3 ఆటలు), గుడివాడ-బాలాజీ (రోజూ 3 ఆటలు), గుడివాడ-శరత్ (ఉ. ఆటలు), గుంటూరు- లిటిల్ కృష్ణ (రోజూ 4 ఆటలు).



సీరియల్ సమర్పిస్తున్నవారు: చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ.